అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 12-11-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 312 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 10 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00



సాధించింది చాలా ఉంది.

- ✔ నెర్రెలు బారిన నేలలకు సాగు నీరు
- ✔ గృహాలకు, పంటలకు, పరిశ్రమలకు నాణ్యమైన 24 గంటల కరెంటు
- ✔ రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి త్రాగు నీరు
- ✔ మైనారిటీలకు సురక్షిత రాష్ట్రంగా తెలంగాణ
- ✔ బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ గుర్తింపు
- ✔ దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానం
- ✔ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ
- ✔ పేదింటి పెళ్లిళ్లకు ఆర్థికంగా అండ
- ✔ వృద్ధులకు ఆత్మగౌరవ జీవనానికి, స్వావలంబనకు ఆసరా
- ✔ దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ
- ✔ రైతు బీమా తో రైతుల కుటుంబాల భవిష్యత్ కు భరోసా
- ✔ రుణ మాఫీతో రైతన్నలకు చేయూత
- ✔ ఎల్లవేళలా అందరికీ అందుబాటులో వైద్య సదుపాయం
- ✔ గర్భిణులు, తల్లీ, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం
- ✔ హైదరాబాద్ - దేశంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరం
- ✔ రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించడం

సాధించాల్సింది ఇంకా ఉంది.

- ☐ అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా తెలంగాణలోని గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం
- ☐ భారతదేశ సాంస్కృతిక రాజధానిగా హైదరాబాద్
- ☐ తలసరి ఆదాయంలో తెలంగాణా ఆసియాలోనే అగ్రస్థానాన్ని అందుకునేలా చేయడం
- ☐ యువత తమ బంగారు భవిష్యత్తు నిర్మించుకోవడానికి అత్యంత అనువైన రాష్ట్రంగా తెలంగాణ
- ☐ భారత ఆహార శుద్ధి రంగంలో తెలంగాణను దేశంలో ముఖ్య కేంద్రంగా చేయడం
- ☐ హైదరాబాద్‌ను గ్లోబల్ హెల్త్‌కేర్ డెస్టినేషన్‌గా మార్చడం
- ☐ హైదరాబాద్‌ను ఆసియాలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మార్చడం
- ☐ ప్రపంచస్థాయి నాయకులను తయారు చేసే విధంగా విద్యా వ్యవస్థను రూపొందించడం
- ☐ తెలంగాణను ఆంట్రప్రెన్యూర్‌షిప్‌కు అత్యంత ప్రోత్సాహక రాష్ట్రంగా మార్చడం
- ☐ ప్రపంచంలోని ప్రతి ఫార్చ్యూన్ 500 కంపెనీ కేంద్రం హైదరాబాద్ లో ఉండేలా చూడడం
- ☐ రాబోయే ప్రపంచస్థాయి సాంకేతిక ఆవిష్కరణలకు తెలంగాణను కేంద్రంగా మార్చడం



ఆలోచించి ఓటేద్దాం..
అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం.

భారత రాష్ట్ర సమితి

కారు గుర్తు కే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

మైనార్టీ డిక్లరేషన్‌తో బీఆర్‌ఎస్‌కు భయం

కర్నాటక మంత్రి జమీర్ అహ్మద్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మైనార్టీ డిక్లరేషన్‌తో బీఆర్‌ఎస్‌కు భయం పట్టుకుందని కర్నాటక మంత్రి జమీర్ అహ్మద్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేతలు అజయ్‌కుమార్ ఎమ్మెల్సీ అబ్దుల్ జబ్బార్, ఉజ్మా షాకీర్, కమలాకర్, వచన్ తదితరులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల్లో వక్ఫ్ బోర్డు భూములుంటే 54 వేల ఎకరాలు కబ్జా అయ్యాయని ఆరోపించారు. వక్ఫ్ బోర్డ్ భూముల వివరాలు కనీసం రికార్డుల్లో కూడా చేర్చలేదన్నారు. 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ ప్రకటించిన కేసీఆర్ ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. జమా మసీదు మరమ్మతులకు రూ. 2.30 కోట్ల కేటాయించిన కేసీఆర్ కేవలం రెండు లక్షలు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని చెప్పారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో కేసీఆర్ చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని చెప్పారు. కేవలం ఒక్క ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి మైనార్టీలకు ఏదో రాజకీయంగా ఉద్ధరించినట్టు కేసీఆర్ చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మైనార్టీలకు అన్ని రంగాలవారికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ విజయం సాధ్యమన్నారు.

కాంగ్రెస్‌కు ముస్లింలీగ్, ఆర్పీ సంపూర్ణ మద్దతు

కాంగ్రెస్‌కు ముస్లింలీగ్, రిపబ్లికన్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఆ పార్టీకి ఓట్లు వేయాలని తమ శ్రేణులకు పిలుపునిచ్చాయి. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ సీనియర్ నేత మల్లు రవిని ముస్లింలీగ్ నేతలు ఒమర్, ఇముల్, ఆర్పీ అధ్యక్షులు స్వామిప్రభుదాస్ కలిసి మద్దతు ప్రకటించారు.

త్వరలో విజయశాంతి కాంగ్రెస్‌లోకి వస్తున్నారు
పార్టీ సీనియర్ నేత మల్లు రవి

రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి చెప్పారు.అందులో భాగంగానే బీజేపీ నేత విజయశాంతి వంటి నేతలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో కంటోన్మెంట్ అభ్యర్థి వెన్నెల, పార్టీ నేత వచన్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 85-95 స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 30న ఓట్ల యుద్ధంలో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బ్రోకర్ పార్టీగా మారిన కాంగ్రెస్

- పాల్వాయి స్రవంతి
- రాజీనామా చేస్తున్నట్టు ప్రకటన

నవతెలంగాణ - బంజారాహిల్స్

కాంగ్రెస్ బ్రోకర్ పార్టీగా మారిందని మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె, మునుగోడు నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన ఆమె హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో భావోద్వేగంతో మాట్లాడారు.

తన రాజీనామా లేఖను పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి పంపించానని చెప్పారు. పార్టీని వీడేందుకు దారితీసిన పరిస్థితులు, నాయకత్వం తీరుపై ఆ లేఖలో వివరించానని తెలిపారు. తన తండ్రి గోవర్ధన్‌రెడ్డి 60 ఏండ్లపాటు కాంగ్రెస్‌లో ఉన్నారని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ కార్పొరేట్ పార్టీగా మారిందని ఆరోపించారు. పార్టీని వీడాల్సి రావడం తనకు బాధగానే ఉందన్నారు.

కాంగ్రెస్‌ను విడిచి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి తిరిగి వస్తే మళ్లీ కండువా కప్పి 24 గంటల్లోనే మునుగోడు టిక్కెట్ కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఇన్‌చార్జ్‌గా ఉన్న తనకు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. పీసీసీ అధ్యక్షుడి స్థానంలో ఉన్న వ్యక్తి అన్నీ తుంగలో తొక్కారన్నారు. కాంగ్రెస్ పార్టీలో విలువలు లేవన్నారు. కొందరి కుటిల రాజకీయాల వల్ల పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని చెప్పారు. మతతత్వ పార్టీలోకి వెళ్లనని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రజల పక్షాన నిలబడేది బీఆర్‌ఎస్ అని భావిస్తున్నానన్నారు. మంత్రి జగదీశ్‌రెడ్డి తమ ఇంటికి వచ్చి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారని.. దీనిపై రేపో, మాపో నిర్ణయం వెల్లడిస్తానని చెప్పారు.

అసెంబ్లీలోకి 50మంది బీసీ ఎమ్మెల్యేలు..

- బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు దాసు సురేశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

50 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపే వ్యూహంతో ఆయా నియోజక వర్గాల్లో పనిచేస్తున్నామని బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు దాసు సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓసీ వర్సెస్ బీసీగా పోటీ జరుగుతున్నదని పేర్కొన్నారు. బీసీలకు నాయకత్వం చేతకాదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లిస్తామని తెలిపారు. బీసీలను పథకాలకు పరిమితం చేసే రోజులు పోయాయని ప్రధాన రాజకీయ పార్టీలు గుర్తుంచు కోవాలని తెలిపారు.

రేవంత్ భాష మార్చుకో

మూడోసారి అధికారం మాదే

- కాంగ్రెస్ గ్యారంటీలను తెలంగాణ ప్రజలు నమ్మరు :రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్న భాషను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న వ్యక్తి నోటికి హద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఇష్టం వచ్చినట్లు మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తాము రేవంత్ భాషలోనే సమాధానం చెప్పగలమని, అయితే తమకు సంస్కారం అడ్డొస్తున్నదని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరు వచ్చి గ్యారంటీలు, డిక్లరేషన్లు ప్రకటిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇస్తున్న డిక్లరేషన్లకు ఎవరు గ్యారంటీ అని ప్రశ్నించారు. ఈటెల రాజేందర్, రేవంత్‌రెడ్డిలు అతిగా ఊహించుకుంటున్నారని, ఇద్దరూ రెండు చోట్లా ఓటమి పాలవ్వడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ అధికారం చేపట్టనుందని ఆయన జోస్యం చెప్పారు.

మందకృష్ణకు కోట్ల రూపాయలిచ్చి ఆ సభ పెట్టించారు : కేఏ పాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మంద కృష్ణ మాదిగకు ప్రధాని మోడీ కోట్ల రూపాయలిచ్చి సభ పెట్టించారనీ, దీన్ని బీజేపీ రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నదని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ.పాల్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. యాక్టివ్‌గా ఉన్న తమ పార్టీని యాక్టివ్ లేని పార్టీగా అధికారులు చిత్రీకరించి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ప్రజాశాంతి పార్టీకి 80 సీట్లు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయన్నారు. సీఈఓ వికాస్‌రాజ్, డిప్యూటీ సీఈఓ సత్యవాణి తమ ఉద్యోగాలు పోయినా పర్లేదుగాని నిజాలు చెప్పరన్నారు. ఒక చిన్న పార్టీకి సింబల్ ఇవ్వలేదని లడక్ ఎన్నికలు రద్దు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. తన పార్టీకి సింబల్ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. తన పార్టీని గుర్తు కేటాయించకుండా ఇనాక్టివ్ చేసినందుకు కోర్టులో పిటిషన్ వేస్తున్నానని ప్రకటించారు. డోంట్ ఓట్, ఓట్ ఫర్ నోట ట్యాగ్‌తో ప్రజల్లోకి వెళ్తానన్నారు. అంబేద్కర్, గద్దర్ ఆశయాలను నెరవేర్చుకుందామని పిలుపునిచ్చారు. ప్రజాశాంతి పార్టీ పోటీలో లేదు కాబట్టి ఎన్నికలను బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

PEETI SECURITIES LIMITED

D. No:7-3-81/1, Old Kurnool Road, Kattedan, HYDERABAD-500077

30.09.2023తో ముగిసిన మొదటి త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	499.43	1054.07	574.12
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	16.58	22.56	17.25
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	16.58	22.56	17.25
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	12.82	17.29	13.01
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	39.97	74.54	30.76
6	ఈక్విటీ వాటా మూలధనం	375.04	375.04	375.04
7	ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	0	0	0
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-ల చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: 2. డైల్యూటెడ్:	0.34 0.34	0.46 0.46	0.35 0.35

గమనికలు:
1) పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు శుక్రవారం, 10 నవంబర్, 2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీయొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉన్నాయి.

for Peeti Securities Limited
సం/-
రాజేష్ పీటీ
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2023

EVEREST ORGANICS LIMITED

CIN: L24230TG1993PLC015426
Aroor Village, SadasivpetMandal, Sanga Reddy (Medak) District, Telangana-502291, India
Website: www.everestorganicsltd.com Email ID: eolcs0405@gmail.com,
Phone No.040-40040783, Fax No. 040-23115954

Unaudited Financial Results for the Quarter and Half Year ended 30th Sep, 2023 Rs.in Lakhs

S.No.	Particulars	Quarter Ended			Half-Year Ended		Year Ended
		30/09/2023	30/06/2023	30/09/2022	30/09/2023	30/09/2022	31/3/2023
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1.	Total Income from Operations (net)	4,944.75	4,266.96	4,597.20	9,211.71	8,900.04	18,304.84
2.	Net Profit before Tax	13.81	15.91	101.16	29.72	(191.59)	8.99
3.	Net Profit / (Loss) from ordinary activities after tax	2.96	3.50	93.86	6.46	(181.58)	(18.22)
4.	Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	2.96	3.50	93.86	6.46	(181.58)	(18.22)
5.	Total Comprehensive Income for the period attributable to owners of the Company [Comprising Profit for the priod (after tax) and other Comprehensive Income (after tax)]	2.96	3.50	93.86	6.46	(181.58)	(18.22)
6.	Equity Share Capital	800.00	800.00	800.00	800.00	800.00	800.00
7.	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	3,827.95	3,824.97	3,658.13	3,827.95	3,658.13	3,821.49
8.	Earnings per share (before extraordinary items) Basic and diluted						
	a) Basic	0.04	0.04	1.17	0.08	(2.27)	(0.23)
	b) Diluted	0.04	0.04	1.17	0.08	(2.27)	(0.23)

NOTE: 1. The above unaudited financial results for the quarter and half year ended 30th Sep.2023 have been subject to a Limited Review Report by the Auditors, reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 11-11-2023
2. The above is an extract of the detailed financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI. (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the unaudited financial results for the quarter and half year ended 30-09-2023 together with Limited Review Report are available on the websites of the Stock Exchange (s) and the listed entity.

for EVEREST ORGANICS LIMITED
On behalf of the Board of Directors
sd/-
Dr.S.K.SIRISHA
Managing Director
DIN: 06921012

Place:Hyderabad
Date: 11-11-2023

NATURITE AGRO PRODUCTS LIMITED

CIN: L01119TG1990PLC011554
Sy. No 711-713, Lagadi Malakpet(V), Shamirpet(M), RR Dist, Telangana-500078
30.09.2023తో ముగిసిన రెండవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	467.30	664.67	63.98
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(138.16)	(265.87)	(110.00)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటం తరువాత)	(138.16)	(265.87)	(110.00)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(139.19)	(267.45)	(110.57)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(139.19)	(267.45)	(110.57)
6	ఈక్విటీ వాటా మూలధనం	529.60	529.60	529.60
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: 2. డైల్యూటెడ్:	(2.63) (2.63)	(5.05) (5.05)	(2.09) (2.09)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్సేంజీ వెబ్‌సైట్లపై అందుబాటులో ఉంటాయి.

For Naturite Agro Products Ltd.
సం/-
వల్లభ్ రెడ్డి గడ్డం
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2023

Tyche Industries Limited

CIN:L72200TG1998PLC029809
C-21/A,Road No 9,Film Nagar,Jubilee Hills,Hyderabad-500096
30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	స్టాండ్అలోన్					
	ముగిసిన త్రైమాసికం			ముగిసిన ఆరు నెలలకు		ముగిసిన సం॥నికి
	30.09.2023 (Unaudited)	30.06.2023 (Un Audited)	30.09.2022 (Unaudited)	30.09.2023 (Un Audited)	30.09.2022 (Un Audited)	31.03.2023 (Audited)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1756.24	1834.22	1604.42	3590.46	3273.19	8021.32
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	419.49	363.17	312.90	782.66	736.01	1920.38
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	419.49	363.17	312.90	782.66	736.01	1908.43
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	313.91	271.49	233.38	585.40	549.99	1417.16
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	313.91	271.49	233.38	585.40	549.99	1407.31
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి చెల్లించిన విలువ రూ.10/-)	1024.53	1,024.53	1,024.53	1024.53	1,024.53	1,024.53
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు						
(ఎ) బేసిక్:	3.06	2.65	2.28	5.71	5.37	13.74
(బి) డైల్యూటెడ్:	3.06	2.65	2.28	5.71	5.37	13.74

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్సేంజీల వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.tycheindustries.net పై లభించును.
2) కంపెనీ యొక్క బిజినెస్ ఆక్టివిటీ సింగిల్ బిజినెస్ సెగ్మెంట్ అనగా బల్క్ డ్రగ్స్ లోపు వస్తుంది, కావున ఐఎన్‌డి ఏఎస్ 108 ఆపరేటింగ్ సెగ్మెంట్స్ యొక్క నియమాలను అనుసరించి, కంపెనీకి వర్తించదు.
3) 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & అర్ధ సంవత్సరానికి పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఫలితాలను ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 10 నవంబర్, 2023న నిర్వహించిన వారి బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికానికి ఫలితాల పరిమిత సమీక్ష ఆడిటర్ల రిపోర్టును సమర్పించారు.
4) అవసరమైనచోట గత కాలవ్యవధుల కొరకు అంకెలు రీగ్రూప్ చేయబడినవి/ రీ-అరెంజ్ చేయబడినవి.

టైచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున &కొరకు
జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-11-2023

VAMSHI RUBBER LIMITED

ISO 9001:2018 COMPANY
CIN: L25100TG1993PLC016634
Regd. Office: 'VAMSHI HOUSE', Plot No. 41,
Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032, Telangana
E-Mail: info@vamshirubber.org, Website : www.vamshirubber.org

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నుండి సారాంశం

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి (Ind AS)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి (Ind AS)	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి (Ind AS)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,767.62	2,053.89	8,031.16
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	22.69	7.84	1.31
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	22.69	7.84	31.31
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	12.57	11.49	9.27
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	12.57	11.49	19.09
6.	ఈక్విటీ వాటా మూలధనం	420.68	420.68	420.68
7.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	894.19	861.99	869.84
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటెంల తరువాత) (రూ.10/-ల చొప్పున) (ఎ) బేసిక్ (రూ.లలో) (బి) డైల్యూటెడ్ (రూ.లలో)	0.30 0.30	0.27 0.27	0.45 0.45

గమనిక:
1) సెబీ (లిస్టింగ్ & ఇదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజీల వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vamshirubber.org పై అందుబాటులో ఉంటాయి.
2) 1 ఏప్రిల్, 2017 నుండి కంపెనీల చట్టం, 2013 (ఇండ్ ఎఎస్) యొక్క సెక్షన్ 133 క్రింద ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను కంపెనీ ఆమోదించినది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Vamshi Rubber Limited
సం/-
(ఎం.రమేష్ రెడ్డి)
చైర్మన్ & సిఎఫ్ఓ
DIN : 00025101

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-11-2023

INNOCORP LIMITED

8-2-269/C/100, SAGAR SOCIETY, BEHIND SBI KOHINOOR BRANCH, ROAD NO-2, BANJARAHILLS, HYDERABAD, Telangana, India, 500034
30.09.2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	-	-	674.64
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(9.81)	(20.10)	665.97
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(9.81)	(20.10)	665.97
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(9.81)	(20.10)	665.97
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(9.81)	(20.10)	665.97
6	ఈక్విటీ వాటా మూలధనం	794.14	794.14	794.14
7	ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) ఎ) బేసిక్: బి) డైల్యూటెడ్:	(0.12) (0.12)	(0.25) (0.25)	8.39 8.39

గమనిక:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజితో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్సేంజ్ వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంటాయి.

For innocorp Limited
సం/-
లక్ష్మీ వివిధ గారపాటి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2023

SOURCE INDUSTRIES (INDIA) LIMITED

CIN : L45400TG1984PLC004777
Flat No-301, DBN Padmavathi Arcade, 6-3-709/AJ10/A, Punjagutta Officers Colony, Punjagulta, Hyderabad - 500 082, Telangana, INDIA. Phone No. 040- 23352185
30.09.2023తో ముగిసిన రెండవ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం
సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	1.65	3.21	1.43
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(9.83)	(11.43)	(1.65)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటం తరువాత)	(9.83)	(11.43)	(1.65)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(9.83)	(11.43)	(1.65)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(9.83)	(11.43)	(1.65)
6	ఈక్విటీ వాటామూలధనం	1140.31	1140.31	1140.31
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)			
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: 2. డైల్యూటెడ్:	(0.09) (0.09)	(0.100) (0.100)	(0.010) (0.010)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్సేంజీ వెబ్‌సైట్లపై అందుబాటులో ఉంటాయి.

For Source Industries (India) Limited
సం/-
ఎస్.సుధాకర్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 11-11-2023

NIHAR INFO GLOBAL LIMITED

NIHAR
CIN-L67120TG1995PLC019200
Regd. Office : Nihar house, Plot No. 34, Ganesh Nagar, West Marredpally, Secunderabad - 500 026. Telangana,Tel : 040-27705389/90,
Website : www.niharinfo.in

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో ఇపిఎస్ డాటా మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	88.94	104.90	110.80	193.84	280.65	530.78
కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(13.42)	(17.03)	(6.66)	(31.11)	8.23	11.48
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ తరువాత)	(13.42)	(17.03)	(6.66)	(31.11)	8.23	11.48
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(13.58)	(16.93)	(4.99)	(30.99)	6.32	8.75
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(13.58)	(16.93)	(4.99)	(30.99)	6.32	8.75
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు 10/- చొప్పున)	1040.77	1040.77	920.77	1040.77	920.77	1040.77
రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	293.84
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (వార్షికం కానిది) బేసిక్ & డైల్యూటెడ్	(0.13)	(0.16)	(0.05)	(0.29)	0.07	0.10

గమనికలు:
1. పై పేర్కొన్న ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 10 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి ఆడిట్‌ను నిర్వహించారు.
2. గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
3. ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.niharinfo.in పై కూడా లభించును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Nihar Info Global Limited
సం/-
బోడ దివ్యేష్ నిహార్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 02796318

తేది: 10-11-2023
ప్రదేశం: సికింద్రాబాద్

TIERRA AGROTECH LIMITED

CIN:L01119TG2013PLC090004
Registered Office: 1st , Floor, Sravana Complex, Kamalapuri Colony Lane, Next to L V Prasad Hospital, Road No.2, Banjara Hills, Hyderabad, Telangana-500034.

30.09.2023తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	1,239.71	875.95	5639.55	6,071.26
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(495.85)	(772.84)	87.24	(3,799.01)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(495.85)	(772.84)	87.24	(3,799.01)
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(435.25)	(627.56)	42.44	(2,821.16)
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం)	(435.25)	(627.56)	42.44	(2,835.74)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	5,593.24	2,515.52	5,593.24	2,515.52
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)				(1006.15)
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/- చొప్పున)(వార్షికం కానిది) ఎ) బేసిక్ బి) డైల్యూటెడ్	0.79 0.79	(2.49) (2.49)	0.09 0.09	(11.22) (11.22)

1. పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి, 10 నవంబర్, 2023న నిర్వహించబడిన బోర్డుఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2) టియెర్రా అగ్రోటెక్ లిమిటెడ్ వారి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలకు సంబంధించి కీ డాటా దిగువ విధంగా ఉంది.

క్ర.సం	వివరాలు	స్టాండ్అలోన్			
		ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం (రూ.లక్షల్లో)	1,203.07	875.95	5,566.26	6,070.04
2	పన్నుకు ముందు లాభం (రూ.లక్షల్లో)	(457.29)	(739.82)	152.72	(3,667.16)
3	పన్ను తరువాత లాభం (రూ.లక్షల్లో)	(396.69)	(594.33)	107.92	(2,690.96)
4	పన్ను తరువాత పూర్తి సమగ్ర ఆదాయం (రూ.లక్షల్లో)	(396.69)	(594.33)	107.92	(2,702.23)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్సేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.tierraagrotech.com పై మరియు స్టాక్ ఎక్సేంజి వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరపున మరియు కొరకు
సం/-
విజయ్ కుమార్ డీకొండ
పూర్తికాలిక డైరెక్టర్
DIN:06991267

ప్రదేశం: హైదరాబాద్
తేది: 10-11-2023

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 12-11-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 | సంచిక : 312 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 10 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00





ఎస్సీ వర్గీకరణపై
కమిటీ వేస్తాం
ఈ అంశం సుప్రీంకోర్టులో ఉంది

- త్వరలోనే సమస్యకు ముగింపు పలుకుతాం
- మంద కృష్ణ మాదిగ పోరాటం వెనుక నేనుంటా
- మాదిగ విరోధులుగా బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ పార్టీలు
- ఎమ్‌ఆర్‌పీఎస్‌ బహిరంగ సభలో ప్రధాని మోడీ
- మందకృష్ణను ఆలింగనం చేసుకున్న పీఎం

వివరాలు 11లో..


వివరాలు 11లో

'మోడీ దేశ ద్రోహి.. అసమర్థ నాయకుడు'
ప్రధాని సభలో విద్యార్థి కవిత నిరసన


- కరెంటు పోల్ ఎక్కడంతో తీవ్ర ఉద్రిక్తత
- స్తంభం దిగాలని సూచించిన ప్రధాని
- బలవంతంగా దింపిన పోలీసులు
- పీఎం ప్రకటన పై పలువురి అసంతృప్తి

సీపీఐ(ఎం)ను
ఆశీర్వదించండి..
మా అభ్యర్థులను అసెంబ్లీకి పంపండి
బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌తో పొత్తుకు మేం వెంపర్లాడలేదు
చట్టసభల్లో ప్రజావాణి వినిపించాలంటే కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాలి

- ఖమ్మంలో మా ఉనికినే ప్రశ్నార్థకం చేయాలనుకున్న కాంగ్రెస్
- అనివార్య పరిస్థితుల్లోనే ఒంటరిగా 19 స్థానాల్లో పోటీ
- కేసీఆర్ ప్రభుత్వానికి ఎదురుగాలి
- రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రణాళిక బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ల వద్ద లేదు
- మీట్ ద ప్రెస్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం)ను ఆశీర్వదించాలనీ, తమ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో ప్రజావాణి వినిపించాలంటే కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యముండాలని చెప్పారు. తమకు పదవులు ప్రధానం కాదనీ, ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్ చెప్పే మాటలు కాదనీ, అవి అవలంభించే విధానాలనే చూస్తామని అన్నారు. రాష్ట్రంలో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. ఈ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, సామాజిక, లౌకిక, పోరాడే శక్తులకు మద్దతు ఇస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'లో తమ్మినేని పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐజేయూ అధ్యక్షులు కె శ్రీనివాస్‌రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి కె విరాహత్‌అలీ వేదికపైకి నాయకులకు స్వాగతం పలికారు.*లా*



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజలు సంపూర్ణంగా అభివృద్ధి కావాలన్న సమగ్ర ప్రణాళిక బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ల వద్ద లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆ రెండు పార్టీలకు బూర్జువా, భూస్వామ్య విధానాలను అవలంభించే స్వభావముందని చెప్పారు. ఆ పార్టీలతో తాము ఎప్పుడూ పొత్తుకు వెంపర్లాడలేదని స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల సందర్భంగా కలిసి పనిచేద్దామంటూ సీఎం కేసీఆర్ ఆహ్వానించారని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వ నియంతృత్వ విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాడుతున్నదని చెప్పారు. బీజేపీ అంబానీ, అదానీల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నదని చెప్పారు. దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీస్తున్నదనీ, దీంతో దేశం బ్రిటీష్ వారి పాలనలో కంటే వెనుకబడిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి మనుధర్మం అమలు చేయాలని భావిస్తున్నదని విమర్శించారు. మోడీ పాలన దుర్మార్గంగా సాగుతున్నదని అన్నారు. బీజేపీని ఓడించేందుకే మునుగోడులో బీఆర్‌ఎస్‌కు మద్దతిచ్చామని వివరించారు. అప్పుడు బీజేపీ గెలిస్తే కాంగ్రెస్‌కు ఇప్పుడున్న పరిస్థితి ఉండేది కాదన్నారు. కమ్యూనిస్టుల వల్లే బీఆర్‌ఎస్ వర్సెస్ బీజేపీ అన్న పరిస్థితి నుంచి బీఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారిందని అన్నారు. కర్నాటక ...11లో

కరెంటా? కాంగ్రెస్సా? తేల్చుకోండి..
ప్రజలకు మంత్రి కేటీఆర్ సూచన

- గతాన్ని గుర్తు చేసుకోండి
- బీజేపీ షరతులకు తాము తలొగ్గలేదని వ్యాఖ్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రాష్ట్ర ప్రజలారా.. మీకు కరెంటు కావాలా..? కాంగ్రెస్ కావాలా....? తేల్చుకోండి...' అంటూ రాష్ట్ర మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆ పార్టీ పాలనలోని రోజులను గుర్తు చేసుకోవాలంటూ ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఉచిత కరెంటుపై కాంగ్రెస్ విధానమేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ...11లో

ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్
కేసీఆర్‌కు బై బై చెప్పాలి

- రాష్ట్రాన్ని ఇచ్చినట్లే..ఆరు గ్యారెంటీలు అమలుచేస్తాం
- సింగరేణికి తీరని అన్యాయం
- కార్మిక సంఘాల ఎన్నికలెందుకు జరపలేదు? : రామగుండం, బెల్లంపల్లి సభల్లో రేవంత్




నవతెలంగాణ-కోల్‌సిటీ/కాసిపేట

తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బైబై చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం గోదావరిఖని, బెల్లంపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ ...11లో

విలక్షణ నటుడు చంద్రమోహన్
కన్నుమూత



వివరాలు నవచిత్రంలో



ఎన్నికల దీపావళి

పురాణాల ప్రకారం ఆనాడు సత్యభామ ఎదురుగా ఉన్నది ఒక్కడే నరకాసురుడు. మరి ఎన్నికల రణ రంగంలో ఓటరు ముందు ఎందరో నేతాసురులు. తెలివిగా వ్యవహరించకపోతే గెలిచేదేవరైనా ఓడేది మాత్రం ఓటరే. ఓటు అనే వజ్రాయుధాన్ని వాడి నేతాసురల భరతం పట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన నాడే నిజమైన దీపావళి.

పొగ లేదు... మంట కనిపించదు... అయినా ఊరూవాడా ఎంత కోలాహలం... ఎంత కలకలం! మాటల్లో సూరేకారం... చూపుల్లో భాస్వరం... ఏమాత్రం తగ్గినా మొదటికే మోసం... పదవికే గండం! అందుకే, ప్రత్యర్థులపై విమర్శల లక్ష్మీబాంబులు పేలుతున్నాయి. ఆవేశాల తారాజువ్వలు నింగికెగుస్తున్నాయి. పంచ్‌ల రాకెట్లు రయ్యిన దూసుకొస్తున్నాయి. ఆహా! ఏమి భాగ్యము... ఎంతటి అదృష్టము... ధరల దరువుల మోత పట్టదు... టపాసులతో పర్యావరణం పాడవుతుందన్న చింత లేదు... అదేమిటో కాదండోయ్... ఎన్నికల దీపావళి సంబరం! నేతల లోగిళ్ల నుంచి జనం వాకిళ్ల వరకు ధగధగలాడిపోతున్న ఓట్ల పండగ వైభోగం! ఆలోచించి చూడాలేగానీ... ప్రజాస్వామ్య భారతంలో ఎన్నికల రోజులను మించిన పర్వదినాలేమి ఉంటాయి? పైగా, పొంగే 'సుర'గంగలు, చవులూరించే భోజనాలు, కదిలివచ్చే కాసులమూటలు, ఎవరికి ఏది అడిగితే దాన్ని క్షణాల్లో ప్రసాదించే నాయక దేవుళ్లు... ఆహో, దేశంలో ఓట్ల జాతరను మించిన వేడుక మరేమైనా ఉందా?

ఉప్పు కప్పురాల రుచుల జాడవేరు అన్నాడు వేమన. అలాగే ఇండియాలో అయిదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల తీరే వేరు.. ఐదు రాష్ట్రాలకు జరుగుతున్న ఈ ఎన్నికలు సెమీ ఫైనల్స్. ఇందులో దెబ్బతింటే... ఫైనల్ ఆశలు గల్లంతే అనే బెంగ వాటి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అందుకే ఇది ఆయా పక్షాలకు జీవన్మరణ సమస్య... యుద్ధం గెలిచి తీరాల్సిందిగా తయారైంది. కాబట్టే నాయకులు శిబి చక్రవర్తికి పెద్దన్నలుగా మారుతున్నారు. కర్ణున్ని ఆవాహన చేసుకొని.. వాగ్దానాల వర్షం కురిపిస్తున్నారు. నోట్లకట్టలను గుట్టలుగా వెదజల్లుతున్నారు. కాయ్ రాజా కాయ్... గెలుపు వరించిందో ఒకటికి పది... పదికి వంద! మరి ఓడిపోతే... దానిదేముందీ... అనుభవమొస్తుంది. ఎక్కడ తప్పు జరిగిందో అర్థమవుతుంది. వహ్వా వాట్ ఏ స్పోర్టివ్ నెస్? వచ్చే ఎన్నికల్లో పక్కవాడికన్నా మరికాస్త ఎక్కువ సొమ్ము గుమ్మరించి మరోసారి అదష్టాన్ని పరీక్షించుకోవచ్చు. లేదా... ఏకంగా మరో పార్టీలోకి దూకేసి ఏదో ఒక పదవిపై కర్చీఫు వేసుకోవచ్చు. అదీ కుదరకపోతే పాలకపక్షానికి బేషరతు మద్దతు ఇస్తూ హాయిగా కాంట్రాక్టులతో కాలం గడిపేయవచ్చు. రాజకీయ పరమార్థం అదే కదా!

అటు మిజోరాంలో ఎన్నికలు ముగిశాయి. ఛత్తీస్‌గఢ్‌లో తొలి విడత పూర్తయింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగాల్సివుంది. ఆనక పార్లమెంటుకే కాక, పంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, ఎమ్మెల్సీలు... అబ్బో... ముందుముందు దేశంలో నిత్యం ఎన్నికల దీపావళే! అయితే, పండుగనాడు పాతిక వేల రూపాయల టపాసులు కాల్చినా చివరికి మిగిలేది బూడిదే. మతాబులు కాలుతున్నంతసేపూ ఉండే ఆ ఆనందమూ, ఆ వెలుగులన్నీ క్షణ భంగురాలే. ఎన్నికల దీపావళి తంతూ అంతే! అంతిమంగా ఓటేసిన ప్రజలకు దక్కేవి నేతల శుష్క వాగ్దానాలూ... శూన్య హస్తాలే!


అప్పటి రాజులు, చక్రవర్తుల మాదిరిగా ఇప్పుడు నాయకులకూ నిత్యం ఎన్నికల యుద్ధాలతోనే సరిపోతోంది. కాకపోతే అప్పట్లో సామ్రాజ్యాధిపతి తన శక్తియుక్తులతో ప్రత్యర్థి సామ్రాట్టును ఓడిస్తే సరిపోయేది. సాధారణ ప్రజలకు అందులో ఎలాంటి భాగస్వామ్యమూ లేదు. మరి ఎన్నికల గోదాలోనో... ప్రజలే తమ బలం అని నాయకులు చెప్పుకోవాలి. వారి సంక్షేమమే తమ ధ్యేయమని ఊదరగొట్టాలి. ఆ మాయదారి మాటలను జనాలే స్వయంగా నమ్మి తమను గెలిపించేలా చేసుకోవాలి. ఆ తర్వాత అధికారాన్ని, ఐశ్వర్యాన్ని అనుభవించడంలో అప్పటి రాజులకు, ఇప్పటి తరాజులకు పెద్దగా తేడా ఏమీ ఉండదనుకోండి! జనాన్ని ఏమార్చడంలో ఆమూలాగ్రం పండిపోయిన నేతలు తిమ్మిని బమ్మి చేసేస్తున్నారు. ఏది నిజమో, ఏది అబద్ధమో తెలియని అయోమయంలోకి ప్రజలను తోసేస్తున్నారు. అంతేకాదు, అమ్మాయిలను లైంగికదాడి చేసి, హత్యలు చేసి, శిక్షలు పడ్డవాళ్ళను దయాళులై విడుదల చేస్తున్న పరిపాలకులు, ఈ ఘటనలకు కారణమేమిటో, ఎలా నివారిస్తారో చెప్పాల్సిన బాధ్యత వుంది. ఆడపిల్లలను చులకనగా, వివక్షతతో చూసే వాళ్లందరూ నేటి నరకాసురులుగానే భావించాలి. ఈ దుర్మార్గ మానసికతకు కారణమవుతున్న రాక్షసాన్ని అంతమొందించకుండా సమాజ జీవితంలో దీపావళి వెలుగు ఎక్కడుంటుంది!

పురాణాల ప్రకారం ఆనాడు సత్యభామ ఎదురుగా ఉన్నది ఒక్కడే నరకాసురుడు. మరి ఎన్నికల రణ రంగంలో ఓటరు ముందు ఎందరో నేతాసురులు. తెలివిగా వ్యవహరించకపోతే గెలిచేదేవరైనా ఓడేది మాత్రం ఓటరే. ఓటు అనే వజ్రాయుధాన్ని వాడి నేతాసురల భరతం పట్టి ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన నాడే నిజమైన దీపావళి.

సంపాదకీయం

ఎన్నికల తోటలో తిట్ల చీడ

పలికే భాషలో
ఏ మాటలు ఎలా ఉన్నా
అక్షరాల చెట్ల మధ్యలో
అనంత తిట్ల కలుపు
నేతల నోటి తోటలో
ఇంత కలుపు ఎందుకొచ్చిందో?
ఓ! ఇది ఎన్నికల ఋతుపట కదా!
అందుకే నేమో!
ఆగకుండా ఎన్నికల వీధులు
ముంచెత్తేలా తిట్లవర్షం కురుస్తోంది
తొందర తొందరగా ముగించి
కలుపు మొత్తం పీకండ్రో
లేకుంటే సమస్యల మొక్కలు
కనపడకుండా ఎండి పోతాయి
ఎర్రచెట్లు తప్ప మరే చెట్లూ
వాటిని కాపు కాయనివ్వవుగా
సమస్యలు లేని కాపు దిగాలంటే
తిట్ల కలుపు తీయక తప్పదు
తిట్ల కలుపుతోనే పొట్ట నింపుకునే



చెట్లను ఓటు కత్తితో నరికెయ్యాలి
సమస్యల వనాల్లో
పూత పూయించాలనే వాళ్ళు
కదలండిక
అదునులో కొడవలి పడితేనే
ఈ కలుపు పీడ వదిలేది

-ఉన్నం వెంకటేశ్వర్లు

ప్రజల తీర్పు ఎలా వుంటుందనే దానిపై అనేక రకాల సర్వేలు వెలువడుతున్నా ఇవేవీ ప్రభంజనం వస్తుందని చెప్పడం లేదు. పాలకపార్టీ బీఆర్ఎస్ గెలుస్తుందని ఎక్కువ సర్వేలు చెప్పగా కాంగ్రెస్ తప్పక విజయం సాధిస్తుందని రెండు మూడు సర్వేలు చెప్పాయి. అయితే విషయమేమంటే అసలు సర్వేలపై విశ్వసనీయత బాగా తగ్గడం. టీవీ చర్చలలో ఆయా పార్టీల నాయకులు తమ ఓటమిని సూచించిన సర్వేలను తోసిపారేయడమే గాక ఎదురుదాడి చేస్తున్నారు. హఠాత్తుగా పుట్టుకొచ్చిన స్పాన్సర్డ్ సర్వే సంస్థల మాటకు విలువే వుండబోదని తెలంగాణ పరిస్థితిని బట్టి స్పష్టమవుతున్నది.

బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా జరిగే జాతీయ పోరాటంలో బీఆర్ఎస్ ఒక కీలక భాగస్వామి అవుతుందనే నమ్మకం మునుగోడు ఎన్నిక కలిగించింది. ఆ సమయంలోనే ఆపరేషన్ ఫాంహౌస్, లిక్కర్ స్కాం కేసు వంటివి రంగం మీదకు వచ్చాయి. బీజేపీ నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపైనా తీవ్రస్థాయిలో దాడి చేశారు. వారి బెదిరింపులూ మతోన్మాద భాషణలూ పరాకాష్ట నందుకున్నాయి. తర్వాత రకరకాల కథనాల మధ్య ఈ వాతావరణం మారిపోయింది. కేసీఆర్‌తో సహా ఆ పార్టీ నేతలు 'ఇండియా', బీజేపీల మధ్య సమదూరం సిద్ధాంతం ఆలపించసాగారు.

అటు ఎన్నికల హోరు...ఇటు రక్షణ భేరీలు


తెలకపల్లి రవి

మరో ఇరవై రోజులలోపే తెలంగాణ శాసనసభ ఎన్నికల పోలింగ్ జరగనుంది, శుక్రవారంతో నామినేషన్ల ఘట్టం ముగిసింది. నవంబరు 30న ఓటేయడానికి ప్రజలు సంసిద్ధులవుతుండగా రాజకీయ పార్టీలు ప్రచారంలో మునిగిపోయాయి. క్రమేణా రూపు మారుతున్న ప్రచార పద్ధతులూ, మీడియా సోషల్ మీడియా సాధనాలు, నాయకుల పర్యటనలూ అన్నీ అదే దిశలో హోరెత్తుతున్నాయి. ప్రజల తీర్పు ఎలా వుంటుందనే దానిపై అనేక రకాల సర్వేలు వెలువడుతున్నా ఇవేవీ ప్రభంజనం వస్తుందని చెప్పడం లేదు. పాలకపార్టీ బీఆర్ఎస్ గెలుస్తుందని ఎక్కువ సర్వేలు చెప్పగా కాంగ్రెస్ తప్పక విజయం సాధిస్తుందని రెండు మూడు సర్వేలు చెప్పాయి. అయితే విషయమేమంటే అసలు సర్వేలపై విశ్వసనీయత బాగా తగ్గడం. టీవీ చర్చలలో ఆయా పార్టీల నాయకులు తమ ఓటమిని సూచించిన సర్వేలను తోసిపారేయడమే గాక ఎదురుదాడి చేస్తున్నారు. హఠాత్తుగా పుట్టుకొచ్చిన స్పాన్సర్డ్ సర్వే సంస్థల మాటకు విలువే వుండబోదని తెలంగాణ పరిస్థితిని బట్టి స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ అనేదానిపై మాత్రం ఏకాభిప్రాయం కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభంజనం నెలకొందన్న కథనాలతో అతివిశ్వాసం పాలైన ఆ పార్టీ ఉభయ కమ్యూనిస్టుపార్టీలతో చివరి వరకూ చర్చల ప్రహసనం జరిపి తాము అనుకున్నట్టు జరిపించడానికి పాచికలు విసిరింది.దానికీ కావలసినంత వ్యవధి ఇచ్చిన తర్వాత సీపీఐ(ఎం) గట్టి వైఖరి తీసుకోవడంతో కాంగ్రెస్ ఎత్తుపారలేదు, సీపీఐకి ఒక స్థానం కేటాయించినా అక్కడ కూడా ఆ పార్టీకి ఏ మేరకు సహకరిస్తుందనేది ఎవరికీ నమ్మకం లేని విషయం, ఎందుకంటే మా వాళ్ల మీకు సీటిచ్చినా ఓటు వేయరని కాంగ్రెస్ నాయకులు బాహాటంగానే కమ్యూనిస్టు నేతలకు చెప్పేశారు. విధానపరమైన విజ్ఞత అటుంచి అవగాహనను అమలు చేసే ఆనవాయితీ లేదని వారే ఒప్పుకుంటున్నారంటే ఇక ఇతరులు ఎలా నమ్మడం? అసలు కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీలలో ఎవరువుంటారో ఏ క్షణంలో మరోచోటికి దూకేస్తారో అర్థం గాని అయోమయావస్థ. తెలంగాణలో రాజకీయ మార్పునకు సంకేతమై నిలిచిన మునుగోడులోనే ఇదివరకు కాంగ్రెస్‌నుంచి దూకి బీజేపీ తరపున పోటీచేసిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఇప్పుడు మళ్లీ పాతపార్టీ లోదూకి ఇటు నుంచి చేస్తున్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలలో టికెట్ రానివారందరూ అటోఇటో దూకేస్తున్నారు. కొత్తగా టికెట్టివ్వడానికి పెద్ద అవకాశం లేని బీఆర్ఎస్ కూడా ఇతర పార్టీలలోని అసంతృప్త నేతలను ఆఖరి క్షణంలో చేర్చుకోవడం నిత్యకృత్యమైంది. ఎన్నికల తరుణంలో ఇవన్నీ గతంలోనూ జరిగాయి గాని ఇప్పుడు ఆ మోతాదు చాలా ఎక్కువగా వుంది. ప్రజాస్వామ్య లౌకిక విలువల పట్ల విధానపరమైన నిబద్ధత, రాజకీయ విలువలు లేకపోవడం వల్ల ఎన్నికల పోరాటం కాస్త అధికారం కోసం ఆరాటంగానే తయారైంది.

సందేహాస్పద రాజకీయం

బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా జరిగే జాతీయ పోరాటంలో బీఆర్ఎస్ ఒకకీలక భాగస్వామి అవుతుందనే నమ్మకం మునుగోడు ఎన్నిక కలిగించింది. ఆ సమయంలోనే ఆపరేషన్ ఫాంహౌస్, లిక్కర్ స్కాం కేసు వంటివి రంగం మీదకు వచ్చాయి.బీజేపీ నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపైనా తీవ్రస్థాయిలో దాడి చేశారు. వారి బెదిరింపులూ మతోన్మాద భాషణలూ పరాకాష్ట నందుకున్నాయి.తర్వాత రకరకాల కథనాల మధ్య ఈ వాతావరణం మారిపోయింది. కేసీఆర్‌తో సహా ఆ పార్టీ నేతలు 'ఇండియా', బీజేపీల మధ్య సమదూరం సిద్ధాంతం ఆలపించసాగారు. కాంగ్రెస్ మా ప్రధాన ప్రత్యర్థి గనక ఇలా అంటున్నామని పైకి చెబుతున్నా మోడీ నిరంకుశపోకడలపై విమర్శ ఎందుకు తగ్గిందనేది ప్రశ్న. ఏపీలో చంద్రబాబు నాయుడు అరెస్టు తర్వాత ఆ మూలాలున్న వారి ఓట్ల ప్రభావం, కులపరమైన లెక్కలు ముందుకొచ్చాయి. ఈ క్రమంలోనూ బీఆర్ఎస్ ఓట్లను కాపాడుకోవడం కోసం అనేక విధాల వ్యూహాలు మాటలు మార్చలేక తంటాల్లు పడుతోంది. కేసీఆర్ దాదాపు బీజేపీ ప్రస్తావనే చేయడం లేదు. కేటీఆర్ అప్పుడప్పుడూ బీజేపీపైనా విమర్శలు వినిపిస్తూ వారితో తమకు ఎప్పుడూ ఎలాటి బంధం లేదంటున్నా బీఆర్ఎస్‌పై ఆ విధమైన సందేహాలు కొనసాగుతూనే వున్నాయి. ప్రధాని మోడీతో సహా బీజేపీ నేతలు మాత్రం పాలకపార్టీపై దాడి తీవ్రంగానే సాగిస్తున్నా కాంగ్రెస్‌కు అవకాశం లేకుండా చేయడమే వారికి కీలకమని పరిశీలకులు స్పష్టంగానే గుర్తిస్తున్నారు.వారి ఎత్తుగడలు ఏమైనా అసలు కాంగ్రెస్ శిబిరంలోనే ఐక్యత లేకపోవడం, అనేక మంది ముఖ్యమంత్రులు ముందుకు రావడం షరామామూలుగా సాగుతున్నది. మరోవంక మజ్లిస్ నేత ఒవైసీ బీఆర్ఎస్‌కే తమ మద్దతు వుంటుందని ప్రకటిస్తున్నారు.హంగ్ మాటలు కూడా వచ్చినపుడు మజ్లిస్ మద్దతు అవసరం కావచ్చనే అభిప్రాయం బలంగా వినిపిస్తుంది.అయితే అలాంటి పరిస్థితి వస్తే అప్పటి అవకాశాలను బట్టి ఆయా పార్టీలు వ్యవహరిస్తాయి తప్ప చెప్పిన దానికే కట్టుబడి వుంటాయనుకోవడం పొరబాటు. బీజేపీతో చేతులు కలిపి జనసేన పవన్‌కళ్యాణ్ కూడా ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తుండడం, బీజేపీ తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను తన చుట్టూ తిప్పుకోవడం ఇక్కడ విస్మరించరాని విషయం. బీఆర్ఎస్‌గా పేరు మార్చుకుని జాతీయ పాత్ర నిర్వహిస్తామని హడావుడి చేసిన కేసీఆర్ ఇటీవల ప్రాంతీయపార్టీలే కీలకమని వ్యాఖ్యానిం చడం కూడా బీజేపీకి రాజకీయ సంకేతం కోసమేనా అన్న ప్రశ్నలు తలెత్తాయి. కాంగ్రెస్‌ను బల పరుస్తూ షర్మిల వైఎస్ఆర్‌టిపి, ప్రొఫెసర్ కోదండరామ్ టీజేఎస్ కూడా పోటీ నుంచి తప్పుకోవడం, గతంలో పాలక పార్టీగా వున్న తెలుగుదేశం ఇప్పుడు పోటీ నుంచి విరమించుకోవడం కూడా ఈ రాజకీయ విన్యాసాలలో భాగమే.





ఏపీలో ఎన్నికలు లేకున్నా రాజకీయ వివాదాలు, కేసులు తీవ్రంగానే నడుస్తున్నాయి. పాలక వైసీపీ, టీడీపీలు నిరంతరం ఈ తగాదాలలోనే మునిగితేలుతూ నిజమైన సమస్యలను కేంద్రం చేసిన అన్యాయాలను గాలికొదిలేస్తున్నాయి. బీజేపీ ఎన్‌డిఏ కూటమిలో భాగస్వామిగా వున్న జనసేన ఏపీలో మాత్రం టీడీపీతో పొత్తు ప్రకటించింది. ఆ రెండు పార్టీల మధ్య రెండు దఫాలు చర్చలు జరిగాయి గాని సమస్యలపై కార్యాచరణ మాత్రం మొదలైంది లేదు. మరోవంక వైసీపీ సామాజిక సాధికార యాత్రల తతంగం మొదలెట్టింది. తామే సామాజిక న్యాయానికి ప్రతిరూపమని పథకాల గురించి చెప్పుకుంటున్నది. నిజానికి ఈసామాజిక సాధికారత నేతిబీరకాయలో నెయ్యిలాంటిదని సీపీఐ(ఎం) నాయకులు నిశితంగా విమర్శ చేస్తున్నారు.

ఇంత విశృంఖలంగా తయారైన రాజకీయ నేపథ్యంలో సీపీఐ(ఎం) బీజేపీని ఓడించ డానికి బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేకత విధానా లపై పోరాడటానికి స్వంతంగా పోటీ చేస్తున్నది. ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాలలోనూ ఇతర చోట్ల కూడా నామినేషన్లు దాఖలు చేసిన ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. కీలక నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. మొదట బీఆర్ఎస్ తర్వాత కాంగ్రెస్ వామపక్షాలతో పొత్తు సంకేతాలిచ్చి తర్వాత ప్లేటు మార్చడం బీజేపీ మతతత్వంపై పోరాటానికి హానికలిగించిన తీరును వారు నిశితంగా విమర్శిస్తున్నారు. ఒక విధంగా మూడు శిబిరాల మధ్య స్వతంత్ర పాత్ర కాపాడుకుంటూ ఆత్మగౌరవం విధాన స్పష్టతతో ముందుకు పోవడం సీపీఐ పోటీచేసే కొత్తగూడెంలో వారికే మద్దతు నిస్తామని కూడా సీపీఐ(ఎం) చెప్పడం లౌకిక శక్తుల, వామపక్ష వాదుల మన్నన పొందుతున్నది.


సీపీఐ(ఎం) విస్పష్ట వైఖరి

ఇంత విశృంఖలంగా తయారైన రాజకీయ నేపథ్యంలో సీపీఐ(ఎం) బీజేపీని ఓడించ డానికి బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేకత విధానా లపై పోరాడటానికి స్వంతంగా పోటీ చేస్తున్నది. ఖమ్మం జిల్లాలో అన్ని స్థానాలలోనూ ఇతర చోట్ల కూడా నామినేషన్లు దాఖలు చేసిన ఆ పార్టీ అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. కీలక నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. మొదట బీఆర్ఎస్ తర్వాత కాంగ్రెస్ వామపక్షాలతో పొత్తు సంకేతాలిచ్చి తర్వాత ప్లేటు మార్చడం బీజేపీ మతతత్వంపై పోరాటానికి హానికలిగించిన తీరును వారు నిశితంగా విమర్శిస్తున్నారు. ఒక విధంగా మూడు శిబిరాల మధ్య స్వతంత్ర పాత్ర కాపాడుకుంటూ ఆత్మగౌరవం విధాన స్పష్టతతో ముందుకు పోవడం సీపీఐ పోటీచేసే కొత్తగూడెంలో వారికే మద్దతు నిస్తామని కూడా సీపీఐ(ఎం) చెప్పడం లౌకిక శక్తుల, వామపక్ష వాదుల మన్నన పొందుతున్నది. ఈ పరిస్థితికి కారణమైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఓట్ల చీలిక పర్యవసానాలకు మూల్యం చెల్లించవలసి రావచ్చు. గతవారం ఇదే శీర్షికలో చెప్పుకున్నట్టు ఎన్నికలు జరిగే ఇతర రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ ఇలాటి పరిస్థితికి కారణం కావడం గమనించదగ్గది.ఇక బీఆర్ఎస్, బీజేపీ సంబంధాలు ఎలా వుండేది భవిష్యత్తు చెబుతుంది గానీ ఇప్పటికైతే బీజేపీపై విమర్శ తగ్గిందనేది నిర్వివాదాంశం. ఎంఎల్‌సి కవితను అరెస్టు చేయకపోవడానికి ఇదే కారణమని కాంగ్రెస్ ఆరోపించడమే గాక కేసీఆర్ సర్కారుపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని కూడా అడపాదడపా అంటున్నది. వాస్తవానికి భిన్నంగా ఏదో బీఆర్ఎస్ కోసం స్వంతంగా పోటీచేస్తున్నదని వచ్చిన ఆరోపణలను సీపీఐ(ఎం) నిశితంగా ఖండించింది. బీజేపీని ఓడించడమే గాక స్వంత పునాదిని కాపాడుకోవడం కూడా ఒక కీలక కర్తవ్యమని కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీట్‌దప్రెస్‌లో గుర్తుచేశారు. పొలిట్‌బ్యూరో సభ్యులు రాఘవులుతో సహా సీపీఐ(ఎం) నేతలు ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటూ తమ పోటీ ప్రాధాన్యతను వివరిస్తున్నారు.

ఏపీలో ప్రజారక్షణభేరి

ఇదే సమయంలో ఏపీలో ఎన్నికలు లేకున్నా రాజకీయ వివాదాలు, కేసులు తీవ్రంగానే నడుస్తున్నాయి. పాలక వైసీపీ, టీడీపీలు నిరంతరం ఈ తగాదాలలోనే మునిగితేలుతూ నిజమైన సమస్యలను కేంద్రం చేసిన అన్యాయాలను గాలికొదిలేస్తున్నాయి. బీజేపీ ఎన్‌డిఏ కూటమిలో భాగస్వామిగా వున్న జనసేన ఏపీలో మాత్రం టీడీపీతో పొత్తు ప్రకటించింది. ఆ రెండు పార్టీల మధ్య రెండు దఫాలు చర్చలు జరిగాయి గాని సమస్యలపై కార్యాచరణ మాత్రం మొదలైంది లేదు. మరోవంక వైసీపీ సామాజిక సాధికార యాత్రల తతంగం మొదలెట్టింది. తామే సామాజిక న్యాయానికి ప్రతిరూపమని పథకాల గురించి చెప్పుకుంటున్నది. నిజానికి ఈసామాజిక సాధికారత నేతిబీరకాయలో నెయ్యిలాంటిదని సీపీఐ(ఎం) నాయకులు నిశితంగా విమర్శ చేస్తున్నారు. దళితులు, గిరిజనులు వెనకబడిన వర్గాలు మహిళల రక్షణలో వైఫల్యాన్ని తాజా ఘటనలతో సహా వారు ప్రజలముందు ప్రస్తావించారు. రైతులు ఉద్యోగులు కార్మికులు నిరుద్యోగుల సమస్యలను ఎలుగెత్తిచాటారు. పోలవరం నిర్వాసితుల సమస్యలనూ రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనకబడిన ప్రాంతాల వెతలను వినిపించారు. ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలన్నారు. అమరావతిలో రాజధాని కొనసాగించాలని కోరారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణయత్నాలపై పోరాడకుండా మోడీ ఆదేశాల మేరకు అదానీకి వనరుల ధారదత్తం చేస్తున్న ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు. బీజేపీ పట్ల టీడీపీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కేంద్రం వివక్షనూ, దీర్ఘకాలిక సమస్యలను మౌలికాంశాలను పక్కకు నెట్టి పరస్పర వివాదాలకే పరిమితమై మోడీకి మూడు ప్రాంతీయ పార్టీలూ బీజేపీతో మ్యాచ్‌ఫిక్సింగ్ చేసుకున్నాయని సీపీఐ(ఎం) కార్యదర్శి శ్రీనివాసరావు సూటిగానే చెప్పారు. ఒక్క విషయంలోనైనా బీజేపీ మతతత్వాన్ని, కేంద్ర నిరంకుశత్వాన్ని ప్రశ్నించడానికి ఈ పార్టీలేవీ సిద్ధం కాని పరిస్థితి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) రాష్ట్రవ్యాపితంగా నిర్వహించిన ప్రజారక్షణ భేరి ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక ప్రత్యా మ్నాయ రాజకీయ భావనను పోరాట సందేశాన్ని ప్రజల ముందుంచింది. ఎక్కడికక్కడ ప్రజలు వామపక్ష వాదులు సమాదరించడం ఒక చర్చకు ప్రారంభవాక్యమైంది, వివిధ ప్రాంతాల నుంచి మొదలైన ఈ యాత్రలు ముగింపుగా విజయవాడకు చేరుకుంటున్నాయి. నవంబరు 15న జరిగే పెద్ద బహిరంగ సభ ప్రదర్శనలు ఈ యాత్రలకే గాక రాష్ట్రంలో ఒక భిన్నమైన రాజకీయ చర్చకు పునఃసమీకరణకూ నాంది పలికితే అది శుభసూచకమవుతుంది. సీపీఐ(ఎం) రెండు రాష్ట్రాలలోనూ ఆయా పార్టీల అవకాశవాద పోకడలకు భిన్నంగా ఎన్నికలలోనూ ఉద్యమాలలోనూ సీపీఐ(ఎం) విలక్షణ పంథా అనుసరించడం అభినందనీయం. ప్రజలు ఈ ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తారని, అన్ని వామపక్ష ప్రజాస్వామిక శక్తులు సామాజిక తరగతులూ తోడవుతుతారని ఆశించాలి. ■

గోడమీది పిల్లి!



అది పిల్లుల సమావేశం. 'పెద్ద సంఖ్యలో పిల్లులన్నీ హాజరయ్యాయి. చాలా కాలం తర్వాత సమావేశం జరుపుతున్నందున, ఎజెండా కూడా ముందుగానే విడుదల చేసినందువల్ల హాజరు బాగా పెరిగింది. ఈ సమావేశానికి గండుపిల్లి అధ్యక్షత వహిస్తున్నది. సమావేశాన్ని ప్రారంభించటానికి సూచనగా గండుపిల్లి గొంతు సవరించుకున్నది. అంతా సద్దుమణిగింది.

'మిత్రులారా! ఈనాటి సమావేశానికి విచ్చేసిన మీ అందరికీ ఆహ్వానం పలుకుతున్నాను. ఈ మీటింగుకు ఎలాంటి ఎలుక మాంసం, పాలు గాని ఇవ్వబడవని ముందుగానే ప్రకటించాము. అయినప్పటికీ పెద్ద సంఖ్యలో హాజరైన మీ అందరికీ అభినందనలు. ఇక ఈనాటి ఎజెండా మీ అందరికీ తెలుసు. "గోడ మీది పిల్లి" అనే సామెతను మార్చి "గోడమీది పొలిటీషియన్"అని మార్చాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. దీనిపై చర్చ ప్రారంభిస్తున్నాను. ఒక్కొక్కరూ మాట్లాడాలి! మన చర్చలు ఆ చట్టసభలలో రాజకీయ నాయకుల చర్చల్లా ఉండరాదని సూచిస్తున్నాను అంటూ ముగించింది గండుపిల్లి.

అధ్యక్షా! ఈ తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ఎందుకంటే చాలా కాలంగా మన జాతి వారంతా గోడ మీద నిలబడటం, అటూ ఇటూ చూసి, తమ నచ్చిన దిక్కు దూకటం మానివేశారు. సరిగ్గా చెప్పాలంటే ఈ తరం పిల్ల కూనలకు గోడ దూకటం అంటే ఏమిటో అర్థం కావటం లేదు. అలాంటపుడు ఈ సామెత ఎందుకు అని ప్రశ్నిస్తున్నాను. తక్షణమే ఈ సామెతను మార్చాల్సిన అవసరం ఆ ఉందని డిమాండు చేస్తున్నాను. మన ముందు తరాల వారు ఈ నిందను మోసింది చాలు! అంది తెల్లపిల్లి.

అధ్యక్షా! ఈ తీర్మానం 100 శాతం అవసరం! అధ్యక్షా మనం గోడలు దూకటం మాని చాలా కాలమైంది! అందువల్ల గోడ దూకే అలవాటు కూడా తప్పిపోయింది. ఆ మధ్య నేను అత్యవసర పని మీద గోడ దూకాలని ప్రయత్నించి, కాలు విరగొట్టుకున్నాను. కాని ఈ మధ్య గోడలు దూకుతున్న రాజకీయ నాయకులకు ఒక్కరికి కూడా కాళ్లు విరగటం లేదు! కానీసం చిన్న గాయం కూడా కావటం లేదు! అంటే గోడ దూకే విద్యలో రాజకీయ నాయకులు ఆరితేరిపోయారు!' అందువల్ల ఈ తీర్మానానికి నేను సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను!అన్నది నల్లపిల్లి.

అధ్యక్షా, మన ముందు తరాల వారు అనవసరంగా గోడలు దూకలేదు! ఆకలి తీర్చుకోవటానికి, శత్రువుల బారి నుండి తప్పించుకోవాలనే గోడలు దూకారు. అంతేకాని అవకాశవాదంతో ఏనాడూ వ్యవహరించలేదు! కాని ఈ రాజకీయ నాయకులు మాత్రం పక్కా అవకాశవాదులు. అందుకే ఎటు పడితే అటు దూకుతున్నారు. పదవుల కోసం అటూ ఇటూ ఓ కన్నేసి ఉంచుతున్నారు. ఏ పక్క ప్రయోజనం ఉంటే అటు దూకుకున్నారు. అందువల్ల ఈ తీర్మానం ఎంతో న్యాయబద్ధమైనది. దీనికి నా పూర్తి మద్దతు. తెలుపుతున్నాను అన్నది! ఓ నడి వయస్సు పిల్లి.

అధ్యక్షా! గోడ మీది పొలిటిషియన్ అన్న వాక్యమే ఎంతో వినసొంపుగా, వాస్తవానికి చాలా దగ్గరగా ఉంది! ఇంతవరకు మాట్లాడిన మిత్రులు చెప్పినట్లు మనవారు గోడ దూకటానికి గల కారణాలు న్యాయమైనవి. మన మను గడకు ఎంతో అవసరమైనది కూడా. కాని ఈ రాజకీయ నాయకులు కేవలం పదవుల కోసం గోడ మీద నిలబడు తున్నారు. టిక్కెట్లు ఇస్తామంటే ఇటు దూకుతున్నారు. లేదంటే అటు దూకుతున్నారు. ఇట్లా దూకే వారిని గోడ మీద పిల్లులు అంటూ టీవీలలో మనజాతిని అవమానిస్తూ వ్యాఖ్యానాలు చేస్తున్నారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. తీర్మానాన్ని నేను బలపర్చుతున్నాను అన్నది ఓ మచ్చల పిల్లి.

అధ్యక్షా! ఈ రాజకీయనాయకులు పార్టీలు మార్చే వేగం మామూలుగా లేదు! నేను ఒక ఇంట్లో కాలనీలోని ఇంట్లో పిల్లలను కన్నాను! అన్ని ఇండ్లు ఒకేలా ఉండటంతో, ఆ ఇంటి మీద ఉన్న గులాబీ జెండాను గుర్తుగా పెట్టుకుని, పని మీద బయటకెళ్ళి వచ్చి గులాబీ జెండా ఉన్న ఇంట్లోకి వెళ్ళాను. అక్కడ నా పిల్లలు లేరు. కంగారు పడి వెతుకుతుంటే, పక్క ఇంట్లో నుండి నా కూనల అరుపులు గుర్తుపట్టి అటు వెళ్ళి పక్క ఇంట్లోకి ఎందుకొచ్చారు! అప్పుడే కాళ్లు వచ్చాయా అని కూనల మీద కేకలేశాను.

"ఈ మనుషులంతా ఇంతే ! మనం గోడమీద నిలబడి అటూ, ఇటూ చూసి గోడ దూకగానే, వారింట్లో దొంగతనం చేయడానికి వచ్చామని ఊహించుకుని, కొట్టడానికి కట్టె తీసుకుని వస్తారు! కాని అటూ ఇటూ చూసి, తమ స్వార్థం కోసం గోడలు దూకే రాజకీయ నాయకులను మాత్రం ఓట్లేసి గెలిపిస్తారు! ఇదెక్కడి న్యాయం? ఒక నియోజక వర్గంలోని ఇద్దరు నాయకులు, ఆయన పార్టీలోకి ఈయన! ఈయన పార్టీలోకి ఆయనా మారి పోటీ చేస్తున్నారు! మరో నాయకుడు ఆరు సార్లు పార్టీల గోడలు దూకి రికార్డు సృష్టించాడు.



అమ్మ నీవు బయటికెళ్ళినప్పటి నుండి మేము ఇక్కడే ఉన్నాము. పావు గంటలోనే ఇంటి ఓనరు గులాబీ జెండా తీసేసి, కాంగ్రెస్ జెండా పెట్టుకున్నారు. పక్క ఇంటి ఓనరు కూడా రాజకీయ నాయకుడే కదా! ఆయనేమో కాంగ్రెస్ జెండా తీసేసి గులాబీ జెండా పెట్టుకున్నాడు. అందుకే నీవు పొరపడ్డావు. అన్నాయి నా కూనలు! ఇలా నిమిషాల వ్యవధిలోనే పార్టీలు మార్చటం, గోడలు దూకటం రాజకీయ నాయకులకే సాధ్యం! అందుకే తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను అన్నది తల్లిపిల్లి.

అధ్యక్షా! రాజకీయ నాయకులే కాదు! రాజకీయ పార్టీలు కూడా గోడలు దూకటాన్ని ప్రోత్సహిస్తున్నాయి! అభ్యర్థులను ప్రకటించకుండా, ఎదుటి ఎదుటి పార్టీ గోడల మీద ఎవరు కూర్చున్నారో చూసి, వారిని ఇటువైపు దూకమంటూ ప్రోత్సహిస్తున్నాయి. నోటికొచ్చినట్లు తిట్టినవాడు గోడ దూకగానే మర్యాదస్తుడై పోతున్నాడు. టిక్కట్టు కొట్టేస్తు న్నాడు. విలువల్లేని రాజకీయాలు నడుపు తున్న నాయకులను గోడమీద పిల్లులు అని పిలవటం మన జాతికి అవమానం! అందు వల్ల ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను!' అన్నది ఆవేశంగా మరో యువపిల్లి.

అధ్యక్షా,రాజకీయ పార్టీలు ఏ ఏవో పథకాలు ప్రకటించి. ఆ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని ఊదర గొడుతారు. మరోపక్క గోడ దూకి వచ్చే నాయకుల కోసం ఎదురు చూస్తారు. విధానాలు కంటే నాయకులే గెలిపిస్తారని నమ్ముతున్నారన్న మాట. అంటే గెలుపుకోసం, విధానాలు పక్కన పెడుతున్నార న్నమాట! ఇలా నైతిక విలువలు లేని రాజకీయ నాయకుల వల్ల మన జాతికి చెడ్డపేరు వస్తున్నది. అందుకే ఈ తీర్మానాన్ని మనమంతా ఆమోదించాలి. అన్నది. ఓ పెద్ద వయస్సు పిల్లి.

"ఈ మనుషులంతా ఇంతే ! మనం గోడమీద నిలబడి అటూ, ఇటూ చూసి గోడ దూకగానే, వారింట్లో దొంగతనం చేయడానికి వచ్చామని ఊహించుకుని, కొట్టడానికి కట్టె తీసుకుని వస్తారు! కాని అటూ ఇటూ చూసి, తమ స్వార్థం కోసం గోడలు దూకే రాజకీయ నాయకులను మాత్రం ఓట్లేసి గెలిపిస్తారు! ఇదెక్కడి న్యాయం? ఒక నియోజక వర్గంలోని ఇద్దరు నాయకులు, ఆయన పార్టీలోకి ఈయన! ఈయన పార్టీలోకి ఆయనా మారి పోటీ చేస్తున్నారు! మరో నాయకుడు ఆరు సార్లు పార్టీల గోడలు దూకి రికార్డు సృష్టించాడు.

నిన్న ఎదుటి పార్టీలోని నాయకుడు ఈ రోజు గోడ దూకి ఇవతలి పార్టీలోకి రాగానే, ఇవతలి లీడర్లు అవతలికి దూకుతున్నారు! ఈ రాజకీయ నాయకుల స్వార్థానికి, అవకాశవాదానికి అంతులేదు. నీతి నియమాలు లేవు. నైతిక విలువలు లేవు. తామున్న పార్టీ పట్ల, ప్రజల పట్ల విశ్వాసం, విధేయత గాని లేవు. ప్రజల కోసం, నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీ గోడ దూకానని నిస్సిగ్గుగా చెప్పుకునే ఈ రాజకీయ నాయకులతో పిల్లులకు పోలికే లేదు. మనకు ఒక్కసారి పాలుపోసిన యజమాని పట్ల విశ్వాసంగా ఉంటూ ఎంతో సేవచేస్తాము! అందువల్ల "గోడమీద పిల్లి" అనే వాక్యాన్ని మార్చి "గోడ మీద పొలిటిషియన్" అనే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రకటిస్తున్నాను. అని గండుపిల్లి అనగానే పిల్లులన్నీ బల్లలు చరిచాయి.

- ఉషాకిరణ్

హైదరాబాద్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి

రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నిరంతరం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరం మౌలిక సదుపాయాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని గుర్తు చేశారు. ఎప్పటికప్పుడు మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలను అందిపుచ్చుకుని న్యూయార్క్ లాంటి నగరాలతో పోటీ పడుతూ ప్రపంచ పటంలో తనకంటూ గుర్తింపు పొందిందని అన్నారు. ఒక వైపు అభివృద్ధిని, మరో వైపు సంక్షేమాన్ని సమాంతరంగా పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించామని, శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని కితాబునిచ్చారు. హైదరాబాద్ ఎంతో అభివద్ధి చెందిందని నటుడు రజినీకాంత్ లాంటి ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారని గుర్తు చేశారు .కొత్తగా 36 ఫ్లైఓవర్లు నిర్మించడంతో పాటు 39 చెరువులు సుందరీకరించామన్న కేటీఆర్, మిషన్‌భగీరథతో హైదరాబాద్‌లో



తాగునీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. ఐటీ ఉద్యోగులు బీఆర్ఎస్ పాలనల్లో 10 లక్షలకు పెరిగారన్నారు. హైదరాబాద్ నగర ప్రజలు గత ప్రభుత్వాల పనితీరు నగర అభివద్ధితో పోల్చుకొని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వానికి పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో ఏడుగురు ఎంపీలు

- కాంగ్రెస్, బీజేపీల నుంచి ముగ్గురు..
- బీఆర్ఎస్ నుంచి ఒకరు
- అందరూ హేమాహేమీలే
- గెలుపు ఎవరిని వరించేనో?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎన్నికల సమరంలో మొదటి అంకమైన నామినేషన్ల ఘట్టం పూర్తయే సరికి ఏడుగురు ఎంపీలు బరిలో మిగిలారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ముగ్గురు ఎంపీలు, బీజేపి నుంచి ఎన్నికైన నలుగురిలో ముగ్గురు పోటీ చేస్తున్నారు. అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి మాత్రం ఒకరు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇందులో ఎంతమంది గెలిచి తమ ఎంపీ పదవి వదులుకుంటారో డిసెంబర్ 3న తేలి పోనుంది.

కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన ముగ్గురు ఎంపీలు ప్రస్తుతం ముఖ్యమంత్రి పీఠం కోసం పోటీ పడుతున్నవారే. టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోడంగల్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.అనంతరం కాంగ్రెస్‌లో చేరి 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి నుంచి గెలుపొందారు. ప్రస్తుతం. తన సొంత నియోజక వర్గమైన కోడంగల్‌తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీలో ఉన్న కామారెడ్డి నుంచి బరిలో దిగారు. మాజీ పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నుంచి పోటీలో నిలబడ్డారు. 2018 శాసన సభ ఎన్నికల్లో ఆయన హుజూర్ నగర్ నుంచి గెలిచినప్పటికి, 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశం మేరకు నల్గొండ నుంచి పోటీ చేసి గెలుపొందడంతో అసెంబ్లీకి రాజీనామా చేశారు. అదే సంవత్సరం జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి తన సతీమణి పద్మావతి రెడ్డిని హుజూర్‌నగర్ నుంచి బరిలోకి దించగా సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్‌కు చెందిన శానంపూడి సైది రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఇక మరో కాంగ్రెస్ నేత కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుంచి విజయం సాధించారు. ప్రస్తుతం నల్గొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఇక బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సైతం 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓడిపోయారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్ కుమార్‌పై గెలుపొందారు. 2019 ఎంపీ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసిన ధర్మపురి అర్వింద్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితపై విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన జగిత్యాల జిల్లా కోరుట్ల అసెంబ్లీ నుంచి పోటీలో నిలిచారు. మరో బీజేపీ ఎంపీ సోయం బాబురావు 2019 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తాజాగా ఆయన బోథ్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి మెదక్ ఎంపీగా గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రస్తుతం దుబ్బాక అసెంబ్లీ నుంచి పోటీలో నిలబడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఆయనపై ఓ వ్యక్తి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ ఆయన వీల్ చైర్‌లోనే వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నుంచి మొత్తం ఏడుగురు ఎంపీలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. :హెూరా హెూరిగా సాగుతున్న సమరంలో గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, అజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,630	▼	460
22 క్యారెట్లు	55,550	▼	450
కిలో వెండి	76,000	▼	1000



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

హెచ్‌సీయూలో గెలిపించిన విద్యార్థులకు విప్లవ జేజేలు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) 2023-2024 విద్యార్థి సంఘం గుర్తింపు ఎన్నికల్లో మతోన్మాద ఏబీవీపీని మట్టి కరిపించి ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏ, టీఎస్ఎఫ్ కూటమికి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విప్లవ జేజేలు తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నామని తెలిపారు. నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)ని రద్దుచేయాలనీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు నిధులు పెంచాలనీ, ఫెలోషిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ భావాజాలాన్ని విద్యారంగంలో సిలబస్‌ను రూపొందిస్తున్నారని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల పాఠ్యాంశాల తొలగింపు అంశాలపై విద్యార్థులు పోరాడుతున్నారని తెలిపారు. వర్సిటీ ఎన్నికల్లో ఏబీవీపీ, ఎన్ఎస్‌యూఐ అనేక ఆటంకాలు సృష్టించినా నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐతోనే విద్యార్థులున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు అడ్మిషన్ల సందర్భంగా ఫీజుల పెంపునకు వ్యతిరేకంగా నిలబడి నికరంగా పోరాడామని గుర్తు చేశారు. వర్సిటీల్లో వామపక్ష, సామాజిక శక్తులు అవసరాన్ని గుర్తించి విద్యార్థులు అండగా ఉంటున్నారని తెలిపారు. దేశంలో నయా ఉదారవాద, కార్పొరేట్, ఫాసిస్టు శక్తులు అధికారంలో ఉంటే వారికి వ్యతిరేకంగా హెచ్‌సీయూలో విద్యార్థులు ప్రగతిశీల శక్తులకు, ప్రజాస్వామ్య వాదులను గెలిపించడం స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మరోసారి హెచ్‌సీయూలో మతోన్మాదులకు స్థానం లేదని చాటిచెప్పారని తెలిపారు. ఈ విజయం స్ఫూర్తితో కేంద్రం విద్యావ్యతిరేక విధానాలపై పోరాడతామని తెలిపారు.

ఎన్నికల్లో ప్రలోభాలకు కొత్త ఎత్తులు

- సర్వే పేరుతో కాలేజ్ స్టాఫ్‌తో ఓటర్ల వివరాల సేకరణ
- అడ్డుకున్న స్థానికులు

నవతెలంగాణ-బోడుప్పల్

ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు నాయకులు నయా పంథా ఎంచు కున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల సర్వే పేరుతో ఓ కాలేజ్ సిబ్బందిని ఇంటింటికీ తిప్పి ఓటర్ల వివరాలు సేకరించి అదే అదునుగా ఫోన్ నెంబర్లు తీసుకున్నారు. దాంతో నేరుగా ఓటర్లకు డబ్బులు పంచే కార్యక్రమానికి తెరదీసినట్టు సమాచారం.

శనివారం హైదరాబాద్ బోడుప్పల్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని ద్వారకానగర్‌లో ఓ కళాశాలకు సంబంధించిన ఐడీ కార్డులను మెడలో వేసుకుని కొందరు ఎన్నికల సర్వే పేరిట ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు సేకరించారు. వారిని కాలనీవాసులు అడ్డుకుని "మీరెవరు మా వివరాలు తెలుసుకోవడానికి" అంటూ ఎదురు తిరగడంతో సమాధానం చెప్పలేకపోయారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎంతో సిబ్బంది ప్రలోభాలకు పాల్పడుతున్నట్టు సమాచారం.

మంత్రి మల్లారెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి..

ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచెయ్యొద్దన్న ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించిన మంత్రి మల్లారెడ్డిని పోటీకి అనర్హుడిగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మెన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్లారెడ్డి కాలేజ్ సిబ్బంది, విద్యార్థులతో ఎన్నికల ప్రచారం చేయించడమే కాకుండా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అఫిడవిట్లపై ఐటీ నిఘా

ఆస్తులు, ఆదాయం, అప్పుల చిట్టాల విశ్లేషణ

- గత ఎన్నికల అఫిడవిట్లు.. ప్రస్తుత పత్రాల పరిశీలన
- ఐదేండ్లల్లో సమకూరిన ఆస్తుల మూలాలపై ఆరా
- 24 గంటలు అదే పనిలో ఐటీ నిపుణులు
- ప్రతి నియోజకవర్గంలోనూ 8 మంది వరకు నియామకం
- ఎన్నికల ఖర్చులు, కేసులు, ఆస్తులపై డేగకన్ను
- మొదటిసారి ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ల ఏర్పాటు



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో ఆర్థిక అవకతవకలను నివారించడం, ఉల్లంఘనలపై విచారించడం కోసం ఎన్నికల కమిషన్ కొత్త వ్యవస్థను రంగంలోకి దించింది. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్లలో పేర్కొన్న ఆదాయం, ఆస్తులు, అప్పులపై నిఘా పెట్టింది. తొలిసారిగా ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్లను ఏర్పాటు చేసింది. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుంచే వారు పేర్కొన్న ఆస్తులు, ఆదాయం, అప్పులతో పాటు కేసులు, వారు పెట్టే ఖర్చుల లెక్కల్ని తేల్చేందుకు ఐటీ నిపుణుల్ని రంగంలోకి దించింది. ప్రతి నియోజకవర్గంలో ఏడెనిమిది మంది వరకు ఐటీ అధికారులతో యూనిట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రంగంలోకి దిగిన ఐటీ నిపుణులు.. అభ్యర్థుల అఫిడవిట్లను పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు.

ప్రతి నియోజకవర్గంలో ఐటీ యూనిట్లు

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాల్లో నూ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్లను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆదాయ పన్నుల శాఖ పరిధిలో 150 మంది గ్రూప్-1 అధికారులతోపాటు ఇతర దర్యాప్తు సంస్థల నుంచి మరో 100 మందిని డిప్యూటేషన్‌పై నియమించినట్టు ఐటీ ఉన్నతాధికారులు ప్రకటించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 9 మంది వరకు అధికారుల్ని నియమించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ ఇంటెలిజెన్స్ యూనిట్లు రంగంలోకి దిగాయి. నామినేషన్ల గడువు పూర్తవ్వడంతో ఆయా నియోజకవర్గాల్లో లెక్కలు తేల్చే పనిలో ఉన్నాయి. ఎన్నికలు ముగిసే వరకు ఈ యూనిట్లు 24 గంటలపాటు ఇదే పనిలో ఉండనున్నాయి.

గడిచిన ఐదేండ్ల కాలంలో అభ్యర్థులకు ఆస్తులు ఎలా వచ్చాయి..? అనే కోణంలో ఆరా తీయడమే కాకుండా వాటి మూలాలను నిగ్గుతేల్చనున్నారు. కొత్తగా సమకూర్చుకున్న చర, స్థిర ఆస్తుల వివరాలను గతంలో సమర్పించిన ఐటీ రిటన్స్‌లో పేర్కొన్నదీ లేనిది కూడా ఐటీ యూనిట్లు విశ్లేషించనున్నాయి. ఆర్థిక వివరాల్లో తేడాలేమైనా కనిపిస్తే వెంటనే అభ్యర్థులకు ఐటీ శాఖ బృందాలు నోటీసులు జారీ చేస్తాయి. అభ్యర్థుల పాన్ ఆధారంగా వారివి, కుటుంబ సభ్యుల లావాదేవీలను ఎప్పటికప్పుడూ పరిశీలిస్తారు. జాతీయ స్థాయిలో రిజర్వు బ్యాంకుతోపాటు రాష్ట్ర స్థాయిలో బ్యాంకర్ల సహకారం తీసుకునేలా ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసింది. ఐదేండ్ల కాలంలో ఐటీ రిటన్స్‌లో పేర్కొన్న ఆస్తుల లెక్కల వివరాల్ని పోల్చి వాటికి సంబంధించిన పూర్తి ఆధారాల్ని కూడా సేకరిస్తారు.

ఆర్థిక అవకతవకలపై నిఘా

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఆర్థిక అవకతవకలకు పాల్పడనున్నారు.

ఈసారి కట్టడితో అభ్యర్థుల్లో ఆందోళన

ఎన్నికల కమిషన్ గట్టి నిఘా ఏర్పాటు చేయడంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. నగదు, వస్తు రూపాన పంపకాలు చేయాలంటే జంకుతున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ మూడు జిల్లాల్లో 11 అసెంబ్లీ నియోజక వర్గాలు న్నాయి. వీటిల్లో ఉద్దండులైన నాయకులు పోటీ చేస్తున్నారు. గజ్వేల్ నుంచి సీఎం కె.చంద్రశేఖర్ రావుతో పాటు బీజేపీ నేత ఈటల రాజేందర్ పోటీ చేస్తున్నారు. వీరు ఇప్పటికే సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తులు, ఆదాయం, అప్పులు, కేసుల వివరాల్ని పేర్కొన్నారు. వాటిల్లో సొంత కారు లేదని ఇద్దరూ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా, మంత్రులుగా పనిచేసిన వీరికి సొంత కార్లు లేకపోవడం ఏమిటనేది కూడా పరిశీలిస్తున్నారు. సీఎం కేసీఆర్ రూ.35.54 కోట్ల డిపాజిట్లు, రూ.23.50 కోట్ల చరాస్తులున్నట్టు పేర్కొన్నారు. ఈటల రాజేందర్ బ్యాంకు ఖాతాల్లో రూ.16.74 లక్షలు, భార్య పేరిట రూ.28.48 కోట్లు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట వివిధ రూపాల్లో రూ.3.48 కోట్లు, జమున పేరిట రూ.15 కోట్లు ఉన్నట్టు చూపారు. స్థిరాస్తుల విలువ రూ.12.50 కోట్లు, చరాస్తుల విలువ రూ.16.74 లక్షలుగా చూపారు. వీరితో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల అఫిడవిట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

గత ఎన్నికలతో పోల్చితే ఈసారి అభ్యర్థులు భారీఎత్తున ఖర్చు చేయనున్నట్టు ఐటీ అధికారులు అంచనా వేశారు. వివిధ రూపాల్లో పెట్టే ఖర్చుల్ని లెక్కగడుతున్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలకు వస్తున్న జనం, వారికి సగటున పెడుతున్న ఖర్చుల్ని లెక్కగడుతున్నారు. సోషల్ మీడియా, పత్రికలు, టీవీల్లో అనుకూల వార్తలు, భోజనాలు, ట్రాన్స్‌పోర్ట్, పోస్టర్లు, బ్రోచర్లు, టీషర్ట్స్, చీరలు, జెండాలు, ఫ్లెక్సీలు, ప్రచార వాహనాలు ఇలా ప్రతిదీ లెక్కించి రాస్తున్నారు. నగదు పంపిణీతోపాటు ఆన్‌లైన్ పద్ధతిలో చేరవేసే మార్గాల్ని కూడా కట్టడి చేసేలా ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక పోలీస్, ఇతర అధికార బృందాల్ని నియమించి గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. అభ్యర్థులు పెట్టే ఖర్చులతో పాటు వారు పేర్కొన్న కేసుల వివరాలపై కూడా పోలీస్, దర్యాప్తు సంస్థలకు చెందిన బృందాలు ఆరా తీస్తున్నాయి.

26, 27 తేదీల్లో మోడీ పర్యటించే అవకాశం

కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

- బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నేత ప్రేమ్‌సింగ్ రాథోడ్, పలువురు నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 26,27 తేదీల్లో ప్రధాని మోడీ మరోసారి పర్యటించే అవకాశముందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నేత ప్రేమ్‌సింగ్ రాథోడ్, నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల ముందు సీట్ల కోసం చేరటం సహజ ప్రక్రియ అనీ, ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాత్రం ఏమీ ఆశించకుండా తమ పార్టీలో చేరారని తెలిపారు. తిరిగి ఆయన తన ఇంటికి చేరుకోవడం మంచి పరిణామ మన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ తరపున 111 మంది, జనసేన నుంచి 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. దీపావళి తర్వాత ప్రచారాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. జాతీయ నేతలు, మంత్రులు, సీఎంలు అమిత్ షా, యోగి, రాజ్‌నాథ్ సింగ్, హిమాంత బిశ్వ శర్మ, ఏక్‌నాథ్ షిండే, పలువురు వస్తారన్నారు. బీజేపీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయన్నారు. మజ్లిస్, బీజేపీ ఒక్కటే అని జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలేనని విమర్శించారు.

కర్నాటక ప్రజల నెత్తిన కాంగ్రెస్ భస్మాసుర అస్త్రంగా మారిందనీ, ఆ రాష్ట్రంలో ఐదేండ్లలో జరగాల్సిన నష్టం ఐదు నెలల్లో జరిగిందని చెప్పారు. పదేండ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి మరింత తీవ్రం అవుతుందన్నారు. సీఎం కేసీఆర్ రెండుచోట్ల, మంత్రి కేటీఆర్ సిరిసిల్లలో ఓడిపోవడం ఖాయమని చెప్పారు. కేసీఆర్ కుటుంబం అక్రమంగా సంపాదించిన ప్రతి రూపాయిని కక్కిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 3వ తేదీతో రాష్ట్రంలో కమ్ముకున్న 'కారు'(బీఆర్ఎస్) చీకటిని, అధికారంలోకి వస్తామనుకుంటున్న 'మసక'(కాంగ్రెస్) చీకటిని పారదోలాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లోకి తుల ఉమ..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రధాన అనుచరురాలు తుల ఉమ బీఆర్ఎస్‌లో చేరనున్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆదివారం ఆమె గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు. బీజేపీ నుంచి వేములవాడ టిక్కెట్‌ను ఆశించిన ఉమకు... ఆ పార్టీ హ్యాండిచ్చింది. దీంతో తీవ్ర ఆవేదనను వ్యక్తం చేసిన ఆమె బీజేపీని వీడాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి సిరిసిల్లలోని బీఆర్ఎస్ కార్యాల యంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఉమతో చర్చలు జరిపారు. మరోవైపు మంత్రి కేటీఆర్...ఆమెతో ఫోన్లో మాట్లాడారు. దీంతో ఆమె బీఆర్ఎస్‌లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రజలకు సీఎం దీపావళి శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దీపావళి పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి విశేషమైన ప్రాశస్త్యమున్నదని సీఎం అన్నారు. దీపాల వెలుగులు మనిషిలోని అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయని సీఎం పేర్కొన్నారు. లక్ష్మీదేవి కృపాకటాక్షాలు తెలంగాణ ప్రజలపై ఉండాలనీ, ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పటాకులు కాలుస్తూ దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

సినీ నటుడు చంద్రమోహన్ మృతికి సీఎం కేసీఆర్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ సినీ నటుడు, తెలుగు వెండి తెర తొలితరం కథా నాయకుడు చంద్రమోహన్ మృతి పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శనివారం సంతాపం తెలిపారు. విభిన్నమైన పాత్రలతో, విలక్షణమైన నటనతో, దశాబ్దాలుగా కోట్లాదిమంది ప్రేక్షకులను అలరించిన ఆయన మరణం, తెలుగు చిత్ర సీమకు తీరనిలోటని ఆయన విచారం వ్యక్తం చేశారు. చంద్ర మోహన్ స్ఫూర్తితో ఎందరో నటీ నటులు ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. కళామతల్లి ముద్దుబిడ్డగా తెలుగుతో పాటు పలు భాషల్లో లక్షలాది మంది అభిమానాన్ని చంద్రమోహన్ సొంతం చేసుకున్నారని సీఎం తెలి పారు. వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఆ సీట్లల్లో టఫ్ ఫైట్

హేమాహేమీల బరి..

- అసెంబ్లీ ఎన్నికలపై గురి
- జనం చూపంతా అటువైపే
- సత్తా చాటేయత్నంలో బడానేతలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎన్నికలు..ప్రజాస్వామ్యానికి ప్రతీక. రాజ్యాంగం కల్పించిన హక్కు. జనం పిడికిలి బిగించడానికి ఉన్న అవకాశం. గొంతు పెకిలించే రణనినాదం. ప్రజలు స్వేచ్ఛగా తమ పాలకులను ఎన్నుకునే అపురూపమైన విధానం. దేశంలో ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అందులో తెలంగాణ ఎన్నికలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయి. ఖరీదైన ఎన్నికలంటూ భారీగా ప్రాపగండా జరుగుతున్న వేళ ఉద్దండులైన నేతలు బరిలో దిగారు. దీంతో ఆసక్తినిరేపుతున్నాయి. భారీ కప్పదాట్ల మధ్య అసెంబ్లీ ఎన్నికలకు మరో 19 రోజుల సమయమే మిగిలింది. ఈనెల 30న పోలింగ్ నేపథ్యంలో ప్రచారం ఊపందుకున్నది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను సుమారు 20 నుంచి 25 స్థానాల్లో గట్టి పోటీ నెలకొంది. ప్రధాన నేతలంతా తలపడుతుండటంతో బరి రంజుగా మారింది. సహజంగానే ఇప్పుడు కామారెడ్డిపై అందరిచూపు ఉంది. అక్కడ సీఎం కేసీఆర్, ప్రతిపక్ష నేత రేవంత్‌రెడ్డి పరస్పరం సవాల్‌చేసుకుంటున్నారు. ఆతర్వాత గజ్వేల్‌లోనూ ఎన్నికపై జోరు చర్చ జరుగుతున్నది. ఇక్కడ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి ఈటల రాజేందర్ రంగంలో ఉన్నారు. ఇకపోతే పాలేరులో ఉద్ధండులు పోటీ చేస్తున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి బరిలో నిలిచారు. సిరిసిల్లలో మంత్రి కేటీఆర్, సిద్ధిపేటలో హరీశ్‌రావు తమ ప్రత్యర్థులతో తలపడుతున్నారు. మధిరలో కాంగ్రెస్ నుంచి భట్టివిక్రమార్క, సీపీఐ(ఎం) నుంచి పాలడుగు భాస్కర్, ఖమ్మంలో మంత్రి అజయ్‌కుమార్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పోటీలో ఉన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌కుమార్ పోటీ చేస్తున్నారు. హుజురాబాద్, కోడంగల్, హుజూర్ నగర్, కొల్లాపూర్, పాలకుర్తి, కోరుట్ల, ములుగు, సంగారెడ్డి, మల్కాజ్‌గిరి, మేడ్చల్, దుబ్బాక, మహేశ్వరం, మిర్యాలగూడ, నల్లగొండ, మునుగోడు, కొత్తగూడెం తదితర నియోజకవర్గాల్లో పోటీ రసవత్తరంగానే సాగుతున్నది. ఆయా స్థానాల్లో పోటీచేస్తున్నవారంతా తమ సత్తా నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న బడానేతలే. తమకు తాము గెలవడంతోపాటు ఇతరులను విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత ఉన్నవారు. వీరిలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూలకంటి రంగారెడ్డి, మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మల్లారెడ్డి తోపాటు సిట్టింగ్ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, సీతక్క పోటీచేస్తున్న ప్రముఖుల్లో ఉన్నారు. ప్రజలందరి చూపు ఆయా నియోజకవర్గాలపైనే ఉంది. పోలింగ్ దగ్గరపడుతున్నకొద్దీ చెమడొస్తున్నారు. సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల్లోకి దూసుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎలా వీలైతే అలా జనం దగ్గరకు వెళ్లి ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు రకరకాల రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఏకంగా ఏడుగురు ఎంపీలు పోటీచేస్తుండటం గమనార్హం.

ఆరు గ్యారంటీలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

- ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. వాటిని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎల్బీ నగర్ ఇంచార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, వంజీర్‌గౌడ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్తులపై బీఆర్ఎస్‌పై ఎలా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భవనాలపై బీఆర్ఎస్ వాల్ పోస్టర్లపై వేస్తున్నారని తెలిపారు. తమ కార్యకర్తలు ప్రచారం చేయకుండా స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బెదిరిస్తున్నారని తెలిపారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తలకాయ లేని మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. యాదవ కులస్తులు బర్లు కాచుకుంటూ బతుకుతున్నారు కానీ మంత్రి కుమారులు మాత్రం రాజకీయాలు చేసుకోవాలా? వ్యాపారాలు చేసుకోవాలా? అని ప్రశ్నించారు. బాధ్యత మరచి మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతి గ్రామంలో గౌడ కులస్తులకు ఈత, తాటి వనాల పెంపకం కోసం ఐదు ఎకరాల భూమి 90 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. జనగామా జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లా గా మార్పు చేస్తామని హామీ ఇచ్చారు.

కర్నాటకతో నీటి వాటా గురించి కొట్లాడతారా..

సాఫ్ట్‌వేర్ కంపెనీలు తరలిపోయే ప్రమాదం

- తండాలను గ్రామపంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్ : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- గిరిజన పక్షపాతి కేసీఆర్ : మంత్రి సత్యవతి రాథోడ్
- రాష్ట్రస్థాయి గిరిజనుల, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- శామీర్‌పేట

'కాంగ్రెస్ గెలిస్తే కర్ణాటకతో నీటి వాటా గురించి కొట్లాడుతారా.. తెలంగాణ నీటి వాటా దక్కాలంటే కేసీఆర్‌తోనే సాధ్యం. కాంగ్రెస్ గెలిస్తే సాఫ్ట్‌వేర్ కంపెనీలు కర్ణాటకకు తరలిపోతాయి. గిరిజనుల సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తి సీఎం కేసీఆర్' అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పుష్ప కన్వెన్షన్‌లో శనివారం మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి గిరిజనులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు ముందు.. ఇప్పుడు ఉన్న పరిస్థితిపై గుండెలమీద చేయి వేసుకుని ఆలోచించాలని కోరారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దన్నారు. పోడు భూములకు పట్టాలు, రైతుబంధు, రైతుబీమా ఇచ్చి గౌరవించుకున్నామని చెప్పారు. విదేశీ విద్య కోసం విద్యార్థులకు రూ.20 లక్షలు ఇస్తున్నామని, సేవాలాల్ మహరాజ్, కొమురం భీం జయంతి మహోత్సవాలను అధికారికంగా జరిపింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. హైదరాబాద్ నగరంలో ఎకరం స్థలంలో గోండులకు గోండు భవన్, బంజారాలకు బంజారా భవన్ ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే విద్యా ఉద్యోగాలకు 10శాతం రిజర్వేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్‌లో గిరిజనులకు గిరిజన బంధు కూడా కేసీఆర్ ఇస్తారని, మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం వచ్చాక మిగిలిన పోడు భూములకు కూడా పట్టాలిచ్చుకుందామన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. తాము అనుభవిస్తున్న రాజకీయ పదవులు కేసీఆర్ దయ, ప్రేమ అన్నారు. గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక జనాభా ప్రాతిపదికన గిరిజనుల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, ప్రొ.సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే సత్తన్న, రాష్ట్ర గిరిజన నాయకులు రామచంద్రు నాయక్, సూరయ్య, కృష్ణప్రసాద్, తెలంగాణ ఉద్యమకారులు సంజీవ్ నాయక్, మున్సిపల్ చైర్మెన్లు, మేయర్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు బీఆర్ఎస్ ఇచ్చిన హామీల సంగతేంటి?

- ఐదు గ్యారంటీలపై రాజకీయ పార్టీలు స్పష్టతివ్వాలి
- అప్పుడే ఓట్లడగాలి : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలు కల్లుగీత కార్మికులకు ఐదు హామీలు వివిధ సందర్భాల్లో ఇచ్చారనీ, వాటిని ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో నిలదీశారు. సీఎం కేసీఆర్, ఆర్థిక మంత్రి హరీష్ రావు, ఐటి శాఖ మంత్రి కేటీఆర్, ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ వివిధ సందర్భాల్లో ఆయా సభల్లో గీత కార్మికులకు ఐదు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వాటిలో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు తీసుకుంటామనీ, సేఫ్టీ మోకులు ఇస్తామన్నారని తెలిపారు. గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామంటూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

గీతన్న బీమా, కులవృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామన్నారని గుర్తు చేశారు. బడ్జెట్లో రూ.100 కోట్లు కేటాయించి ఖర్చు చేస్తామన్నారనీ, ఇందులో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లు గీత కార్మికులు బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాల్నో చెప్పాలని ప్రశ్నించారు. ఐదు గ్యారంటీలు అమలు చేస్తామని ఇతర రాజకీయ పార్టీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

కల్తీ విత్తనాలు అమ్మిన దుకాణంపై చర్యలు తీసుకోవాలి

ప్రధాన రహదారిపై రైతుల ధర్నా

నవతెలంగాణ-కోదాడరూరల్

కల్తీ విత్తనాల వల్ల పంట దిగుబడి రావడం లేదని, వాటిని అమ్మే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని సూర్యాపేట - కోదాడ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. కూచిపూడితండా, మేళ్లచెర్వు మండలం యతిరాజు పురంతండా, చిలుకూరు మండలానికి చెందిన శీత్లాతండా, దూదియాతండాకు చెందిన తాము ఖరీఫ్ సీజన్‌లో చింట్లు, కావేరి కంపెనీకి సంబంధిం చిన వరి విత్తనాలను పట్టణంలోని చంద్రకళ ఫర్టిలైజర్ దుకాణంలో కొనుగోలు చేశామన్నారు. పంట సాగు చేసిన తర్వాత పైరు కొంతమేరకే ఈ నిందని(గింజ పోయడం) తెలిపారు. దీంతో తాము మోసపోయామని తెలుసుకుని సదరు దుకాణ యజమానిని ప్రశ్నించగా త్వరలో



సమస్యను పరిష్క రిస్తామని హామీ ఇవ్వడంతో ఇన్ని రోజులు ఎదురు చూశామని చెప్పారు. ఎకరాకు రూ.20 వేల మేర నష్టపోయామన్నారు. శనివారం దుకాణం వద్దకు వచ్చి పంట నష్టపరిహారం చెల్లించాలని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆందోళన చేయాల్సి వచ్చిందని తెలిపారు. వరి కంకులు పట్టుకుని న్యాయం చేయాలని నినాదాలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని దుకాణదారుడి తో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు.

కారెక్కుతున్న కాంగ్రెస్ నేతలు

- టిక్కెట్ దక్కకపోవడంతో ఫిరాయింపులు
- పదవులు, రూ.కోట్లకు అమ్ముడుపోతున్న వైనం!
- ఆపరేషన్ చేపట్టిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

టిక్కెట్ దక్కని కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరిగా కారెక్కుతున్నారు. సుదీర్ఘకాలంగా ఒకే పార్టీలో ఉన్న నాయకులు సైతం ఆ పార్టీని వీడుతున్నారు. ఆయా నేతల పార్టీ ఫిరాయింపు బాధ్యతను చేపట్టిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆపరేషన్‌ను సక్సెస్ ఫుల్‌గా నిర్వహిస్తున్నారు. పదవులు, రూ.కోట్ల ఆఫర్ ప్రకటిస్తుండటం, కేటీఆర్ నేరుగా వారితో మాట్లాడుతుండటం.. కోరిన కోర్కెలకు సుముఖత వ్యక్తం చేస్తుండటంతో హస్తానికి హ్యాండ్ ఇచ్చి కారు ఎక్కుతున్నారనే చర్చ సాగుతోంది.

ఆపరేషన్ సక్సెస్..

కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల బీఆర్ఎస్ బాధ్యతలు చూస్తున్న రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇతర సెగ్మెంట్లలోనూ తనదైన రీతిలో చక్రం తిప్పుతున్నారు. కాంగ్రెస్ అసమ్మతి నేతలను కారు ఎక్కించటంలో తనదైన చతురత ప్రదర్శిస్తున్నారు. ఎంపీ వద్దిరాజు ఆపరేషన్ సక్సెస్ కావడంతో సీఎం కేసీఆర్ జిల్లా నేతల కృషిని అభినందించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రవిచంద్రకు ఆ పార్టీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయి. దానిని ఉపయోగించుకొని మాజీ మంత్రి, టీపీసీసీ ముఖ్య నేత సంభాని చంద్రశేఖర్ సహా ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు నాయకులను కారెక్కించటంలో వద్దిరాజు నేర్పరితనం ప్రదర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య, కొత్తగూడెం, సత్తుపల్లి, వైరా, ఇల్లందు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు ఎడవల్లి కృష్ణ, కోటూరి మానవతారాయ్, డాక్టర్ రాంచందర్ నాయక్, మడత వెంకట్ గౌడ్‌కు కేసీఆర్ ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి శుక్రవారం తీసుకున్నారు. అంతకుముందు వీరందరినీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగతిభవన్‌కు పిలిపించుకున్నారు. పార్టీలోకి ఆహ్వానిస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు. ఇది జరిగి 24 గంటలు కూడా కాకముందే మరికొందరు కాంగ్రెస్ నేతలు కారెక్కారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రధాన అనుచరురాలు.. ములకలపల్లి జెడ్పీటీసీ సున్నం నాగమణి, పొంగులేటి ముఖ్య అనుచరుడు కొండూరి సుధాకర్ శనివారం ప్రగతిభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.

స్వప్రయోజనాలతోనే...!

స్వప్రయోజనాలతోనే నేతలు పార్టీ వీడుతున్నట్టు సోషల్ మీడియాలో పోస్టులు వెలుబడుతున్నాయి. రూ. కోట్లు, పదవులు ఆశచూపడంతోనే పార్టీ మారారనే చర్చ సాగుతోంది. కొండూరు సుధాకర్ ఉద్యోగ విరమణకు ఏడాది సమయం ఉండగా రిజైన్ చేశారు. తిరిగి ఆయన్ను విధుల్లోకి తీసుకోవడంతో పాటు ఎక్స్‌టెన్షన్ చేస్తామనే హామీ మేరకు పార్టీ వీడినట్టు ప్రచారం సాగుతోంది. దీన్ని ఆయన భార్య కొండూరు రత్నకుమారి ఖండించారు. సత్తుపల్లి నుంచి టికెట్టు పొందిన మట్టా రాగమయి ఎలా గెలుస్తుందో చూస్తామని హెచ్చరించారు. మిగతా నేతలు కూడా ఇదే పంతంతో ఉన్నారు.

టిక్కెట్లు రాకపోవడంతోనే..!

నియోజకవర్గ సర్వ తోముఖాభి, వృద్ధి కోసమే పార్టీ మారినట్టు చెబుతున్నా వ్యక్తిగత ప్రయో జనాల కోసమే నేతలు ఫిరాయింపులకు పాల్పడుతున్నట్టు చర్చ సాగుతోంది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క.. సున్నం నాగమణికి అశ్వారావుపేట కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకుని, సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండూరి సుధాకర్ పేరును పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏఐసీసీ పరిశీలన దాకా తీసుకెళ్లారు. కానీ ఈ ఇద్దరు నేతలు తమ అనుచరులకు టిక్కెట్ ఇప్పించు కోలేకపోయారు. నేతలు తమను వాడుకుని వదిలేశారని ఆరోపిస్తూ.. ఈ ఇద్దరు బీఆర్ఎస్‌లో చేరారు. అధికారంలో ఉన్నా లేకున్నా సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ కోసం పాటు పడుతున్న తమను పార్టీ నిర్లక్ష్యం చేయడంపై సంభాని చంద్రశేఖర్, ఎడవల్లి కృష్ణ, మానవతారాయ్ నిరాశకు లోనయ్యారు.

పార్టీ అంతర్గత సర్వేలో సంబంధిత నేతలు వెనుక పడినట్టు కాంగ్రెస్ నేతలు చెబు తున్నారు. ఈ సర్వేలో వెనుకబడినా తమ వర్గం నాయకులు ఒకరిద్దరికి టిక్కెట్లు ఇప్పించిన భట్టి, పొంగులేటి తమను మాత్రం నిర్లక్ష్యం చేశారని ఫిరాయింపు నేతలు ఆరోపిస్తున్నారు. తోడళ్లులైన కొత్త గూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వర్లు, ఎడవల్లి కృష్ణ మధ్య సత్సంబంధాలు లేనప్పటికీ వారిద్దర్నీ ఒక తాటి మీదకు తేవడంలో ఎంపీ వద్దిరాజు సక్సెస్ అయ్యారనే చెప్పాలి. మొదట్లో పొంగులేటి పోటీ చేస్తారని భావించిన కొత్తగూడెం స్థానాన్ని సీపీఐకి కేటాయించడంతో ఎడవల్లి ఆశలు నీరుగారడంతోనే పార్టీ వీడారనే చర్చ సాగుతోంది.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

- కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి : పార్టీ శ్రేణులకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశ వ్యాప్తంగా లౌకిక, ప్రజాతంత్ర, ప్రగతిశీల శక్తులతో కలిసి పని చేయాలని సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకున్నామని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో విజయసారథి అధ్యక్షతన సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సీపీఐ నాయకులు, శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు సమన్వయ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కమిటీకి సమన్వయకర్తలుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, ఈటి నర్సింహాలు వ్యవహరిస్తారని వివరించారు. కొత్తగూడెంలో తమ పార్టీ అభ్యర్థి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ మద్దతు కోరిన కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల

ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తె, కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల శనివారం మఖ్దూంభవన్‌కు వచ్చి తన గెలుపు కోసం సహకరించాలని సీపీఐ నాయకులను కోరారు.

కాంగ్రెస్, సీపీఐ పొత్తు కొనసాగిస్తున్న సందర్భంలో సీపీఐ జాతీయ కార్యదర్శులు నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిలను కలిసి మద్దతు కోరారు. దీనికి వారు స్పందిస్తూ వెన్నెల గెలుపు కోసం సీపీఐ నాయకులు, శ్రేణులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

చంద్రమోహన్‌కు ఎఫ్‌డీసీ చైర్మెన్ నివాళి

నవతెలంగాణ-హైదరాబాద్

సినీనటుడు చంద్రమోహన్ భౌతికకాయానికి తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర, టీవీ, థియేటర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుర్మాచలం నివాళులు అర్పించారు. శనివారం హైదరాబాద్ ఫిలింనగర్‌లోని అనిల్ కుర్మాచలం దివంగత చంద్రమోహన్ నివాసానికి వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చంద్రమోహన్ తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోగా, కమెడీయన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దాదాపు 900లకు పైగా చిత్రాల్లో నటించి, మెప్పించి తన నటనకుగానూ ఫిలింఫేర్, నంది అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు. చంద్రమోహన్ మరణం తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

పలువురి సంతాపం

సీనియర్ సినీనటులు చంద్ర మోహన్ మృతికి పలువురు సినీతారలు, రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. వారిలో నందమూరి బాలకృష్ణ, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ధరణి తప్పుల తడక : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ మానస పుత్రిక ధరణి తప్పుల తడకని ఆయన ఎన్నికల అఫిడవిట్ చూస్తేనే అర్థమవుతున్నదని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సీఎం కేసీఆర్‌కు గుంట భూమి ఎక్కువొచ్చిందంటే ఇక సామాన్యుల సంగతేంటని ప్రశ్నించారు. ఉన్నోళ్లకు లేనట్టుగా, లేనోళ్లకు ఉన్నట్టుగా సర్వే నెంబర్లను మార్చి చూపించే మాయాజాలమే ధరణి అని విమర్శించారు. తహశీల్దార్ దగ్గర నుంచి కోర్టుల దాకా ధరణి బాధలేనని పేర్కొన్నారు.

ధరణి తిప్పలు తప్పాలంటే దొర నియంత పాలనను బొంద పెట్టుడు ఒక్కటే మార్గమని ఆమె తెలిపారు.





అంతుచిక్కని 'సోర్స్ కోడ్' రహస్యాలు !

బహిర్గతం చేయాల్సిన అవసరం లేదంటున్న ఈసీ

- ఈవీఎంల పనితీరుపై పెరుగుతున్న అనుమానాలు
- పారదర్శకత, విశ్వసనీయత ఉండాలంటున్న నిపుణులు

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) సోర్స్ కోడ్‌ను స్వతంత్ర సంస్థ చేత తనిఖీ చేయించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సెప్టెంబరులో తోసిపుచ్చింది. ఎన్నికల కమిషన్ తన కర్తవ్యాన్ని నిర్వర్తించడం లేదని భావించడానికి ఎలాంటి ఆధారాలు లేవని తీర్పు సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అయితే ఈ తీర్పును మరింత లోతుగా అధ్యయనం చేసేందుకు, వాస్తవాలు తెలుసుకునేందుకు 'ది వైర్' పోర్టల్ ప్రయత్నించింది. అందుబాటులో ఉన్న అనేక పత్రాలతో పాటు ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించే హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ఈవీఎంల సోర్స్ కోడ్ వంటి సాధనాలపై విశ్లేషణ జరిపింది. ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి.


సాంకేతిక కమిటీ సూచించినా

2010వ సంవత్సరం వరకూ ఈసీ కానీ, సాంకేతిక కమిటీ కానీ, ఉత్పత్తిదారులు కానీ, థర్డ్ పార్టీ కానీ ఈవీఎంలో అమర్చిన చిప్ నుండి సోర్స్ కోడ్‌ను పొందలేకపోయాయి. దీనిపై 2021 నవంబరులో ఈసీ వివరణ ఇచ్చింది. ముందుగానే లోడ్ చేసిన చిప్స్‌ను దిగుమతి చేసుకుంటున్నామని, హార్డ్‌వేర్‌ను కదిలిస్తే చిప్ పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని తెలిపింది.

కాగా సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేయాలని 1990లో సాంకేతిక కమిటీ సూచించింది. 2006లో కూడా దానిని పునరుద్ఘాటించింది. సోర్స్ కోడ్ రహస్యాన్ని బట్టబయలు చేయాలని ఈ కమిటీ పదే పదే కోరుతూ వచ్చింది.

అంతా ప్రభుత్వ కనుసన్నల్లోనే

ఈవీఎంల తయారీ మొదలుకొని వాటిలో అమర్చే సాఫ్ట్‌వేర్ వరకూ ఎన్నికల యంత్రాంగం యావత్తూ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ నియంత్రణలో ఉంటుంది. సాఫ్ట్‌వేర్‌ను మదింపు చేసేందుకు ఏర్పాటు చేసే కమిటీ, ఆ సాఫ్ట్‌వేర్‌ను ఆడిట్ చేసే థర్డ్ పార్టీ కేంద్రం, ఈసీ కనుసన్నల్లోనే వనిచేస్తాయి. ఎన్నికలకు ముందు చేపట్టే భద్రతా చర్యల్లో కూడా డొల్లతనం కన్పిస్తోంది. ఈవీఎంలను భద్రపరిచే ప్రదేశంలో వాటికి సీలు వేసే ముందు తనిఖీ చేయాల్సి ఉంటుంది. నియోజ కవర్గాలకు పంపే ఈవీఎంలను కూడా రాండమ్ పద్ధతిలో పరిశీలించాలి. అయితే ఈ పనులు జరిగే సమయంలో ఎన్నికల కమిషన్ అధికారులెవ్వరూ హాజరు కారు. ఈవీఎంల తయారీదారుల తరపున అధికారులు మాత్రం వస్తారు. సంబంధిత జిల్లా కలెక్టర్ కూడా హాజరవుతారు. రాష్ట్రాలకు కేటాయించే ఈవీఎంలపై ఎన్నికల కమిషన్ ఏమీ చెప్పదు. ఆ పనిని పీఎస్‌యూలకు అప్పగించి చేతులు దులుపుకుంటుంది. అయితే యంత్రాలు ఎక్కడ ఉన్నదీ మాత్రం ఎన్నికల కమిషన్ ట్రాక్ చేస్తుంది.



సోర్స్ కోడ్ అంటే...

సూచనలు చేస్తూ ప్రోగ్రామర్లు రాసేదే సోర్స్ కోడ్. ఈ కోడ్ సాఫ్ట్‌వేర్‌కు, ప్రోగ్రామ్‌కు పునాది వంటిది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈవీఎం చేసే ప్రతి పనికీ సోర్స్ కోడే మూలం. ఎలా పనిచేయాలో ఈవీఎంకు ఈ కోడ్ సూచనలు చేస్తుంది. ఈవీఎంకు మెదడు వంటి సోర్స్ కోడ్‌ను మార్చేస్తే ఎన్నికల ఫలితం తారుమారు అవుతుందని సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన పిటిషనర్ వాదించారు.

ఎంతో కీలకమైన సోర్స్ కోడ్‌ను ఇప్పటి వరకూ ఎవరూ తనిఖీ చేయలేదు. దానిని ఎన్నికల కమిషన్‌కు కానీ, ఈవీఎం ఉత్పత్తిదారులకు కానీ, చివరికి దానిని తనిఖీ చేసే సాంకేతిక మదింపు కమిటీకి కానీ చెప్పరు. అసలు ఎన్నికల కమిషన్‌కు ఈ విషయంలో ఎలాంటి పాత్ర ఉండదు.

తప్పించుకు తిరుగువారు...

ఆర్‌టీఐ ద్వారా సోర్స్ కోడ్‌ను పొందేందుకు పిటిషనర్ సునీల్ ఆహ్యా 2018 నుండి అలుపెరుగని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఓటింగ్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేసే విషయాన్ని పరిశీలించాల్సిందిగా కేంద్ర సమాచార కమిషనర్ ఈసీకి సూచించారు. అయితే ఈ కోడ్ మేధోసంపద హక్కు అని చెబుతూ ఈసీ నేటి వరకూ స్పందించలేదు. ఆహ్యా సుప్రీంకోర్టును ఆశ్రయించగా సాఫ్ట్‌వేర్‌ను సాంకేతిక కమిటీ తనిఖీ చేసిందని, సమాచారం దాని వద్దే ఉన్నదని చెప్పి ఈసీ తప్పించుకుంది.

మరోవైపు సాఫ్ట్‌వేర్‌ను ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ తనిఖీ చేసిందని సాంకేతిక కమిటీ చెబుతోంది. ఈ శాఖేమో సమాచారం ఈసీ వద్ద ఉన్నదని అంటోంది. ఇలా ఎవరికి వారు తప్పించుకుంటూ దాటవేత వైఖరి అవలంబిస్తున్నారు. 2017 మేలో బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు ఈవీఎంను ఇప్పటి వరకూ ఒకే ఒకసారి తెరిచి పరిశీలించడం జరిగింది. అయితే ఫోరెన్సిక్ అధికారులు దానికి క్లీన్‌చిట్ ఇచ్చారు.



ఆ దేశాల వైఖరి భిన్నం

ఆస్ట్రేలియా, వెనెజులియా, అమెరికా వంటి దేశాలు సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేస్తున్నాయి. జర్మనీతో పాటు పలు దేశాలు ఈవీఎంల వినియోగానికి స్వస్తి చెప్పాయి. సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేస్తే ఓటింగ్ యంత్రాలలోని సాఫ్ట్‌వేర్‌ను తారుమారు చేసే అవకాశం ఉండదని మన దేశంలో ఈవీఎంల పారదర్శకత కోసం పోరాడే వారు చెబుతున్నారు. కానీ సోర్స్ కోడ్‌ను బహిర్గతం చేయాల్సిన అవసరమే లేదని, న్యాయస్థానాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని ఈసీ అధికారులు తెలిపారు. అయితే ప్రజల సందేహాలను తీర్చాల్సిన బాధ్యత ఈసీ పైన ఉందని మాజీ సీఈసీ అశోక్ లావాస చెప్పారు. ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, పారదర్శకతతో పనిచేయాలని, చర్చల ప్రక్రియలో అందరినీ భాగస్వాములను చేయాలని ఆయన సూచించారు.

ఆ రెండు సంస్థల చేతిలోనే

ఈవీఎంల ఉత్పత్తిదారులైన ప్రభుత్వ రంగ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) సంస్థలకు చెందిన ఎంపిక చేసిన ఉద్యోగులు సోర్స్ కోడ్‌ను రూపొందించి, సాఫ్ట్‌వేర్‌ను రాస్తారు. ఈ రెండు సంస్థలూ ఈసీ ఆజమాయిషీలో ఉండవు. బీఈఎల్ రక్షణ మంత్రిత్వ శాఖ కింద, ఈసీఐఎల్ అణు ఇంధన శాఖ కింద పనిచేస్తున్నాయి. ఈవీఎంల సాఫ్ట్‌వేర్‌ను ఈ రెండు సంస్థలు విడివిడిగా, దేనికదే అభివృద్ధి చేస్తాయి. ఆయా సంస్థలకు చెందిన ఇంజినీర్లతో కూడిన సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ గ్రూపు సోర్స్ కోడ్‌ను రూపొందిస్తుంది. ఈ సాఫ్ట్‌వేర్‌ను సంస్థలోని మరికొందరు ఇంజినీర్లు పరీక్షిస్తారు. ఆ తర్వాత దానిని సాంకేతిక మదింపు కమిటీలు తనిఖీ చేస్తాయి. అనంతరం ఈ కమిటీలు సాంకేతికపరమైన సలహాలు ఇస్తాయి.

కమిటీలకు సోర్స్ కోడ్ చెబుతారో లేదో ఈసీ వెల్లడించడం లేదు. ఈవీఎంలో అమర్చిన సాఫ్ట్‌వేర్ సైతం ఈసీ అధీనంలో ఉండదు. దానిపై హక్కు ఉత్పత్తిదారులు, సాంకేతిక నిపుణులకు మాత్రమే ఉంటుంది.

ఒక్క కుటుంబం కోసం పోలింగ్ కేంద్రం..



బర్మేర్: రాజస్థాన్‌లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దునగల బర్మేర్ జిల్లా 'బర్మేర్ కా పార్' గ్రామంలోని ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం 20 కిలోమీటర్లు వెళ్లి ఓటు వేయాలి. వాళ్లకు ఎలాంటి రవాణా సౌకర్యాలు లేవు. అక్కడి నుంచి నడిచి వెళ్లాలి.. లేదంటే ఒంటెలను ద్వారా వెళ్లాలి. ఈ క్రమంలో గ్రామస్థులు చాలా మంది ఓటు వేసేవారు కాదు. కొందరు పురుషులు ఓటేసి వచ్చేవారు. తాజాగా ఈసీఐ తీసుకున్న నిర్ణయంతో అధికారులు ఆ గ్రామంలో ఓ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ గ్రామంలో మొత్తం 35 ఓట్లు ఉండగా..

అందులో మహిళలు 17 మంది, పురుషులు 18 మంది ఉన్నారు. వీళ్లంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆ గ్రామస్థుల్లో జోష్ నింపింది. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా వేస్తామని వారు చెబుతున్నారు.

ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం ఆస్తులు రూ.447 కోట్లు

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి ఈనెల 17న రెండో విడత ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో 253 మంది కోటీశ్వరులు. ఈ జాబితాలో కాంగ్రెస్ సీనియర్ నేత, డిప్యూటీ సీఎం టీఎస్ సింగ్ దేవ్ రూ.447 కోట్లతో మొదటి స్థానంలో నిలిచారు. మొత్తం 958 మందికిగాను 953 మంది అభ్యర్థులు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో వెల్లడించిన ఆస్తుల వివరాలను విశ్లేషించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్)తెలిపింది. అభ్యర్థుల ఆస్తుల సరాసరి రూ.2 కోట్లని తెలిపింది. అత్యంత ధనికులైన ముగ్గురు అభ్యర్థులు కూడా కాంగ్రెస్‌కు చెందిన వారేనని పేర్కొంది. సుర్‌గ్రుజా రాచకుటుంబ వారసుడైన టీఎస్ సింగ్ దేవ్ రూ.447 కోట్ల ఆస్తులతో మొదటి స్థానంలో ఉన్నారు. అంబికాపూర్ నుంచి పోటీ చేస్తున్న ఈయన 2018 ఎన్నికల సమయంలో రూ.500 కోట్ల ఆస్తులున్నట్టు వెల్లడించారు. ఆ తర్వాత మణేంద్రగఢ్ స్థానంలో పోటీ చేస్తున్న రమేశ్ సింగ్ రూ.73 కోట్ల పైచిలుకు ఆస్తులు, రజిమ్‌లో పోటీ చేస్తున్న అమితేశ్ శుక్లా రూ.48 కోట్ల పైచిలుకు ఆస్తులున్నట్లు ప్రకటించారని వెల్లడించింది. కాంగ్రెస్‌కు చెందిన 70 మంది అభ్యర్థుల్లో 60 (86%)మంది, బీజేపీకి చెందిన 70 మంది అభ్యర్థుల్లో 57 (81%)మంది, జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జే)కి చెందిన 62 మందిలో 26 (42%) మంది, ఆప్‌నకు చెందిన 44 మందిలో 19 (43%) మంది అభ్యర్థులు రూ.1 కోటి కంటే ఎక్కువ ఆస్తులున్నట్లు ప్రకటించారని వివరించింది.

ఆస్తులే లేవన్న ముగ్గురు అభ్యర్థులు

భట్‌గావ్ సీటుకు పోటీ చేస్తున్న కళావతి సార్థి, బెల్తారాలో పోటీ చేస్తున్న గౌతమ్ ప్రసాద్ సాహు అనే స్వతంత్ర అభ్యర్థులు, ఖర్సియాలో పోటీలో ఉన్న జోహార్ ఛత్తీస్‌గఢ్ పార్టీకి చెందిన యశ్వంత్ కుమార్ నిషాద్ తమకు ఎలాంటి ఆస్తులు లేవని అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు ఏడీఆర్ తెలిపింది. అదేవిధంగా, రెండో విడత ఎన్నికల బరిలో ఉన్న ముగ్గురు అభ్యర్థులు అతి తక్కువగా ఆస్తులున్నట్లు అఫిడవిట్‌లో వెల్లడించారు. ముంగేలి ఎస్సీ రిజర్వుడు సీటుకు పోటీ చేస్తున్న నేషనల్ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌రత్న ఉయికే తన వద్ద కేవలం రూ.500 ఉన్నట్లు తెలిపారు. రాయ్‌గఢ్‌లో ఆజాద్ జనతా పార్టీ టికెట్‌పై పోటీ చేస్తున్న కాంతి సాహు రూ.1,000 మాత్రమే ఉన్నట్లు వెల్లడించారు. అదే విధంగా, బెల్తారా బరిలో నిలిచిన ఆజాద్ జనతా పార్టీకే చెందిన ముకేశ్ కుమార్ చంద్రాకర్ రూ. 1,500 ఉన్నట్లు వెల్లడించారని ఏడీఆర్ తెలిపింది.మొత్తం అభ్యర్థుల్లో 499(52 శాతం) మంది తమ విద్యార్హతలను 5 నుంచి 12వ తరగతి మధ్య ఉన్నట్లు తెలపగా మరో 405 (42%)మంది గ్రాడ్యుయేషన్ ఆపైన చదువుకున్నట్లు వెల్లడించారని ఏడీఆర్ విశ్లేషించింది. 19 మంది అక్షరాస్యులమని మాత్రమే తెలపగా, ఆరుగురు నిరక్షరాస్యులమని తెలిపారు. ముగ్గురు అభ్యర్థులు విద్యార్హతలను పేర్కొనలేదు.

అసోంలో కాంగ్రెస్‌కుఇద్దరు నేతల రాజీనామా

గువహతి : అస్సాంలో ఇద్దరు కాంగ్రెస్ నేతలు తమ పదవులకు శనివారం రాజీనామా చేశారు. అసోం ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పారితుష్ రాయ్, నాగోన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు సురేష్ బోరాలు తమ పదవులకు రాజీనామా చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. నాగోన్ జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం గౌరవంగా ఉందని సురేష్ బోరా రాజీనామా లేఖలో పేర్కొన్నారు. తనకు అవకాశాలు, మద్దతు అందించిన పార్టీ సభ్యులకు కతజ్ఞతలని అన్నారు. అయితే మారుతున్న పరిస్థితుల రీత్యా పదవి నుండి వైదొలగడం తనకు మరియు పార్టీకి రెండింటికి మేలు చేస్తుందని తాను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. 2021లో అసెంబ్లీ ఎన్నికల్లో బర్హంపూర్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన సురేష్ బోరా బిజెపి అభ్యర్థి జీతు గోస్వామి చేతిలో 751 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలెప్పుడు?

- ప్రజాస్వామ్య ప్రభుత్వం లేకపోవటంతో ఇక్కడి ప్రజల ఇబ్బందులు
- శాంతి భద్రతలను కారణంగా చూపుతున్న కేంద్రం
- పరిస్థితులు మెరుగు పడ్డాయని మోడీ సర్కారే చెప్పింది
- అలాంటపుడు ఎన్నికలు ఎందుకు నిర్వహించరు
- మేధావులు, రాజకీయ విశ్లేషకుల ప్రశ్న

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలపై కేంద్రం ఎటూ తేల్చటం లేదు. శాంతి భద్రతలు మెరుపడ్డాయని చెప్తూనే.. మళ్లీ అదే అంశాన్ని ఎన్నికలు నిర్వహించకపోవటానికి గల కారణంగా చెప్తున్నది. కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఉన్న జమ్మూ కాశ్మీర్(జమ్మూ కాశ్మీర్, లఢక్)లో ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఆగస్టు 31న సుప్రీంకోర్టుకు చెప్పారు. దీంతో ఆయన ప్రకటన జమ్మూకాశ్మీర్‌లోని ప్రజల్లో ఆశలు రేకెత్తించింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా లభిస్తుందనీ, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడుతుందని భావించారు. అయితే ఇందులో ఆలస్యం జరిగింది. ఇది కాశ్మీరీలను కలవరపెడుతున్నదని సామాజికవేత్తలు, మేధావులు అంటున్నారు. కాలానుగుణంగా ఎన్నికలను నిర్వహించడం ప్రజాస్వామ్యపు ప్రధాన లక్షణం. ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారాన్ని పౌరులకు కల్పించడం, వారి ఇష్టాన్ని వ్యక్తం చేయటం, వారి ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడం వంటివి ప్రజా ప్రజాస్వామ్యానికి పునాది. అయితే, కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ మరియు కాశ్మీర్‌లో 2014లో జరిగిన చివరి అసెంబ్లీ ఎన్నికలు ప్రాథమిక ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రస్ఫుటంగా కనిపించకుండా పోయింది. కేంద్రంలోని మోడీ సర్కారు తన రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకాశ్మీర్ అస్తిత్వాన్ని దెబ్బతీసిందని సామాజికవేత్తలు ఆరోపించారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు జమ్మూ కాశ్మీర్ మరియు లడఖ్‌ల రాజకీయ స్థితిని ప్రాథమికంగా మార్చివేసింది. వాటిని కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలన కిందకు తీసుకువచ్చింది. దీంతో గత కొన్నేండ్లుగా జమ్మూకాశ్మీర్‌లో ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ ప్రభుత్వం ఏర్పడటానికి అవకాశం లేకుండా పోయిందని రాజకీయ విశ్లేషకులు అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడంలో జాప్యానికి తరచుగా ఉదహరించే ఒక కారణం శాంతి భద్రతల పరిస్థితి. అయితే, 2019 నుంచి భద్రతా పరిస్థితి మెరుగుపడిందని సాక్షాత్తూ కేంద్రం తరచుగా చెబుతున్నది. అలాంటపుడు కేంద్రం ఇక్కడ ఎన్నికలు నిర్వహించటం కోసం ఎలాంటి ప్రయత్నాలూ చేయకపోవటానికి గల కారణం ఏమిటనీ రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.



(ఫైల్)

ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయడానికి భద్రతాపరమైన సమస్యలను ఉదహరించడం ఒక చిన్న సాకు మాత్రమేననీ, ప్రపంచంలోని అనేక చోట్ల భద్రతా సవాళ్లు ఉన్నాయనీ, ప్రజాస్వామ్యం తరచుగా ప్రతికూల పరిస్థితుల్లో వర్ధిల్లుతుందని గుర్తించడం చాలా అవసరమని అంటున్నారు. మోడీ సర్కారు తీరు జమ్మూ కాశ్మీర్ ప్రజలలో ప్రజాస్వామ్యపు విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జమ్మూ మరియు కాశ్మీర్‌లో ఎన్నికైన ప్రభుత్వం లేకుండా దాదాపు 2,000 రోజులు గడిచాయి. ఎన్నుకోబడిన శాసనసభ లేకపోవడం వల్ల ఈ ప్రాంతాన్ని వాస్తవ నిరంకుశత్వంగా మార్చిందనీ, ఇక్కడ కొంతమంది ఎన్నుకోబడని వ్యక్తులు ప్రజల తరపున నిర్ణయాలు తీసుకుంటారని రాజకీయ విశ్లేషకులు అన్నారు. ఇది ప్రజాస్వామ్య నిర్మాణాన్ని బలహీన పరుస్తుందని తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించడం ఎంత కీలకమో కేంద్రం, భారత ప్రజలు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని రాజకీయ విశ్లేషకులు, మేధావులు అన్నారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ (ఐసీపీఎస్)లో రాజకీయ విశ్లేషకుడు, రీసెర్చ్ ఫెలో అయిన డాక్టర్ వసీమ్ మల్లా మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలకు ప్రస్తుత భద్రతా పరిస్థితులతో సంబంధం లేదనీ, బీజేపీ ఎన్నికల లెక్కలతో ఎక్కువ సంబంధం కలిగి ఉన్నదని వాదించారు. కేంద్రం 1996లో పెద్ద ఎత్తున తిరుగుబాటు మధ్య ఎన్నికలను నిర్వహించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. " ప్రస్తుత ప్రజావ్యతిరేక ప్రభుత్వం (లెఫ్టినెంట్-గవర్నర్ పాలన), జమ్మూ కాశ్మీర్ ప్రజల మధ్య గణనీయమైన సంబంధాలను కలిగి లేదు. ప్రజల మనోభావాలు, ఆకాంక్షలు పరిష్కరించబడలేదు. ప్రధానంగా వారి ప్రతినిధులకు ప్రవేశం నిరాకరించబడింది. జమ్మూ కాశ్మీర్‌లో గత అసెంబ్లీ ఎన్నికలు జరిగి దాదాపు తొమ్మిదేండ్లు కావస్తున్నందున ప్రజావ్యతిరేకత పెరుగుతున్నది" అని మేధావులు, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

పొట్టకూటి కోసం తప్పని వలసలు

- యూరియా దొరక్క బీజేపీ సర్కార్‌పై మధ్యప్రదేశ్ గిరిజన ప్రాంత రైతుల ఆగ్రహం
- గిరిజన ప్రాంతాలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి
- ప్రజలకు రాజకీయ పార్టీలపై పెరుగుతున్న అసహనం

రాజ్‌గఢ్ : "22 ఏండ్ల మహేష్ భూరియా రాజ్‌గఢ్‌లోని తన గ్రామమైన చిరోడాకు వచ్చాడు. అతని తమ్ముడు, తల్లి కూడా గుజరాత్ నుంచి రావాలనుకున్నారు కానీ ఆర్థిక పరిస్థితులు అంతగా కలిసొచ్చేవి కావు. వీరంతా గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో పొలాల్లో కూలీలుగా పనిచేస్తున్నారు. ఈ పొలాల్లో పత్తిని ఎక్కువగా పండిస్తారు. వీరంతా ఇంటి వద్దే ఉండి పని చేయడానికి ఇష్టపడరు? కానీ వారికి ఇక్కడ పని దొరకడం లేదు. దీంతో తాము బయటికి వెళ్లి పని చేయాల్సి వస్తుంది " అని మహేష్ భూరియా ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక అమాలియా గ్రామంలో చూస్తే.. భిల్ గిరిజనుల వలసలు చేదు వాస్తవం. పని లేక గిరిజన సమాజానికి చెందిన వీరు తమ ఇండ్లను విడిచిపెట్టి సరిహద్దుకు ఆనుకుని ఉన్న గుజరాత్‌లో వ్యవసాయం, కూలీ పనులు చేస్తున్నారు. అమాలియాలోని నంబై కుటుంబం 22 మంది వ్యక్తుల కుటుంబం. ఇక్కడ సంవత్సరంలో చాలా నెలలు నలుగురు మంది సభ్యులు తప్ప ఎవరూ కనిపించరు. ఇంటి పెద్ద , అతని వద్ద భార్య మినహా మొత్తం కుటుంబం జునాగఢ్‌కు వెళ్తుంది. ఇక్కడే ఉండాలని అందరూ కోరుకుంటున్నా ఉండలేకపోతున్నారు. ఇది ఇక్కడి ప్రతీ కుటుంబం కథ.



రాజ్‌గఢ్‌లోని తిర్లాలోగల మార్కెట్‌లో కిరణ్, ఆమె భర్త కిరాణా దుకాణం అద్దెకు తీసుకుని నడుపుతున్నారు. ఈ దుకాణంలో చిన్నపాటి కుట్టుపని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎన్నికల వాతావరణం ఏంటని ప్రశ్నిస్తే.. ఇక్కడ ప్రత్యేక హడావుడి ఏమీ లేదని ఆమె అంటున్నారు. ఇంతకు ముందు మా అకౌంట్‌లో లడ్లీ ఇన్‌స్టాల్‌మెంట్ వచ్చిన మాట నిజమే కానీ, ఈసారి ఫోన్‌లో డిపాజిట్ చేసిన డబ్బుల మెసేజ్ రాలేదు. అని తెలిపాడు.

మరోవైపు, అమాలియా యొక్క మంగళ్ ప్రస్తుత ప్రభుత్వ పనితీరుతో ప్రత్యేకంగా సంతోషంగా కనిపించలేదు. లాడ్లీ యోజన సొమ్మును ప్రభుత్వం ప్రజలకు అందజేసిందని, ఎన్నికల తర్వాత అది ఆగిపోతుందన్నారు.

బీజేపీ సర్కార్‌పై రైతుల ఆగ్రహం...

మధ్యప్రదేశ్‌లో ఎరువుల కోసం రైతులు ఆందోళనకు గురవుతూనే ఉన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో ప్రజల వలసలే కాక యూరియా కూడా దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. 35 కిలోమీటర్ల దూరం బైక్‌పై వెళ్తూ వద్ద మగన్ ధర్ బజార్ చేరుకున్నాడు. " ఇప్పుడు పంటకు ఎరువులు వేసే సమయం వచ్చింది. కానీ ఎక్కడా అందుబాటులో లేవు. ఇంత దూరం వచ్చినా ఎరువులు లేవని సహకార సంఘం నుంచి వెనక్కి పంపుతున్నారు"అని ఆవేదన వ్యక్తం చేశారు. అజ్నాయ్‌లోని బబ్లూ, గులాబ్ కూడా ఇదే మాట చెబుతున్నారు. "15 రోజులుగా ప్రదక్షిణలు చేస్తున్నాం. పొలం కౌలు జేబులో పెట్టుకుని తిరుగుతున్నా. ఇంత దూరం నుంచి రావాలంటే రూ.100 ఖర్చు అవుతుంది. ప్రతిరోజూ ఇలాగే ముగుస్తోంది. ఈ రోజు కూడా ఇలాగే ముగిసింది. మళ్లీ రేపు వస్తాను" అని వాపోయాడు.



గిరిజన ప్రాంతాలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

రాజ్‌గఢ్ తహసీల్ ఆ గిరిజన ప్రాంతాలకు చెందినది. ఇక్కడ కాంగ్రెస్ దృష్టిసారించింది. ప్రియాంకా గాంధీ ఇక్కడ జైన తీర్థయాత్రను సందర్శించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మొహంఖేడా నుంచి గిరిజన ప్రాంతంలోని ఆరు జిల్లాలను కవర్ చేసే వ్యూహం ఉన్నట్టు భావిస్తున్నారు.

రాజకీయ పార్టీల నుంచి నిరాశే

ఇక్కడ ఎన్నికల ప్రచారం కూడా భిన్నంగా సాగుతోంది. స్థానిక రూపం తీసుకుంది. ముఖ్యంగా పబ్లిసిటీ కోసం లౌడ్ స్పీకర్లలో ప్లే చేసే పాటలు శ్రావ్యమైన రాగాలు , ఆధునిక రాగాలను కలిగి ఉంటాయి. ప్రచార పాటల్లో పట్టణ ప్రాంతాల కంటే తాజాదనం ఉంటుంది. కానీ మారుమూల గ్రామీణ గిరిజన ప్రాంతాల నుంచి పట్టణాల వరకు మార్కెట్లలో రాజకీయాలు, ఎన్నికలు, పార్టీల విషయంలో అనిశ్చితి నెలకొంది. నినాదాలు, వాగ్దానాల పట్ల ప్రజలు నిరుత్సాహంగా, అసహనంగా కనిపిస్తున్నారు. అఖ్లియాస్ గ్రామానికి చెందిన ఓటరు కండ్లు పూర్తిగా నిశ్శబ్దంగా మారుతున్నాయి. అలానే తిర్లలో కార్లు రిపేర్ చేసుకునే టీనేజర్లు తమ పనులు చేసుకుంటూ ఏ ప్రభుత్వమొచ్చినా ఏం లాభం అని అంటున్నారు.

ఓటేయాలంటే ఓటేస్తాం కానీ ఏ రాజకీయ పార్టీపై ఆశలు లేవు. ఇన్ని సంవత్సరాలుగా ఏ అభివృద్ధి జరగలేదని చెబుతున్నారు.

బాణసంచా దుకాణంలో అగ్నిప్రమాదం

- పక్కన ఉన్న మూడు షాపులు దగ్ధం
- రాజేంద్రనగర్ పరిధిలోని సన్‌సిటీలో ఘటన



నవతెలంగాణ-రాజేంద్రనగర్

బాణసంచా దుకాణాల్లో అగ్నిప్రమాదం సంభవించింది. భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్‌సిటీలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సన్‌సిటీలోని రోడ్డుపై ఉన్న ఒక బాణాసంచా దుకాణంలో నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత ఒక్కసారిగా పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. దుకాణంలో ఉన్న టపాకులు క్షణాల్లో అంటుకొని సమీపంలోని దుకాణాలకు మంటలు వ్యాపించాయి. దీంతో పక్కనే ఉన్న హోటల్లోని సిలిండర్ పేలింది. ఆ శబ్దానికి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆరు ఫైర్ ఇంజన్లు సుమారు ఐదు గంటలు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చాయి.

షాప్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి

బాణాసంచా దుకాణానికి అర్ధరాత్రి దాటిన తర్వాత ఓ వ్యక్తి నిప్పంటించాడు. ముఖానికి హెల్మెట్ ధరించి వచ్చిన ఒక వ్యక్తి నిప్పంటించి అక్కడి నుంచి వెళ్లిపోయిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో లభ్యమయ్యాయి. దాంతో పోలీసులు ఆ వ్యక్తి గురించి సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు. దుకాణం యజమానిని కూడా వివిధ కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. దుకాణం యజమానికి తెలిసిన వ్యక్తే ఈ ఘటనకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

ఈ వృద్ధి సరిపోదు

- ఉద్యోగాల కల్పనపై ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్



న్యూఢిల్లీ : దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఉద్యోగాలు కల్పించాలంటే ఎనిమిది శాతం ఆర్థికాభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉన్నదని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆర్థిక వృద్ధి రేటు 6%-6.5% మధ్య నిలకడగా బాగానే ఉన్నప్పటికీ అవసరమైన ఉద్యోగాల కల్పనకు అది సరిపోదని చెప్పారు. దేశంలోని యువత ఉద్యోగ అవసరాలు తీర్చాలంటే ఆర్థిక వృద్ధిని త్వరితగతిన వేగవంతం చేయాలని సూచించారు. బీజింగ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాజన్ వీడియో లింక్ ద్వారా పాల్గొంటూ ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో ఆర్థిక వృద్ధి రేటు 6%-6.5% మధ్య బలంగానే ఉన్నదని అన్నారు. అయితే ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుంటే ఇది తక్కువేనని చెప్పారు. దేశంలో ప్రతి సంవత్సరం కొత్తగా వచ్చే కార్మికుల సంఖ్య లక్షల సంఖ్యలో ఉంటోందని అంటూ వారికి అవసరమైన ఉద్యోగాలను కల్పించలేకపోతున్నామని తెలిపారు.

దేశంలో నిరుద్యోగ రేటు రెండేళ్లలో ఎన్నడూ లేనంతగా అక్టోబరులో 10.05%కి చేరింది. రాబోయే పది సంవత్సరాల్లో దేశంలో ఏడు కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. అయినప్పటికీ మూడింట రెండు వంతుల నిరుద్యోగ సమస్య మాత్రమే తీరుతుంది. వరుసగా మూడోసారి అధికార పీఠం అధిష్ఠించాలని ఆశిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని నిరుద్యోగ సమస్య కలవరపెడుతోంది.

చైనా, వియత్నాం సహా ఉత్పత్తి రంగంలో సమర్థవంతంగా దూసుకుపోతున్న దేశాలతో పోటీ పడాలంటే దేశంలోని కార్మికులకు అవసరమైన శిక్షణ అందించాలని రాజన్ సూచించారు. ఇప్పుడిప్పుడే కోవిడ్ దెబ్బ నుండి కోలుకుంటున్నామని, ఇక నిలకడగా వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు. మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ఖర్చును పెంచాలని, బ్యాలన్స్ షీట్లను పారదర్శకంగా ఉంచాలని, ఎగువ మధ్య తరగతి ప్రజల డిమాండ్లను తీర్చాలని, అప్పుడే వృద్ధి సాధ్యపడుతుందని వివరించారు. చిప్‌ల ఉత్పత్తిలో చైనా అద్భుతమైన ఫలితాలు సాధిస్తోందని, ఈ విషయంలో మన దేశం బాగా వెనుకబడి ఉన్నదని రఘురామ్ రాజన్ అన్నారు.

డా.ఆనంద్‌కు సన్మానం



హైదరాబాద్ : జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ ఆయుర్వేద దినోత్సవంలో తెలంగాణా రాష్ట్రానికి చెందిన, ఆయుర్వేద వైద్యం ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా.. డా.ఆనంద్ కుమార్ ఇస్లావత్‌ను ఢిల్లీ మేయర్ డా.షెల్లీ ఓబెరాయ్, అడిషనల్ కమీషనర్ ఆయుష్ ప్రదీప్... అవార్డ్ మరియు ప్రశంసాపత్రంతో సన్మానించారు.

ఇజ్రాయెల్‌కు భారత కార్మికులను పంపొద్దు

యుద్ధ నేరాలకు పచ్చజెండా ఊపనట్టవుతుంది

- బ్రిటీష్ ఎన్జీవో ఫెయిర్‌స్క్వేర్ అభ్యర్థన : ఇజ్రాయెల్ నుంచి ఎలాంటి ప్రతిపాదనా రాలేదన్న కేంద్రం

న్యూఢిల్లీ : బహిష్కరణకు గురైన పాలస్తీనా కార్మికుల స్థానంలో భారత పౌరులను ఇజ్రాయెల్‌కు పంపటంపై బ్రిటీష్ మానవ హక్కుల సంఘం ఫెయిర్‌స్క్వేర్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత పౌరులను అక్కడకు పంపితే యుద్ధ నేరాలకు పచ్చ జెండా ఊపినట్టేనని తెలిపింది. భారత పౌరులను ఇజ్రాయెల్‌కు పంపవద్దని భారత ప్రభుత్వాన్ని ఎన్జీవో కోరింది. ఇది భారత కార్మికులకు తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుందని వివరించింది. ఇజ్రాయెల్ దళాలు గాజాపై యుద్ధం చేయడంతో ఒక లక్ష మంది భారతీయ కార్మికులను ఆ దేశానికి తీసుకురావాలని భావిస్తున్నట్టు ఇజ్రాయెల్ బిల్డర్స్ అసోసియేషన్ నవంబర్ 1న ప్రకటించిందని ఫెయిర్‌స్క్వేర్ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఇరు దేశాల మధ్య వివాదం ప్రారంభమైన తర్వాత వారి పని అనుమతులు ఏకపక్షంగా రద్దు చేయబడ్డాయని ఫెయిర్‌స్క్వేర్ వివరించింది. కాగా, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ దేశం నుంచి కార్మికులను రిక్రూట్ చేయడానికి ఎటువంటి అభ్యర్థన చేయలేదనీ, అయితే అలాంటి ఒప్పందానికి ఎప్పటికీ తలుపులు తెరిచి ఉంటాయని స్పష్టం చేసింది. "ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో ఒకటిగా కాల్పుల విరమణను నిర్ధారించడానికి భారతదేశం తన ప్రయత్నాలను అంకితం చేయాలి" అని ఫెయిర్‌స్క్వేర్ డైరెక్టర్ నికోలస్ మెక్‌గీహాన్ అన్నారు.

4798 మంది నామినేషన్లు దాఖలు

అత్యధికంగా గజ్వేల్‌లో 145

- కామారెడ్డిలో 90...మేడ్చల్‌లో 116 నామినేషన్లు
- అత్యల్పంగా నారాయణ్‌పేట్‌లో 13...

రాష్ట్ర ఓటర్లు 3,26,18,205 మంది మహిళా ఓటర్లే ఎక్కువ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మొత్తం 4,798 మంది అభ్యర్థులు 5,716 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ అసెంబ్లీ స్థానంలో అత్యధికంగా 145 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడ 'ధరణి' బాధితులు పెద్దసంఖ్యలో నామినేషన్లు వేశారు. ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఆయన క్యాబినేట్‌లోనే మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ బీజేపీ అభ్యర్థిగా ఆయనపై పోటీ చేస్తున్నారు. అలాగే సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి కూడా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక్కడా మాస్టర్‌ప్లాన్ బాధితులు సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు.

ఈ స్థానంలో మొత్తం 90 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడ సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీచేస్తున్నారు. ఆ తర్వాత మేడ్చల్ నియోజకవర్గంలో అత్యధికంగా 116 నామినేషన్లు దాఖలయ్యాయి. అతి తక్కువగా నారాయణ్‌పేట్ నియోజకవర్గంలో 13 నామినేషన్లు మాత్రమే వేశారు. నామినేషన్ల దాఖలుకు తుది గడువైన శుక్రవారం ఒక్కరోజే మొత్తం 2,324 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పోస్టల్ బ్యాలెట్లను ఓటర్లు పెద్దసంఖ్యలోనే వినియోగించుకొనేందుకు ఆసక్తి చూపారు. 31,551 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో సిద్ధిపేట నియోజకవర్గం నుంచి అత్యధికంగా 757 దరఖాస్తులు అందాయి. అతి తక్కువగా మక్తల్ నియోజకవర్గంలో ఐదు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈనెల 13వ తేదీ నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అసంపూర్తిగా నామినేషన్ పత్రాలు నింపితే, అలాంటి అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరిస్తారు. అదే రోజు నామినేషన్ల తుది జాబితా విడుదల అవుతుంది. 15వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. ఆ తర్వాత అసలు బరిలో ఉండే మొత్తం అభ్యర్థుల సంఖ్య ఖరారవుతుంది. 30వ తేదీ పోలింగ్, డిసెంబర్ 3వ తేదీ ఫలితాలు వెల్లడయ్యే విషయం తెలిసిందే.



ఓటర్లు 3.26 కోట్ల మంది

రాష్ట్ర ఓటర్ల సంఖ్య 3,26,18,205 మందిగా ఎన్నికల సంఘం ఖరారు చేసింది. ఈనెల 10వ తేదీ వరకు నమోదైన ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. వీరిలో పురుష ఓటర్లు 1,62,98,418 మంది కాగా, మహిళా ఓటర్లు 1,63,01,705 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 2,676 మంది అధికంగా ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే 18-19 మధ్య వయసు ఉన్న ఓటర్లు 9,99,667 మంది ఉన్నారనీ, వీరు మొత్తం ఓటర్ల సంఖ్యలో 3.06 శాతంగా నమోదయ్యారని తెలిపారు.

ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,676 మంది ఉన్నారు. 15,406 మంది సర్వీసు ఓటర్లు, 2,944 మంది విదేశీ ఓటర్లు ఉన్నారు. గతంతో పోలిస్తే వీరి సంఖ్య 8.75 శాతం పెరిగింది. మొత్తంగా ఓటర్ల జాబితాలో 35.73 లక్షల చేరికలు, 9.48 లక్షల తొలగింపులు జరిగాయి. 16.29 లక్షల మంది షిఫ్టింగ్, మోడిఫికేషన్లు చేసుకున్నారు. అలాగే 80 ఏండ్ల వయసు పైబడిన ఓటర్ల సంఖ్య 4,40,371 కాగా, దివ్యాంగ ఓటర్లు 5,06,921 మంది ఉన్నారు.

15 రాజకీయ ప్రకటనల నిలిపివేత

ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకున్న పత్రికా ప్రకటనలు, వీడియోలు కాకుండా, వాటిని మార్చివేసి ప్రసారం చేస్తున్న 15 రాజకీయ ప్రకటనల్ని నిలిపివేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఇవి కచ్చితంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన క్రిందికే వస్తాయని స్పష్టంచేశారు. రాష్ట్ర స్థాయి ప్రచారానికి ఎన్నికల కమిటీ సర్టిఫికెట్ ఇస్తే, దాన్ని దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. ఆయా ప్రకటనలను తక్షణం నిలిపివేయాలని పలు టీవీ చానళ్లు, పత్రికలకు నోటీసులు జారీ చేసినట్టు వివరించారు.

రూ.544.27 కోట్ల సొత్తు స్వాధీనం

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో రూ.544.27 కోట్ల విలువైన సొత్తు పట్టుబడింది. అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11వ తేదీ ఉదయం వరకు నిర్వహించిన తనిఖీల్లో నగదుతోపాటు బంగారం, వెండి, ఇతర ఆభరణాలు, చీరలు, క్రీడాసామాగ్రి, కుక్కర్లు, బియ్యం వంటి వాటిని ఎన్నికల తనిఖీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ ఊచకోతను ఆపాలి

ఐదు వామపక్షాల డిమాండ్

న్యూఢిల్లీ : పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే ఆపాలని ఐదు వామపక్ష పార్టీలు సీపీఐ(ఎం), సీపీఐ, ఏఐఎఫ్‌బీ, సీపీఐ(ఎంఎల్)-లిబరేషన్, ఆర్ఎస్‌పీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు నాలుగు పార్టీల నేతలు సీతారాం ఏచూరి, డి.రాజా, జి.దేవరాజన్, దీపాంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్యలు ఒక ప్రకటన జారీ చేశారు. కాల్పుల విరమణ జరిపి, మారణకాండను ఆపితేనే పరిష్కార మార్గం దొరుకుతుందని వారు స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయిల్ జరుపుతున్న ఊచకోతను సమర్థించడాన్ని ఆపాలంటూ వామపక్ష పార్టీలు మోడీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అమెరికా, భారత్ విదేశాంగ, రక్షణ మంత్రులు జరిపిన ముఖాముఖి చర్చల్లో గాజాకు మానవతా సాయం అందించడం కోసం కాల్పులకు విరామం ఇవ్వాలంటూ కోరారు. రెండు దేశాల ఏర్పాటే పరిష్కార మార్గమని భారత్ ఆ సమావేశాల్లో పునరుద్ఘాటించింది. అయితే, ఈ సమావేశాల్లో కాల్పుల విరమణకు పిలుపివ్వకుండా విరామం కోసం పిలుపివ్వడమంటే ఇప్పటికే కొనసాగుతున్న ఇజ్రాయిల్ మారణకాండను చట్టబద్ధం చేయడమే అవుతుందని వామపక్షాల నేతలు పేర్కొన్నారు. ఇజ్రాయిల్ అడ్డూ అదుపు లేకుండా సాగిస్తున్న బాంబు దాడులు, కాల్పులు చూస్తుంటే పాలస్తీనియన్లు వారి స్వంత దేశంలోనే జీవించేందుకు అవకాశం లేకుండా చేస్తున్నాయన్నారు. ఇప్పటికే 10వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. వారిలో దాదాపు సగం మంది చిన్నారులే, అత్యంత ఆటవికమైన, క్రూరమైన ఈ దాడుల్లో ఆస్పత్రులపై కూడా బాంబు దాడులు జరిగాయని వారు పేర్కొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ జరపాలని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు.

జేఎన్‌యూలో ప్రమోషన్ల వివాదం

- వర్సిటీ యంత్రాంగం తీరుపై అధ్యాపకుల ఆగ్రహం
- ఈనెల 19న నిరసనకు పిలుపు



న్యూఢిల్లీ: జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జేఎన్‌యూ)లో పదోన్నతుల అంశం వివాదాన్ని రేపింది. ఇటీవలి ఒక ట్వీట్‌లో ప్రస్తుత వైస్ ఛాన్సలర్ పదవీకాలంలో 108 మంది అధ్యాపకులకు పదోన్నతి లభించినందుకు సంస్థ సంబరాలు చేసుకున్నదని వివరించింది. అయితే, విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన ఈ ప్రకటన జేన్‌యూలో పదోన్నతుల వాస్తవ స్థితిపై ప్రశ్నలు, ఆందోళనలను లేవనెత్తింది. ట్వీట్‌లో అందించిన సంఖ్యలు ఆకట్టుకునేలా ఉన్నప్పటికీ.. మొత్తం సమాచారాన్ని అందించినట్టు కనిపించలేదని కొందరు అధ్యాపకులు అనుమానాలు వ్యక్తం చేశారు.

ఈ ఏడాది సెప్టెంబర్‌లో జేఎన్‌యూ టీచర్స్ అసోసియేషన్ (జేఎన్‌యూటీఏ) స్టేట్ ఆఫ్ ది యూనివర్శిటీ నివేదికకు ప్రతిస్పందనగా సంస్థ నుంచి పై ట్వీట్ వచ్చింది. జేఎన్‌యూటీఏ ఒక పత్రికా ప్రకటనను విడుదల చేసింది. ఈ నివేదిక అధ్యాపకుల పదోన్నతులతో అనేక సమస్యలను హైలైట్ చేసి పరిపాలన పురోగతి వాదనలను సవాలు చేసిందని స్పష్టం చేసింది. పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌ల సంఖ్యకు సంబంధించి పారదర్శకత లేకపోవడం, ఈ ప్రమోషన్‌ల వ్యవధిని నిలుపుదల చేయడం నివేదికలో లేవనెత్తిన ఒక ముఖ్యమైన అంశం అని ప్రకటన పేర్కొన్నది.

గత రెండేండ్లలో 37 మంది అధ్యాపకులు అసోసియేట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారని యూనివర్సిటీ పేర్కొన్నది. అయితే, ప్రస్తుత వైస్ ఛాన్సలర్ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు 104 మందికి పైగా అసోసియేట్ ప్రొఫెసర్లు పదోన్నతి పొందవలసి ఉన్నదనీ, అదనంగా 21 మంది అర్హత సాధించారని జేఎన్‌యూటీఏ నివేదిక ఎత్తి చూపింది. దీనర్థం 70 శాతానికి పైగా అసోసియేట్ ప్రొఫెసర్‌లు ఇప్పటికీ తమ ప్రమోషన్‌ల కోసం వేచి ఉన్నారనీ, వాటిలో కొన్ని 2016 నుంచి పెండింగ్‌లో ఉన్నాయని వివరించింది. 15 మంది ఫ్యాకల్టీ సహోద్యోగులకు అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పించడాన్ని కూడా నివేదిక హైలైట్ చేసింది. అయితే, 2010 లేదా అంతకుముందు నుంచి జేఎన్‌యూలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా పనిచేసిన 47 మంది అధ్యాపకులు ఉన్నారనీ, 2022లో ప్రమోషన్‌కు అర్హులుగా ఉన్నారని వెల్లడించింది.

జేఎన్‌యూలో పదోన్నతుల భయంకరమైన స్థితికి.. అధ్యాపకుల పట్ల పరిపాలన యంత్రాంగం శత్రు వైఖరి కారణం అని జేఎన్‌యూ అధ్యాపకులు అభివర్ణించారు. గత సర్వీస్‌ల లెక్కింపు సహా సమస్యలను పరిష్కరించేందుకు పరిపాలన యంత్రాంగం ఎలాంటి ప్రయత్నమూ చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పదోన్నతుల విషయంలో పారదర్శకతకు పిలుపునిచ్చారు. ఈనెల 17న యూనివర్సిటీలో నిరసన దినంగా పాటించాలని జేఎన్‌యూటీఏ ప్రకటించింది. జేఎన్‌యూ ఉపాధ్యాయులందరూ తమ హక్కుల కోసం పోరాడేందుకు, తమ సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శించేందుకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చింది.

చిన్నారిపై ఎస్ఐ లైంగికదాడి

- కానిస్టేబుల్ కూతురి పైనే అఘాయిత్యం
- అరెస్టు చేసి కేసులు నమోదు చేసిన పోలీసులు
- రాజస్థాన్‌లో ఘటన

జైపూర్ : ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఒక పోలీసు అధికారే.. లైంగికదాడికి పాల్పడ్డాడు. కానిస్టేబుల్ కూతురైన నాలుగేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ అమానుష ఘటన రాజస్థాన్‌లోని దౌసాలో జరిగింది. దీంతో నిందితుడిని అధికారులు అరెస్టు చేశారు. నిందితుడైన సబ్-ఇన్‌స్పెక్టర్ భూపేంద్ర సింగ్‌పై లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ఐపీసీలోని సెక్షన్ 376 కింద కేసులు నమోదు చేసినట్టు పోలీసు ఉన్నతాధికారి తెలిపారు. బాధితులు, అధికారుల కథనం ప్రకారం.. భూపేంద్ర సింగ్‌ను ఎన్నికల విధుల కోసం రహువాస్ పోలీస్ స్టేషన్‌లో నియమించారు. రాష్ట్రంలో నవంబర్ 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం నిందితుడు తన సహోద్యోగి(కానిస్టేబుల్) గదికి వెళ్లి బాలికను తన వసతి గృహంలోకి రప్పించాడు. అక్కడ ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక తన తల్లికి జరిగిన దాడి గురించి చెప్పింది. జైపూర్‌లో విధుల్లో ఉన్న బాలిక తండ్రి ఇంటికి తిరిగి వచ్చి అతనిపై ఫిర్యాదు నమోదు చేయడానికి రహువాస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తర్వాత సింగ్‌ను అరెస్టు చేశారు. "బాధిత బాలిక కచ్చితమైన వయస్సును వైద్య పరీక్షల తర్వాత, బాధితురాలి కుటుంబ సభ్యుల నివేదిక ఆధారంగా నిర్ణయిస్తారు. అంచనా ప్రకారం బాలిక వయస్సు నాలుగేండ్లు" అని దౌసా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వందిత రాణా తెలిపారు. కాగా, ఈ ఘటన రాజస్థాన్‌లోని రాజకీయ పార్టీలు కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టాయి. ఇటు దళిత, మహిళా సంఘాలు నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశాయి.

చికున్‌గున్యాకు ఫస్ట్ వ్యాక్సిన్ !

ఆమోదించిన అమెరికా


వాషింగ్టన్ : దోమ కాటుతో వచ్చే చికున్‌గున్యాకు ప్రపంచంలోనే మొదటి వ్యాక్సిన్‌ను అమెరికా ఆరోగ్య శాఖ గురువారం ఆమోదించింది. ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఆరోగ్య ముప్పుగా ఆవిర్భవించనుందని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఎ) హెచ్చరించింది. యూరప్‌కు చెందిన వాల్నెవా కంపెనీ ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధిపరిచింది. ఇక్స్‌చిక్ పేరుతో దీన్ని మార్కెటింగ్ చేస్తారు. 18ఏళ్ళకు పైబడిన వారికి మాత్రమే ఈ వ్యాక్సిన్ వేసేందుకు అనుమతించారు. ఇక్స్‌చిక్ వ్యాక్సిన్‌కు అమెరికా ఆమోద ముద్ర వేయడంతో ఇక వైరస్ ప్రబలంగా వున్న దేశాల్లో వ్యాక్సిన్ పంపిణీ వేగమందుకుంటుందని భావిస్తున్నారు. జ్వరంతో పాటూ తీవ్రమైన జాయింట్ల నొప్పిని కలిగించే ఈ చికున్‌గున్యా ఎక్కువగా ఆఫ్రికా, ఆగ్నేయాసియా,, అమెరికాలోని కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. అయితే ఇప్పుడు ఈ వైరస్ కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోందని, ఇది ఆందోళన కలిగించే అంశంగా వుందని ఎఫ్‌డిఎ తెలిపింది. గత 15ఏళ్ళలో 50లక్షల మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. వృద్ధుల్లో, ఇప్పటికే ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారిలో ఈ వైరస్ ఇంకా తీవ్రతను కలగచేస్తుందని పేర్కొంది. ఈ వ్యాధి లక్షణాలు కొన్నిసార్లు నెలలు లేదా సంవత్సరాలు కూడా కొనసాగే అవకాశం వుంది. అయితే దీనివల్ల మరణాలు చాలా అరుదు.

దాల్ సరస్సులో అగ్ని ప్రమాదం

ముగ్గురు పర్యాటకుల సజీవ దహనం

- ఐదు హౌస్ బోట్ల దగ్ధం

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ఉన్న ప్రపంచ ప్రఖ్యాత దాల్ సరస్సు వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు పర్యాటకులు సజీవ దహనమయ్యారు. శనివారం తెల్లవారుజామున ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో ఐదు హౌస్‌బోట్లు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదం జరిగిన కొన్ని గంటల తరువాత దగ్ధమైన సఫీనా అనే హౌస్‌బోట్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన ముగ్గురు పర్యాటకుల మృతదేహాలను గుర్తించారు. దాల్ సరస్సులోని ఘాట్ నంబర్9 సమీపంలోని ఒక హౌస్‌బోట్‌లో ముందుగా మంటలు చెలరేగాయని, చాలా వేగంగా ఇతర బోట్లను చుట్టుముట్టిందని పోలీసులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.



బిజినెస్

తెలుగు రాష్ట్రాల్లో ప్రయివేటుకు గోదాములు

- సిడబ్ల్యుసితో నైట్ ఫ్రాంక్ ఒప్పందం



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్య (పిపిపి) విధానంలో గోదాముల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (సిడబ్ల్యుసి)తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సేవల సంస్థ నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. ఈ భాగస్వామ్యంలో తెలంగాణలోని 2 ప్రాంతాలు, ఆంధ్రప్రదేశ్‌లోని 4 ప్రాంతాలు సహా దేశంలోని మొత్తం 54 ప్రదేశాల్లో వేర్ హౌసింగ్‌లను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగా గోదాము సదుపాయాల విస్తరణ చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎపిలోని పెదకాకాని, రాయనపాడు, అనకాపల్లి, నెల్లూరుల్లో గోదాములను ఏర్పాటు చేయనుంది. ఇందుకు సంబంధించిన స్థలాలను సిడబ్ల్యుసి ఎంపిక చేసిందని వెల్లడించింది. ఈ గోదాముల ప్రాజెక్టు వ్యయం రూ.181.33 కోట్లుగా అంచనా వేసింది. తెలంగాణలో వరంగల్, నాంపల్లిలో కొత్త గోదాములు ఏర్పాటు చేయనుంది. వీటి నిర్మాణానికి రూ.71.16 కోట్లుగా అంచనా వేసింది. గోదాముల నిర్మాణాలు, నిర్వహించాలని భావించే రియల్ ఎస్టేట్ వర్గాలకు మంచి అవకాశమని నైట్ ఫ్రాంక్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గులామ్ జియా తెలిపారు. నేషనల్ మానిటైజేషన్ ప్లాన్ కింద, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఈ గోదాములను 45 ఏళ్ల పాటు పిపిపి పద్ధతిలో ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పగించనుంది.

రూ.50వేల కోట్ల పసిడి వ్యాపారం

- ధన్‌తేరస్ వేళ అమ్మకాలు

న్యూఢిల్లీ : ధన త్రయోదశి సందర్భంగా దేశవ్యాప్తంగా బంగారం రిటైల్ అమ్మకాలు భారీగా జరిగాయి. శుక్రవారం ఒక్క రోజులోనే దేశ వ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో రూ.50వేల కోట్లకు పైగా వ్యాపారం నమోదయ్యిందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సిఎఐటి) వెల్లడించింది. ఇందులో ఒక ఢిల్లీలోనే రూ.5,000 కోట్ల విలువైన క్రయ, విక్రయాలు జరిగాయి. గతేడాది ధన త్రయోదశి సమయంలో రూ.35వేలకోట్ల వ్యాపారం జరిగిందని సిఎఐటి తెలిపింది. ఈ ఏడాది మెరుగైన వృద్ధి చోటు చేసుకుందని సిఎఐటి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే 43 శాతం అధిక అమ్మకాలు నమోదయ్యాయని వెల్లడించారు. అదే విధంగా రూ.5,000 కోట్ల విలువైన వాహనాలు, రూ3వేల కోట్ల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, రూ.300 కోట్ల పూజా సామగ్రి అమ్మకాలు జరిగాయన్నారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల విక్రయాలు గతేడాది కంటే 15 నుంచి 20 శాతం ఎక్కువగా జరిగాయన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల చిన్న, పెద్ద ఆభరణాల వ్యాపారులున్నారన్నారని ఆల్ ఇండియా జ్యువెలర్స్ అండ్ గోల్డ్ స్మిత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ అరోరా తెలిపారు. ధన్‌తేరస్‌లో 41 టన్నుల బంగారం, 400 టన్నుల వెండి ఆభరణాలు, నాణేలు అమ్ముడయ్యాయని వెల్లడించారు.

నేడు ముహురత్ ట్రేడింగ్

సాయంత్రం 6 గంటలకు ప్రారంభం

ముంబయి : దీపావళి పండుగ సందర్భంగా స్టాక్ మార్కెట్లలో ముహురత్ ట్రేడింగ్ జరగనుంది. పండగ రోజున పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయనే విశ్వాసంతో ఇన్వెస్టర్లు స్టాక్స్‌ను కొనుగోలు చేసే ఆనవాయితి ఉంది. దీపావళి పండుగ ఆదివారం రావడంతో సెలవు దినం అయినప్పటికీ బిఎస్‌ఇలో ఎప్పటి తరహాలోనే గంట సేపు ట్రేడింగ్ జరగనుంది. సాయంత్రం 6 గంటల నుంచి 7.15 వరకు ముహురత్ ట్రేడింగ్ జరగనుందని బిఎస్‌ఇ వెల్లడించింది. ఇందులో 15 నిమిషాలు ప్రీ మార్కెట్ సెషన్ ఉంటుంది. ఈక్విటీ, కమోడిటీ డెరివేటివ్‌లు, కరెన్సీ డెరివేటివ్‌లు, ఈక్విటీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్‌లు, సెక్యూరిటీల లెండింగ్ అండ్ బారోయింగ్ తదితర విభాగాల్లో ట్రేడింగ్‌కు వీలుంటుంది. గత పది ముహూర్తపు ట్రేడింగ్ సెషన్‌లలో ఏడుసార్లు స్టాక్ మార్కెట్‌లు లాభాలను నమోదు చేయగా.. మూడు సార్లు ప్రతికూలతను చవి చూశాయి.

గతేడాదిలో 9% వృద్ధి

గతేడాది దీపావళి నుంచి ఇప్పటి వరకు భారత ఈక్విటీ మార్కెట్లు 9 శాతానికి అటూ, ఇటుగా లాభపడ్డాయి. ఒక దీపావళి నుంచి తదుపరి దీపావళి వరకు ట్రేడింగ్ కాలాన్ని సంవత్‌గా వ్యవహరిస్తారు. 2079 సంవత్ ట్రేడింగ్ శుక్రవారంతో పూర్తయింది. ఈ ఏడాది 2080 సంవత్ ప్రారంభం కానుంది. గడిచిన ఏడాదిలో సెన్సెక్స్ 5,073.02 పాయింట్లు లేదా 8.47 శాతం, నిఫ్టీ 1,694 పాయింట్ల 9.55 శాతం చొప్పున రాణించాయి. చొప్పున లాభాలు నమోదు చేశాయి. ఇదే సమయంలో బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.43.81 లక్షల కోట్లు పెరిగి రూ.320.29 లక్షల కోట్లకు చేరింది.

హెచ్చు చమురు ధరలపై ఫిచ్ హెచ్చరిక

న్యూఢిల్లీ : అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోసే అవకాశాలున్నాయని అమెరికన్ రేటింగ్ సంస్థ హెచ్చరించింది. అధిక ద్రవ్యోల్బణంతో 2024లో గ్లోబల్ జిడిపి 0.4 శాతం, 2025లో 0.1 శాతం తగ్గిపోయే అవకాశం ఉందని విశ్లేషించింది. సరఫరాల్లో లోపాలతో 2024లో బ్యారెల్ చమురు ధర 120 డాలర్లుగా, 2025లో 100 డాలర్లుగా ఉండొచ్చని అంచనా వేసింది.

బిఎస్ఇ లాభాలు నాలుగు రెట్ల వృద్ధి

ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో బాంబే స్టాక్ ఎక్స్చేంజీ (బిఎస్ఇ) నికర లాభాలు నాలుగు రెట్లు పెరిగి రూ.118.41 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.29.39 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.197.72 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ2లో రూ.314.51 కోట్లకు పెరిగాయి. సంస్థ వ్యయాలు మాత్రం యథాతథంగా రూ.204 కోట్లుగా నమోదయ్యాయి.

ఐటి ఉద్యోగాల కల్పనలో హైదరాబాద్ టాప్

హైదరాబాద్ : ఐటి ఉద్యోగాల కల్పనలో దేశంలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం కెఎల్ యూనివర్సిటీ బోరంపేట క్యాంపస్‌లో ఆపిల్ ఇన్నోవేషన్ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. కెఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో డిసెంబర్ నెల 15 నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలు, మెరిట్ విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాల కాలంలో 6 లక్షల ఐటి ఉద్యోగాలను అందించామన్నారు. పారిశ్రామిక రంగంలో మరో 24 లక్షల ఉద్యోగాలను కల్పించామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాట్లకు కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తద్వారా హైదరాబాద్ నగరం అనేక రంగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ పార్థసారధి వర్మ, బోరంపేట క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు, అజీజ్ నగర్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





ప్రపంచకప్‌లో నేడు
భారత్ X నెదర్లాండ్స్
వేదిక : బెంగళూర్
సమయం : రాత్రి 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

హైదరాబాద్‌లో భారత్, అఫ్గాన్ టీ20?

హైదరాబాద్ : 2024 జనవరి హైదరాబాద్ క్రికెట్ ప్రియులకు మరింత కిక్ ఇవ్వనుంది. జనవరి 25 నుంచి భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు హైదరాబాద్‌లో జరుగనుండగా.. ఇప్పుడు మరో మ్యాచ్‌కు సైతం ఉప్పల్ వేదిక కానుంది. డిసెంబర్ 3న హైదరాబాద్‌లో జరగాల్సిన భారత్, ఆస్ట్రేలియా చివరి టీ20 మ్యాచ్ బెంగళూర్‌కు మార్చారు. జనవరి 17న బెంగళూర్‌లోని జరగాల్సిన భారత్, అఫ్గనిస్థాన్ మూడో టీ20 మ్యాచ్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. ఇక్కడి మ్యాచ్‌ను భద్రతా కారణాలతో బెంగళూర్‌కు తరలించగా.. అక్కడి మ్యాచ్‌ను హైదరాబాద్‌కు కేటాయించేందుకు బీసీసీఐ ఆలోచన చేస్తోందని సమాచారం.

లక్ష్యం 9-0

టైటిల్ ఫేవరేట్, ఆతిథ్య టీమ్ ఇండియా ప్రపంచకప్ గ్రూప్ దశను అజేయంగా ముగించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. 2023 ప్రపంచకప్ గ్రూప్ దశలో ఎనిమిది విజయాలతో అగ్రస్థానంలో దూసుకెళ్తోన్న భారత్.. నేడు చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో తలపడనుంది. న్యూజిలాండ్‌తో వాంఖడెలో సెమీఫైనల్ సవాల్‌కు సన్నద్ధమవుతూనే నేడు డచ్‌పై ధనాధన్‌కు రోహిత్‌సేన రెఢీ అవుతోంది. భారత్, నెదర్లాండ్స్ ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచ్ నేడు.

- నెదర్లాండ్స్‌తో భారత్ ఢీ నేడు
- తొమ్మిదో విజయంపై భారత్ గురి
- గిల్, సూర్యపై ఫోకస్
- మ॥2 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

నవతెలంగాణ-బెంగళూర్

2023 ఐసీసీ ప్రపంచకప్ వేటను అద్భుతంగా సాగిస్తున్న టీమ్ ఇండియా.. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో నేడు పసికూన నెదర్లాండ్స్‌తో తలపడనుంది. అగ్ర జట్లను పిండి చేసి సగర్వంగా సెమీఫైనల్లో అడుగుపెట్టిన భారత్ నేడు నామమాత్రపు మ్యాచ్‌లో పరుగుల వరదపై దృష్టి నిలిపింది. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్, ఎక్స్ ఫ్యాక్టర్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌లు పరుగుల వేటలో మెరువాలని జట్టు మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. బుమ్రా, కుల్దీప్‌లకు విశ్రాంతి లభించనున్న తరుణంలో అశ్విన్, ప్రసిద్ కృష్ణలు చిన్నస్వామిలో బంతి అందుకునే అవకాశం కనిపిస్తోంది. దక్షిణాఫ్రికా, శ్రీలంకపై విజయాలు సాధించిన నెదర్లాండ్స్ ఇతర మ్యాచుల్లోనూ మెప్పించింది. నేడు భారత్‌తో మ్యాచ్‌లోనూ అభిమానుల హృదయాలకు హత్తుకునే ఆటతీరుతో రాణించాలని డచ్ శిబిరం ఆశిస్తోంది.



శుభ్‌మన్ దంచేనా..?

2023 ఐసీసీ ప్రపంచకప్‌లో పరుగుల మోత మోగించిన టాప్-3 బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ ఉంటాడని అభిమానులు, క్రికెట్ పండితులు అంచనా వేశారు. ఈ ఏడాది వన్డే ఫార్మాట్‌లో భీకర ఫామ్‌లో ఉన్న గిల్ అదే జోరులో వరల్డ్‌కప్‌కు వచ్చాడు. కానీ ఆరంభంలోనే డెంగీ జ్వరం బారిన పడిన శుభ్‌మన్ గిల్ తొలి రెండు మ్యాచులకు దూరమయ్యాడు. డెంగీ జ్వరం కారణంగా బరువు తగ్గిన గిల్.. ఆరు ఇన్నింగ్స్‌ల్లో రెండు అర్థ సెంచరీలే సాధించాడు. గిల్ నుంచి అభిమానులు, జట్టు మేనేజ్‌మెంట్ ఆశించింది ఇది కాదు. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి పరుగుల వరదలో గిల్ వైఫల్యం పెద్దగా కనిపించటం లేదు. కానీ కీలక సెమీఫైనల్స్ ముంగిట శుభ్‌మన్ గిల్ తనదైన జోరు అందుకోవటం భారత్‌కు కీలకం. పరుగుల వేటలో గిల్ సైతం దంచికొట్టడం మొదలుపెడితే ప్రత్యర్థులకు పగలే చుక్కలు కనిపించటం ఖాయం. ఇక డచ్‌తో మ్యాచ్‌లో ప్రణాళికలు, వ్యూహం పరంగా టీమ్ ఇండియాలో ఎటువంటి మార్పులు ఉండబోవు. కానీ బౌలింగ్ విభాగంలో ఏమైనా మార్పులు చేసే అవకాశం లేకపోలేదు. రవిచంద్రన్ అశ్విన్, ప్రసిద్ కృష్ణలు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సెమీఫైనల్ ముంగిట విలువైన మ్యాచ్ ప్రాక్టీస్‌కు దూరం కావటం సైతం అంతి మంచిది కాదు. బుమ్రా, షమి సహా కుల్దీప్ యాదవ్ విశ్రాంతి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. దీంతో నేడు భారత్ తుది జట్టు కూర్పుపై కాస్త ఆసక్తి నెలకొంది.

మళ్లీ కివీస్‌తోనే సెమీస్

2023 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా సెమీఫైనల్ ప్రత్యర్థి ఖరారైంది. 2019 ప్రపంచకప్ సెమీఫైనల్లో భారత జట్టుకు గుండెకోత మిగిల్చిన న్యూజిలాండ్ మరోసారి సెమీఫైనల్లో సవాల్ విసరనుంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన భారత్‌తో నాల్గో స్థానంలో నిలిచిన కివీస్ తలపడనుంది. 2, 3 స్థానాల్లో నిలిచిన దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మరో సెమీఫైనల్లో ఢీకొట్టనున్నాయి. 2019 ప్రపంచకప్ సెమీస్, 2021 ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో భారత్‌కు భంగపాటు మిగిల్చిన న్యూజిలాండ్‌పై తీయని ప్రతీకారం తీర్చుకునేందుకు టీమ్ ఇండియా సైతం సిద్ధమవుతోంది. భారత్, న్యూజిలాండ్ తొలి సెమీఫైనల్ నవంబర్ 15న వాంఖడెలో.. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా సెమీస్ పోరు నవంబర్ 16న కోల్‌కత ఈడెన్‌గార్డెన్స్‌లో జరుగనున్నాయి.

ఉత్సాహంగా డచ్

నెదర్లాండ్స్ ఈ ప్రపంచకప్‌లో ఆకట్టుకునే ప్రదర్శనే చేసింది. అగ్ర జట్టు దక్షిణాఫ్రికాపై, మాజీ చాంపియన్ శ్రీలంకపై నెదర్లాండ్స్ విజయాలు సాధించింది. ఆ జట్టు బౌలర్లు, బ్యాటర్లు మంచి పోరాట పటిమ కనబరిచారు. పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచినా.. డచ్ జట్టు గర్వపడే ప్రదర్శనే చేసింది. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో నేడు టైటిల్ ఫేవరేట్ టీమ్ ఇండియాతో తలపడనుంది. భారత్‌తో విజయం గురించి ఆలోచన చేయకపోయినా.. అగ్రజట్టుకు గట్టి పోటీ ఇవ్వాలనే పట్టుదల మాత్రం నెదర్లాండ్స్‌లో కనిపిస్తోంది. సైబ్రాండ్, స్కాట్ ఎడ్వర్డ్స్‌లకు తోడు బారెసి, మాక్స్ ఒబెడ్‌లు మెరిస్తే ఆ జట్టు మంచి స్కోరు సాధించే అవకాశం ఉంది. మేటి జట్ల బ్యాటర్లనే వణికించిన భారత పేసర్లు, స్పిన్నర్ల ముందు నెదర్లాండ్స్ ఎన్ని ఓవర్లు నిలుస్తుందనే అనుమానం సైతం లేకపోలేదు. తెలుగు క్రికెటర్ తేజ నిడమనూరు మాతృ దేశంపై మెరుపుల కోసం ఎదురు చూస్తున్నాడు.

పిచ్, వాతావరణం

చిన్న బౌండరీల చిన్నస్వామిలో నేడు పరుగుల మోత మోగనుంది. ఇక్కడ పాకిస్థాన్‌పై ఆస్ట్రేలియా 367 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ ఏకంగా 401 పరుగులు చేసింది. టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేస్తే మరోసారి భారీ స్కోరు నమోదు కావటం ఖాయమే. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. భారత్, నెదర్లాండ్స్ మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ సమాచారం.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్.

నెదర్లాండ్స్ : మాక్స్ ఒబెడ్, వెస్లీ బారెసి, కొలిన్ ఆకర్‌మాన్, సైబ్రాండ్, స్కాట్ ఎడ్వర్డ్స్, బాస్ డి లెడె, తేజ నిడమనూరు, లొగాన్ వాన్ బీక్, వాండర్ మెర్వె, ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరన్.



మార్ష్ మోత

- అజేయంగా 177 బాదిన మిచెల్ మార్ష్
- బంగ్లాదేశ్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం
- గ్రూప్ దశలో ఏడో విజయంతో సెమీస్‌కు
- ఐసీసీ 2023 ప్రపంచకప్

నవతెలంగాణ-పుణె

ప్రపంచకప్ గ్రూప్ దశను ఆస్ట్రేలియా అద్భుతంగా ముగించింది. పుణెలో శనివారం జరిగిన గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతో అదిరే విజయం సాధించింది. 307 పరుగుల లక్ష్యాన్ని 44.4 ఓవర్లలో మరో 32 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. గ్రూప్ దశలో ఏడు విజయాలతో పాయింట్ల పట్టికలో టాప్-3లో నిలిచింది. ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో సెమీఫైనల్ పోరుకు రంగం సిద్ధం చేసుకుంది. ఛేదనలో టాప్ ఆర్డర్ బ్యాటర్ మిచెల్ మార్ష్ (177 నాటౌట్, 132 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లు) అజేయ శతకంతో చెలరేగాడు. స్టీవ్ స్మిత్ (63 నాటౌట్, 64 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), డెవిడ్ వార్నర్ (53, 61 బంతుల్లో 6 ఫోర్లు) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 306 పరుగులు చేసింది. తౌహిద్ హృదయ్ (74, 79 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), నజ్ముల్ శాంటో (45, 57 బంతుల్లో 6 ఫోర్లు) రాణించారు. గ్రూప్ దశలో ఏడో పరాజయంతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచిన బంగ్లాదేశ్ సెమీఫైనల్స్‌కు దూరమైనా.. ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించనుంది. ఆసీస్ బ్యాటర్ మిచెల్ మార్ష్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

మార్ష్ ధనాధన్

అఫ్గనిస్థాన్‌పై అసమాన విజయం ఉత్సాహంలో ఉన్న ఆస్ట్రేలియా.. బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించింది. సెమీస్ బెర్త్ ఖాయం కావటంతో గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో మోత మోగించింది. ధనాధన్ ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (10) నిరాశపరిచినా.. డ్యాషింగ్ ఓపెనర్ డెవిడ్ వార్నర్ (53)తో కలిసి మిచెల్ మార్ష్ (177 నాటౌట్) అదరగొట్టాడు. వార్నర్, మార్ష్ జోడీ రెండో వికెట్‌కు 120 పరుగులు జోడించింది. ఆరు ఫోర్లతో వార్నర్ 52 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. మిచెల్ మార్ష్ ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 37 బంతుల్లోనే ఫిఫ్టీ మార్క్ చేరుకున్నాడు. డెవిడ్ వార్నర్ నిష్క్రమించినా.. స్టీవ్ స్మిత్ (63 నాటౌట్) జతగా పని ముగించాడు. 11 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 87 బంతుల్లోనే సెంచరీ బాదిన మార్ష్.. 150 మార్క్‌ను 16 ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 117 బంతుల్లోనే అందుకున్నాడు. మరోవైపు స్మిత్ సైతం మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 55 బంతుల్లో అర్థ సెంచరీ నమోదు చేశాడు. మూడో వికెట్‌కు స్మిత్, మార్ష్ జోడీ అజేయంగా 175 పరుగులు జోడించారు. మిచెల్ మార్ష్ దెబ్బకు బంగ్లాదేశ్ బౌలర్లు బెంబేలెత్తారు. టస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్‌లు చెరో వికెట్ పడగొట్టారు.

స్కోరు వివరాలు

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ : 306/8 (నజ్ముల్ 45, హృదయ్ 74, సీన్ అబాట్ 2/61, జంపా 2/32)

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ : 307/2 (డెవిడ్ వార్నర్ 53, మిచెల్ మార్ష్ 177, స్మిత్ 63, టస్కిన్ అహ్మద్ 1/61)

హృదయ్ మెరువగా

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్ మంచి స్కోరు సాధించింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు అందరూ సమిష్టిగా పరుగులు జోడించారు. ఓపెనర్లు హసన్ (36), లిటన్ దాస్ (36) సహా నజ్ముల్ (45), మహ్మదుల్లా (32) మెరిశారు. తౌహిద్ హృదయ్ (74) అర్థ సెంచరీతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. టాప్-5 బ్యాటర్లు మెరిసినా.. లోయర్ ఆర్డర్‌లో ఆశించిన ప్రదర్శన రాలేదు. ముష్ఫికర్ (21), మెహిది మిరాజ్ (29) వేగంగా ఆడలేకపోయారు. 330-340 పరుగులు చేసేలా కనిపించిన బంగ్లాదేశ్ చివరి పది ఓవర్లలో కాస్త నెమ్మదించింది. 306 పరుగులతో సరిపెట్టుకుంది. ఆసీస్ బౌలర్లలో సీన్ అబాట్, ఆడం జంపా చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. మార్కస్ స్టోయినిస్ ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. మార్నస్ లబుషేన్ రెండు మెరుపు రనౌట్లతో బంగ్లాదేశ్ టాప్ ఆర్డర్ దూకుడుకు బ్రేక్ వేయగా.. అబాట్ సైతం ఓ రనౌట్‌లో భాగం పంచుకున్నాడు.

సెమీస్‌లో నర్సింహారెడ్డి జోడీ



హైదరాబాద్ : హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ సంఘం (హెచ్‌ఓటీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ జాతీయ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో నంద్యాల నర్సింహారెడ్డి, నీల్‌కాంత్ జోడీ జోరు కొనసాగుతోంది. పురుషుల 50 ప్లస్ డబుల్స్ విభాగంలో నంద్యాల, నీల్‌కాంత్‌లు అలవోకగా సెమీఫైనల్లో అడుగుపెట్టారు. శనివారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో శ్రీధర్, బాలరాజు జోడీపై 8-5తో గెలుపొందిన నర్సింహారెడ్డి, నీల్‌కాంత్‌లు టైటిల్‌కు మరింత చేరువయ్యారు!. చంద్రశేఖర్ రెడ్డి, ఎల్. శ్రీధర్ సైతం 8-3తో శ్రీనివాస్, వెంకట్‌పై గెలుపొంది సెమీస్‌లో అడుగుపెట్టారు. మెన్స్ సింగిల్స్ విభాగంలో ఈశ్వర్ సాయి 8-4తో విశాఖ్‌పై, కన్నన్ 8-0తో హనుమాన్ రాముపై గెలుపొంది 30 ప్లస్ విభాగంలో సెమీస్‌కు చేరారు. 40 ప్లస్ సింగిల్స్‌లో అఫ్రోజ్ 8-1తో రవిని, నర్సింహులు 8-1తో వి. ప్రకాశ్‌ను ఓడించి సెమీస్‌లో ప్రవేశించారు. 50 ప్లస్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్స్‌లో చంద్రశేఖర్ రెడ్డి 8-5తో సుధాకర్‌పై, నీల్‌కాంత్ 8-0తో జి. శ్రీనివాస్‌పై, వెంకట మూర్తి 8-4తో శివ రామరాజుపై విజయం సాధించారు. 60 ప్లస్ సింగిల్స్‌లో మెహర్ ప్రకాశ్ 8-3తో అర్జున్‌ను.. రామి రెడ్డి 8-3తో కె.పి రావును ఓడించగా.. 70 ప్లస్ సింగిల్స్‌లో అంకయ్య 9-3తో రాజరత్నంను, వి. గజపతి 9-2తో రాజగోపాలన్‌పై విజయం సాధించి సెమీస్‌లో కాలుమోపారు.

విలక్షణ నటుడు చంద్రమోహన్ కన్నుమూత

చంద్రమోహన్..

తెలుగు చలన చిత్ర సీమలో దాదాపు ఐదున్నర దశబ్దాలుగా భిన్న పాత్రలు, సినిమాలతో అలరించిన విలక్షణ నటుడు. లక్కీ హీరోగా పేరొందిన ఆయన 175 చిత్రాల్లో హీరోగా నటించగా, మొత్తంగా 932 చిత్రాల్లో విలక్షణ పాత్రల్లో నటించి సినిమాతో సుదీర్ఘ ప్రయాణం చేశారు. తెలుగుతోపాటు తమిళంలో ఐదు చిత్రాలు, కన్నడ, మలయాళ భాషల్లో ఒక్కొక్క చిత్రంలో నటించిన చంద్రమోహన్ ఇకలేరనే వార్తతో తెలుగు చిత్ర సీమ శోక సంద్రంలో మునిగిపోయింది.
ఇంత పొట్టిగా ఉన్నాడు హీరో అవుతాడా అని నవ్విన వాళ్ళందరికి దీటైన సమాధానం చెబుతూ సాగిన చంద్రమోహన్ సినీ జీవిత విశేషాల పరంపరని ఓసారి చూద్దాం..



■ చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్‌రావు. 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కలలో మల్లంపల్లి వీరభద్రశాస్త్రి, శాంభవి దంపతులకు జన్మించారు. బాపట్లలో అగ్రికల్చర్ బీఎస్సీ చదివారు. చదువుకునే రోజుల నుంచే నాటకాలు వేయడంలో ఆయన దిట్ట. సినిమా రంగంపై మనసు మరలడంతో మద్రాసు వెళ్లి సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నించారు.

■ ఆరంభంలోనే బిఎన్‌రెడ్డి వంటి మేటి దర్శకుని దృష్టిలో పడ్డారు. ఆయనే చంద్రశేఖర్‌కు చంద్రమోహన్ అని నామకరణం చేశారు. బిఎన్‌రెడ్డి తెరకెక్కించిన 'రంగులరాట్నం' (1966) చిత్రంతో హీరోగా చంద్రమోహన్ పరిచయం అయ్యారు. ఈ సినిమాలోని ఆయన నటనకు మంచి పేరుతోపాటు నంది అవార్డు కూడా అందుకున్నారు. అయితే దాదాపు మూడేళ్ళ వరకు ఆయనకి హీరోగా ఏ అవకాశమూ రాకపోవడంతో చిన్న చిన్న పాత్రల్లో నటించాల్సి వచ్చింది. హీరో వేషం ఇచ్చి నిలబెడదామని కొంతమంది దర్శక, నిర్మాతలు ప్రయత్నించిన లాభం లేకపోయింది. చివరకు ఆయన అన్నయ్య కె.విశ్వనాథ్ ధైర్యం చేసి 'సిరిసిరిమువ్వ' చిత్రంలో హీరోగా అవకాశం ఇచ్చారు. హీరోగా చంద్రమోహన్ జీవితానికి ఈ చిత్రం తిరిగి నాంది పలికింది. ఆ తర్వాత 'పదహారేళ్ల వయసు' చిత్రంలో అవకాశం రావడంతో హీరోగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలిగి, ఇక వెనుదిరిగి చూసుకోలేదు.

సినిమా జీవితం చాలా నేర్పింది. పేరు, డబ్బు, రిలేషన్స్.. ఏవీ శాశ్వతం కాదు అని, ఆర్థికంగా జాగ్రత్త పడకపోతే వచ్చే దైన్యం దుర్భరంగా ఉంటుందని తెలియజేసింది. నమ్మక ద్రోహులకు దూరంగా ఉండాలనీ చెప్పింది. ఎప్పటికీ చెప్పుకోలేని చేదు నిజాలు గుండెల్లో ఎలా దాచుకోవాలో కూడా అలవాటు చేసింది.
- చంద్రమోహన్

రంగులరాట్నం (1966), సుఖదుఃఖాలు (1967), ఆత్మీయులు (1969), బొమ్మా బొరుసా (1971), కాలం మారింది (1972), జీవన తరంగాలు (1973), అల్లూరి సీతారామరాజు (1974), ఓ సీత కథ (1974), దేవదాసు (1974), ప్రాణం ఖరీదు (1978), సిరిసిరిమువ్వ (1978), సీతామాలక్ష్మి (1978), పదహారేళ్ళ వయసు (1978),. తాయారమ్మ బంగారయ్య (1979), శంకరాభరణం (1979), శుభోదయం (1980), రాధా కళ్యాణం (1981), ముగ్గురు మిత్రులు (1985), చందమామ రావే (1987), అల్లుడు గారు (1990), ఆదిత్య 369 (1991), ఆమె (1994), నిన్నే పెళ్ళాడతా (1996), పాపే నా ప్రాణం (2000), చెప్పాలని ఉంది (2001), డార్లింగ్ డార్లింగ్ (2001), శుభాశీస్సులు (2001), మన్మధుడు (2002), 7/జీ బృందావన్ కాలనీ (2004), వర్షం (2004), నేనుసైతం (2004), అతనొక్కడే (2005), పౌర్ణమి (2006) వంటి తదితర ఎన్నో చిత్రాల్లో ఆయన పోషించిన భిన్న పాత్రలు ప్రేక్షకుల్ని విశేషంగా అలరించాయి.

■ ఝుమ్మంది నాదం (సిరిసిరి మువ్వ), మావిచిగురు తినగానే (సీతామాలక్ష్మి), మేడంటే మేడా కాదు (సుఖ దు:ఖాలు), కలనైనా క్షణమైనా (రాధాకళ్యాణం), మల్లెకన్న తెల్లన (ఓ సీత కథ), సామజవరాగమనా (శంకరాభరణం), పక్కింటి అమ్మాయి పరువాల (పక్కింటి అమ్మాయి), బాబా... సాయిబాబా (షిర్డీసాయి బాబా మహత్యం) వంటితర పాటలెన్నో ఇప్పటికీ మారుమోగుతూనే ఉన్నాయి.


■ కళాతపస్వి కె.విశ్వనాథ్, గాన గంధర్వుడు ఎస్.పి.బాలసుబ్రమణ్యం.. చంద్రమోహన్ ..ఈ ముగ్గురూ అక్కాచెల్లెళ్ల పిల్లలు. తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన 'శంకరాభరణం' చిత్రానికి ఈ ముగ్గురూ కలిసి పనిచేయడం విశేషం. చంద్రమోహన్‌కి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మేనల్లుడు. ఆయన నిర్మించిన 'చిన్నోడు - పెద్దోడు' చిత్రంలో చంద్రమోహన్ నటించారు.

■ 'పదహారేళ్ల వయసు', సిరిసిరి మువ్వ' సినిమాలకు ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డులు, 1987లో 'చందమామ రావే' సినిమాకు ఉత్తమ కమెడీయన్‌గా నంది అవార్డు, 2005లో 'అతనొక్కడే' సినిమాకు ఉత్తమ సహాయనటుడిగా నంది అవార్డు అందుకున్నారు.

■ భార్య జలంధర, రచయిత్రి. డాక్టర్ గాలి బాలసుందరరావు ఏకైక కూతురు ఆమె. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్దమ్మాయి మధుర మీనాక్షి అమెరికాలో, రెండో అమ్మాయి మాధవి చెన్నైలో ఉంటున్నారు.







'రంగుల రాట్నం' చిత్రంలోని ఓ పాటలో వాణిశ్రీతో కలిసి చంద్రమోహన్





■ ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబు ... ఇలా దిగ్గజ కథానాయకులతోనూ నటించారు. చంద్రమోహన్‌కి శోభన్‌బాబు మంచి ఫ్రెండ్, గైడ్ కూడా. చంద్రమోహన్ హస్తవాసి మంచిదని ఆస్తి కొన్న ప్రతిసారీ తన దగ్గర శోభన్‌బాబు పదివేలు తీసుకొనేవారట. అలాగే కృష్ణ, విజయనిర్మల పెళ్లి జరిగింది కూడా చంద్రమోహన్ సారథ్యంలోనే.

■ చంద్రమోహన్ పక్కన నటించిన దాదాపు 60 మంది కథానాయికల్లో అత్యధికులు అగ్ర స్థానానికి చేరుకున్నారు. శ్రీదేవి, జయప్రద, జయసుధ, విజయనిర్మల, వాణిశ్రీ, మంజుల, చంద్రకళ, రాధిక, ప్రభ, విజయశాంతి, తాళ్లూరి రామేశ్వరి.. ఇలా ఎంతమందికో చంద్రమోహన్ తొలి హీరో. అలాగే లక్ష్మి, వాణిశ్రీ, రాధిక, మాధవి, జయప్రద, విజయ శాంతి.... ఇలా చాలా మంది హీరోయిన్లతో నటించారు. 'రాఖీ' చిత్రంలో ఎమోషనల్ సీన్ చేస్తున్నప్పుడు గుండెపోటు రావడం, అలాగే అనారోగ్యం కారణంగా 'దువ్వాడ జగన్నాథం' షూటింగ్ వాయిదా పడటంతో తన వల్ల నిర్మాతలు ఇబ్బంది పడకూడదని నటనకు రిటైర్‌మెంట్ తీసుకున్నారు. గోపీచంద్ హీరోగా నటించిన 'ఆక్సిజన్' (2017)లో చంద్రమోహన్ చివరి సారిగా నటించారు.

నవచిత్రం

సినీ పరిశ్రమకు తీరని లోటు



విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతితో చిత్ర పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి సంతాపం ప్రకటిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్‌తోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

'సిరిసిరిమువ్వ, శంకరాభరణం, రాధాకళ్యాణం, నాకూ పెళ్ళాం కావాలి.. లాంటి అనేక ఆణిముత్యాల్లాంటి చిత్రాల్లో తన వైవిధ్య నటనా కౌశలం ద్వారా తెలుగు వారి మనస్సులో చెరగని ముద్ర వేసిన సీనియర్ నటులు, కథనాయకులు చంద్రమోహన్ ఇక లేరని తెలియడం ఎంతో విషాదకరం. నా తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు'లో ఒక మూగవాడి పాత్రలో అత్యద్భుతమైన నటన ప్రదర్శించారాయన. ఆ సందర్భంగా ఏర్పడిన మా తొలి పరిచయం, ఆ తర్వాత మంచి స్నేహంగా, మరింత గొప్ప అనుబంధంగా మారింది. ఆయన సాన్నిహిత్యం ఇక లేకపోవటం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. **- చిరంజీవి**

తెలుగు సినీ కళామతల్లి ముద్దుబిడ్డ, సంపూర్ణ నటుడు చంద్రమోహన్ పరమపదించడం ఎంతో విషాదకరం. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు. సాంఘిక, పౌరాణిక పాత్రల పోషణలో ఆయన మేటి. నాన్న గారితో కలసి యుగపురుషుడు, నిండుదంపతులు, ధనమా? దైవమా? ఇలా ఎన్నో చిత్రాలలో చక్కని పాత్రలు పోషించారు. ఆయనతో కలసి ఎన్నో చిత్రాలలో నేనూ పని చేయడం గొప్ప అనుభూతి. ఆదిత్య 369 చిత్రంలో చంద్రమోహన్ తెనాలి రామకృష్ణ కవిగా పోషించిన పాత్ర మరపురానిది. తెలుగు చిత్ర సీమకు ఆయన అందించిన సేవలు అనిర్వచనీయం. పరిశ్రమకు ఆయన లేని లోటు తీరనిది. ఆయన ఎప్పటికీ ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారు. **- బాలకృష్ణ**

చంద్రమోహన్ మృతి చెందారని బాధపడ్డా. ఆయనతో పలు చిత్రాల్లో నటించా. **- వెంకటేష్**

చంద్రమోహన్ కన్నుమూశారని తెలిసి ఆవేదన చెందాను. ఆయన్ని తెరపై చూడగానే మనకు ఎంతో పరిచయం ఉన్న వ్యక్తినో, మన బంధువునే చూస్తున్నట్లు అనిపించేది. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తనదైన నటనను చూపించారు. 'పదహారేళ్ళ వయస్సు, సిరిసిరి మువ్వ, సీతామాలక్ష్మి, రాధా కళ్యాణం' లాంటి చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించారు. శ్రీ షిర్డిసాయిబాబా మహత్యంలో నానావళిగా ఆయన గుర్తుండిపోతారు. ఆయనతో మా కుటుంబానికి స్నేహసంబంధాలు ఉన్నాయి. అన్నయ్య చిరంజీవితో కలిసి 'చంటబ్బాయి, ఇంటిగుట్టు' లాంటి చిత్రాల్లో నటించారు. నా తొలి చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి', తమ్ముడు చిత్రంలో మా ఇద్దరి మధ్య అలరించే సన్నివేశాలుంటాయి. 900కి పైగా చిత్రాల్లో నటించారు. తెలుగు ప్రేక్షకులలో అన్ని తరాల వారికి చేరువయ్యారు. **- పవన్‌కళ్యాణ్**

ఎన్నో దశాబ్దాలుగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి, తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న చంద్రమోహన్ అకాల మరణం బాధాకరం. **- ఎన్టీఆర్**

విలక్షణ నటుడు చంద్రమోహన్ మృతి సినీ జగత్తుకు తీరని లోటు. **- కళ్యాణ్‌రామ్**



పోషకాల ఫలం

సీతాఫలంలో పుష్కలంగా పోషకాలుంటాయి. విటమిన్ సి, ఏ, పొటాషియం, మెగ్నీషియం ఇవన్నీ మనకు ఎంతో ఆరోగ్యకరం. శీతాకాలంలో ఎక్కువగా లభించే సీతాఫలాల్ని కచ్చితంగా తినాలి. రోజువారీ ఆహారంలో వీటిని భాగం చేసుకోవాలి. అయితే సీతాఫలం అనగానే చాలా మంది రకరకాల అపోహలు ప్రచారం చేస్తున్నారు. వాటిని తింటే జలుబు చేస్తుందని కొందరు, షుగర్ వ్యాధి వస్తుందని మరికొందరు... షుగర్ ఉన్న వారు తింటే అనారోగ్య సమస్యలు వస్తాయని... ఇలా ఎన్నో రకాల అపోహలు. ఇలాంటివి వింటే అమ్మో... వద్దులే తినకపోతేనే మంచిది అని అనుకునే ప్రమాదం ఉంటుంది. నిజానిజాలు తెలియనంతవరకూ ఈ భ్రమలు పోవు. కానీ... తినకపోతే ఎన్నో పోషకాల్ని మనం మిస్సవుతాం కాబట్టి... అపోహల సంగతి తెలుసుకోవాల్సిందే.

దయాబెటిస్ ఉంటే తినకూడదా?

సీతాఫలం గ్లైసెమిక్ ఇండెక్స్ 54. అందువల్ల ఈ పండును షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా తినవచ్చు. ఎందుకంటే... ప్రపంచవ్యాప్తంగా ఉన్న నియమం ప్రకారం గ్లైసెమిక్ ఇండెక్స్ 55 లేదా అంతకంటే తక్కువ ఉండే పండ్లను డయాబెటిస్ ఉన్నవారు తినవచ్చు. అందువల్ల డాక్టర్లే ఈ పండ్లను తినమని సూచిస్తారు.

హార్ట్ పేషెంట్లు తినకూడదా?

సీతాఫలం తింటే... మన రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులోని సి విటమిన్, పొటాషియం, మాంగనీస్ వంటివి గుండెకు మేలు చేస్తాయి. అందువల్ల సీతాఫలం తింటే గుండెకు మంచిది. హార్ట్ పేషెంట్లు కూడా సీతాఫలాన్ని చక్కగా తినేయొచ్చు.

విరేచనాలు అవుతాయా?

నిజానికి సీతాఫలం జీర్ణవ్యవస్థను సరిచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. అలాగే విరేచనాల్ని తగ్గిస్తుంది. మరో గొప్ప విషయమేంటంటే... కడుపులో అల్సర్లు, ఏసీడీటీ వంటి వాటిని ఈ పండు తగ్గిస్తుంది. ఇందులోని విటమిన్ బి కాంప్లెక్స్, ముఖ్యంగా విటమిన్ బి6 అనేది మనకు ఎంతో మేలు చేస్తుంది. అధిక బరువు ఉన్నవారు కూడా సీతాఫలాన్ని సంతోషంగా తినవచ్చు.

పీసీఓడీ ఉన్న వారు తినకూడదా?

ఇదో పెద్ద భ్రమ. పీసీఓడీ అనేది పీరియడ్స్‌కి సంబంధించిన సమస్య. కానీ సీతాఫలంలో ఉండే ఐరన్ మహిళలకు మేలు చేస్తుంది. ఇది మహిళల్లో సంతాన సాఫల్యతను పెంచుతుంది. అలసట, నీరసాన్ని తగ్గిస్తుంది. గాయాలు, దురదల్ని తగ్గిస్తుంది. కాబట్టి పీసీఓడీ ఉన్న మహిళలు కూడా సీతాఫలాన్ని తినాలి.

వనితాగ్రణి అన్విత

11వ శతాబ్దంలోనే ఓరుగల్లు సామ్రాజ్యాన్ని పరిపాలించి ఎన్నో యుద్ధాలలో విజయాన్ని పొంది ఖ్యాతి గడించిన ప్రాంతమది. మహిళలు అబలలు కాదు సబలలని చాటి చెప్పిన రుద్రమదేవి ఏలిన గడ్డ అది. అలాంటి నేలపై పుట్టి పర్వతారోహణలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ తేజం పడమటి అన్విత గురించి మానవిలో తెలుసుకుందాం...



అన్విత 1997లో ఎర్రంపల్లి గ్రామం, భువనగిరి మండల్, యాదాద్రి జిల్లాలో పుట్టారు. తల్లి చంద్రకళ అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి మధుసూదన్ రెడ్డి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వారిది మామూలు మధ్యతరగతి కుటుంబం. అన్వితకు ఒక అక్కయ్య కూడా ఉంది. ఆమె ఒకటి నుంచి నాలుగవ తరగతి వరకు ఎర్రంపల్లి నుండి భువనగిరికి అప్ అండ్ డౌన్ చేస్తూ చదువుకున్నారు. పిల్లల చదువుకు కష్టంగా ఉందని భువననగిరికి వాళ్ళ కుటుంబం షిఫ్ట్ అయింది. 5 నుంచి 10వ తరగతి వరకు భువనగిరి హైస్కూల్లోనే చదువుకున్నారు.

అడ్వెంచర్ ఫీల్డ్‌లో

ఇంటర్ భువనగిరిలోని ప్రతిభ కాలేజ్‌లో పూర్తి చేశారు. పర్వతారోహణ చేయాలనే తపన తను ఇంటర్‌లోనే ఆవిర్భవించింది. ఒకరోజు న్యూస్ పేపర్‌లో రాక్ క్లైమింగ్ స్కూల్లో పర్వతారోహణ శిక్షణను నేర్పిస్తున్నారనే విషయం చదివారు. అది చూసిందే తడవుగా తండ్రిని అడిగి ఒప్పించి ఐదు రోజులు ఆ కోర్సులో చేరారు. అడ్వెంచర్ ఫీల్డ్‌లో ఉన్న వారికి ఇచ్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన టెంజింగ్ నార్గే అవార్డు గ్రహీత అయినా కోచ్ శేఖర్ బాబు బజినేపల్లి దగ్గర శిక్షణ తీసుకున్నారు. మన దేశంలో నార్త్ సైడ్‌లో రాక్ క్లైమింగ్ అకాడమీ ఇనిస్టిట్యూటల్లో ఏడు ఆర్మీలోని కల్నల్స్ అండర్‌లో నడుస్తున్నాయి. ఏడాదికి 150 మందికి మాత్రమే స్కాలర్షిప్‌లు ఇచ్చి ట్రైనింగ్ ఇచ్చేటువంటి గొప్ప ఇనిస్టిట్యూట్లు అవి. అలాంటి ఒక గొప్ప ఇనిస్టిట్యూట్లో అతి తక్కువ ఫీజు కట్టి 17 ఏండ్ల వయసులో వెస్ట్ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో ఉన్న హిమాలయన్ మౌంట్ మేరింగ్ ఇనిస్టిట్యూట్‌లో బేసిక్ కోర్స్ కోసం చేరారు.



75మందితో ప్రారంభమైన ప్రయాణం

75 మందితో మేనెలలో ప్రారంభమైన వీరి ప్రయాణం 28 రోజులు కొనసాగింది. మౌంటెన్స్ ఎక్కుతూ మధ్య మధ్యలో టెంట్ వేసుకొని ఉంటూ టెక్నికల్ ట్రైనింగ్, వెదర్ ట్రైనింగ్ తీసుకుంటూ... కోచ్ ఇచ్చే గ్రేడ్‌లు వీరికెంతో ఉత్సాహాన్ని ఇచ్చేవి. వారి నిత్యావసర వస్తువుల 20 కేజీల బరువును మోస్తూ 4500 మీటర్ల వరకు పైపైకి ఎక్కిన వారిలో చివరికి 35మంది మాత్రమే మిగిలారు. అందులో అన్విత ఒకరు. భువనగిరిలోని నవభారత డిగ్రీ కాలేజ్ ఆమె డిగ్రీని పూర్తి చేశారు. ఈ సమయంలో సెకండ్ లెవెల్ రాక్ లర్నింగ్ స్కూల్‌కి రోజూ వెళ్లడం వీలు కాలేదు. ఆ సమయంలోనే భువనగిరిలోనే ఉన్నటువంటి రాక్ లర్నింగ్ స్కూల్‌ని ట్రైనింగ్ అకాడమీ ఆఫ్ లెర్నింగ్ స్కూల్‌గా మార్చారు. అక్కడే ఆమె ప్రతి శని,ఆది వారాల్లో ట్రైనింగ్‌కి వెళ్లేవారు.

డిగ్రీ తర్వాత...

2019లో ఆంధ్ర మహిళాసభలో ఎంబీఏ జాయిన్ అయ్యారు. అక్కడే అన్విత తన అభిరుచి గురించి ఓయూ జాయిన్ డైరెక్టర్ జయలక్ష్మికి చెప్పారు. ఆమె సహకారంతోనే అన్విత సెకండ్ లెవెల్ వెళ్లారు. అదే సమయంలో అడ్వాన్స్ మౌంట్ మేరింగ్ ట్రైనింగ్ డార్జిలింగ్‌లో చేశారు. ఇక 2021 జనవరిలో తన సాహసయాత్ర ప్రారంభించారు. ముందుగా ఆఫ్రికాలోని ఎత్తైన పర్వతమైన కిలిమంజారో అధిరోహించి తన కల నెరవేర్చుకున్నారు. ఇక 2021 ఫిబ్రవరిన లడక్‌లో ఉన్న Khadey పర్వతాన్ని -30 డిగ్రీల టెంపరేచర్ ఉన్నప్పుడు అధిరోహించారు. అప్పుడు కూడా పది మంది కలిసి యాత్ర ప్రారంభిస్తే చివరికి ఐదుగురు మాత్రమే ఎక్కగలిగారు. అందులో మన అన్విత ఒకరు. అలా శీతాకాలంలో పర్వతారోహణ చేసిన ఫస్ట్ ఇండియన్ టీంగా రికార్డు సృష్టించారు.

చరిత్ర సృష్టించిన ఘనురాలు

2021 డిసెంబర్‌లో యూరప్ కాంటినెంట్‌లోని అతి పెద్ద మౌంట్ ఎబ్రెస్ పర్వతాన్ని -52 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న శీతాకాల సమయంలో అధిరోహించి 10మీ భారత జెండాను అక్కడ పాతి తన సత్తా చాటుకున్న మొట్టమొదటి భారతీయ వనిత అన్విత. అందుకుగాను ఆమెకు రష్యన్ గవర్నమెంట్ అప్రియేషన్ ఈవెంట్ చేసి ప్రోత్సహించారు. ఇక 2022 మే 16న ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కి తన మూడవ అంతర్జాతీయ శిఖరారోహణ రికార్డు సృష్టించారు. 2022 సెప్టెంబర్ 28న ప్రపంచంలోనే 8వ అత్యంత ఎత్తైన మౌంట్ మానెసులి శిఖరాన్ని -48 డిగ్రీల వాతావరణం ఉన్నప్పుడు మరొక భారతీయ పర్వతారోహకులు బల్జిత్ కౌర్‌తో కలిసి ఎక్కారు. అప్పటివరకు 8163 మీటర్లుగా పర్వతం ఎత్తును లెక్కించింది నేపాల్ గవర్నమెంట్. ఆ లెక్కను సైతం దాటి చరిత్ర సృష్టించిన ఘనురాలు అన్విత.

గొప్ప ఆశయంతో

2022 డిసెంబర్ 26న అంటార్కిటికా ఖండంలో ఉన్న మౌంట్ విన్సన్ పర్వతాన్ని అధిరోహించి రికార్డు సృష్టించారు. అతి చిన్న వయసులోనే ఇన్ని శిఖరాలను అధిరోహించిన అన్విత ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినందుకు తెలంగాణ గవర్నర్ బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు ఇచ్చి సత్కరించారు. 2023లో ఉమెన్స్ డే సందర్భంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సంస్థ వారు లక్ష రూపాయల నగదుతో సత్కరించారు. ఇవే కాకుండా ఇంకా ఎన్నెన్నో అవార్డులు అందుకున్నారు. తాను సాధించిన ఘనత ఇతర విద్యార్థులు సాధించాలనే గొప్ప ఆశయంతో ముందడుగు వేస్తున్నారు. 2022-2023 మధ్యలో 2500 విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచారు. ఇప్పటివరకు నాలుగు ఖండాలలోని ఎనిమిది పర్వతాలను అధిరోహించిన ఘనత అన్వితది. మిగిలిన మూడు ఖండాలలోని ఎత్తైన పర్వతాలను అధిరోహించి చరిత్ర సృష్టించాలనే తపన ఆమెది.

- వకుళ వాసు, 9989198334

ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేస్తాం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఎస్సీ వర్గీకరణ న్యాయపరమైన ప్రకియ. అది సుప్రీం కోర్టులో ఉంది. తర్వలోనే ఒక కమిటీ వేస్తాం. మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి త్వరలోనే ముగింపు పలుకుతాం. న్యాయం వైపు నిలబడుతానని హామీనిస్తున్నా. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉంది. నా హామీ నచ్చితే మొబైల్ లైట్ వేసి మద్దతు తెలపండి. నాకు ఆశీర్వాదం ఇవ్వండి. మందకృష్ణ నాయకత్వంలో జరుగుతున్న పోరాటంలో ఆయన వెనుకే నేనుంటా' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఎస్సీ ఉపకులాల విశ్వరూప సభను నిర్వహించారు. మందకృష్ణమాదిగను మోడీ ఆలింగనం చేసుకున్నారు. ఆయన భుజం తట్టి ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే ఇద్దరూ భావోద్వేగానికి లోనయ్యారు. మందకృష్ణ ఏడ్చేశారు. సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మోడీ మాట్లాడుతూ..తెలంగాణకొచ్చిన ప్రతిసారీ సొంత కుటుంబ సభ్యులను కలిసినంత సంతోషం కలుగుతున్నదన్నారు. గుర్రం జాషువా దళిత జాతి సమస్యను విశ్వనాథుడికి మొరపెట్టుకున్న వారణాసి నుంచి తాను రావడం సంతోషంగా ఉందన్నారు. మాదిగలకు అండగా ఉంటానని హామీనిచ్చారు. స్వాతంత్ర్యానంతరం ఆయా పార్టీలు ఎన్నో హామీలను ఇచ్చి మాటతప్పాయని విమర్శించారు. తమ ప్రభుత్వం మాత్రం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందన్నారు. అలాంటి రాష్ట్రం నేడు బీఆర్ఎస్ ప్రభుత్వ తీరు వల్ల సంకట స్థితిలో ఉందని చెప్పారు. దళిత సీఎం, మూడెకరాల హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని విమర్శించారు. దళిత బంధు పథకం వల్ల ఎమ్మెల్యేలకే లాభం జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం స్కీమ్‌లు స్కాంలుగా మారాయని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులనీ, ఆ పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ రెండు సార్లు లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తే ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వలేదనీ, పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆయన ఫొటో పెట్టలేదని విమర్శించారు. రాజ్యాంగాన్ని తిరగ రాయాలంటూ అంబేద్కర్‌ను కేసీఆర్ అగౌరవపరిచారన్నారు. రామ్‌నాథ్ కోవింద్, ద్రౌపదిముర్ములను రాష్ట్రపతులుగా చేస్తే కాంగ్రెస్ పార్టీ అగౌరవపరిచిందన్నారు. తమ ప్రభుత్వం సమాచార కమిషన్ చీఫ్‌గా దళితున్ని నియమిస్తే కాంగ్రెస్ వ్యతిరేకించిందన్నారు. బీహార్‌లో రామ్ విలాస్ పాశ్వాన్‌కు రాజ్యసభ సీటు ఇస్తే నితీశ్‌కుమార్ వ్యతిరేకించారనీ, మాజీ సీఎం మాంఝీని అగౌరవపర్చారని చెప్పారు. ఆ పార్టీల నేతలు దళితులకు ఇచ్చే గౌరవం ఇదేనన్నారు. ఢిల్లీలోని ఆప్, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు లిక్కర్ స్కామ్‌లో ఒకదానికొకటి సహకరించుకుంటున్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి ఆనవాళ్లు అనీ, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పేద ప్రజల బాధలు తెలిసిన వ్యక్తిగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాన్ని కరోనా కాలంలో తీసుకొచ్చామని తెలి పారు. వచ్చే ఐదేండ్ల పాటు పేదలకు ఉచితంగా రేషన్ ఇస్తామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేశామనీ, ఈ ఏడాదీ కొంటామని చెప్పారు. బాయిల్డ్ రైస్‌ను కూడా కొన్న విషయాన్ని ప్రస్తావించారు. బంగారు లక్ష్మణ్ తనకు స్ఫూర్తి అనీ, ఆయన తన రాజకీయ గురువు అని చెప్పారు. ఒకే జీవితం..ఒకే లక్ష్యం నినాదంతో ముందుకెళ్తున్న మంద కృష్ణ పోరాటంలో కలిసి నడుస్తానని చెప్పారు.

ఎస్సీ ఉపకులాల సభకు ప్రధాని రావడం సంతోషకరం : మంద కృష్ణ మాదిగ

ఎస్సీ ఉపకులాల సభకు ప్రధానమంత్రి మోడీ రావడం సంతోషకరమని ఎమ్ఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. పశువుల కన్నా హీనంగా, అంటరానివారిగా తమను సమాజం చూసిందని వాపోయారు. ఎస్సీ, ఎస్టీలకు మేలు చేస్తామని బీఆర్ఎస్, కాంగ్రెస్ మాటలకే పరిమితం అవుతున్నాయని విమర్శించారు. దళిత, గిరిజన సామాజిక తరగతి వారిని రాష్ట్రపతులుగా చేస్తే ఓర్వలేని పార్టీలన్నారు. ఆ రెండు పార్టీలకు భిన్నంగా మోడీ పెద్దన్న పాత్రలో దేశంలో సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ క్యాబినెట్‌లోని 18 మంత్రుల్లో మాదిగ సామాజిక తరగతికి చెందిన ఒక్క మంత్రి కూడా లేరని చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 11 మంది దళిత ఎంపీలను కేంద్ర మంత్రులుగా చేసిందని కొనియాడారు. దేశంలోనే బలమైన నేత అయిన మోడీ ప్రజల విశ్వాసాన్ని పొందారని చెప్పారు.

బెదిరింపులు, ఆటుపోట్లకు వెనక్కి తగ్గని వ్యక్తి మందకృష్ణ: కిషన్‌రెడ్డి

బెదిరింపులు, ఆటుపోట్లకు అస్సలు భయపడకుండా ఎమ్ఆర్‌పీఎస్ ఉద్యమాన్ని 30 ఏండ్ల నుంచి క్రమశిక్షణా పద్ధతిలో ముందుకు తీసుకెళ్తున్న గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. పేదకుటుంబం నుంచి వచ్చి ప్రపంచ నేతగా ఎదిగిన ప్రధాని మోడీ ఈ సభకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు మురుగన్, నారాయణస్వామి, ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్ఆర్‌పీఎస్ నేతలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను ఆశీర్వదించండి..

(మొదటిపేజీ తరువాయి)

ఫలితాలు, ఇతర కారణాలతో కాంగ్రెస్ పుంజుకుందన్నారు. కేసీఆర్ వైఖరి మారడానికి ఇదో కారణమన్నారు. బీజేపీ ప్రత్యర్థిగా ఉంటే కమ్యూనిస్టుల అవసరం ఉండేదనీ, ఆ పరిస్థితి ఇప్పుడు లేదనీ, ఇంకోవైపు బీజేపీకి భయపడే కమ్యూనిస్టులను కేసీఆర్ దూరం పెట్టారని అన్నారు.

కుట్రపూరితంగా వ్యవహరించిన కాంగ్రెస్

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ ఠాక్రే తనకు స్వయంగా ఫోన్ చేసి ఈ ఎన్నికల్లో కలిసి పనిచేద్దామన్నారని తమ్మినేని గుర్తు చేశారు. ఆ తర్వాత కుట్ర పూరితంగా ఆ పార్టీ వ్యవహరించిందని విమర్శించారు. ఖమ్మంలో సీపీఐ(ఎం) ఉనికినే ప్రశ్నార్థకం చేయాలనుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు బలమున్న ఖమ్మం, నల్లగొండలో సీట్లు ఇవ్వకుండా కాంగ్రెస్‌కు సహకరించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. భద్రాచలం, మధిర సిట్టింగ్ సీట్ల పేరుతో ఇవ్వలేదని చెప్పారు. భద్రాచలంలో పదిసార్లు ఎన్నికలైతే ఎనిమిదిసార్లు సీపీఐ(ఎం) గెలిచిందని గుర్తు చేశారు. ముందు పాలేరు ఇస్తామనీ, తర్వాత బలమైన నాయకుడు వచ్చాడు కాబట్టి ఇవ్వలేమన్నారని అన్నారు. అయినా కలిసి పనిచేయడం కోసం పాలేరునూ వదులుకున్నామని చెప్పారు. ఆ తర్వాత వైరా, మిర్యాలగూడ స్థానాలు ఇస్తామన్నారని వివరించారు. తీరా వైరా ఇవ్వలేమనీ, మిర్యాలగూడ ఒక్కటే ఇస్తామన్నారనీ, ఒక్క సీటుకే సీపీఐ కూడా అంగీకరించిందని అన్నారు. తాము బలంగా ఉన్న ఖమ్మంలో ఒక్క సీటూ ఇవ్వకుండా కాంగ్రెస్‌కు తమ ఓట్లు ఎలా వేయాలని ప్రశ్నించారు. ఇంకోవైపు కమ్యూనిస్టులతో పొత్తుంటే కాంగ్రెస్‌కు నష్టమంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. గెలిచాక చెరో ఎమ్మెల్సీ ఇస్తామనీ, సోనియాగాంధీతో మాట్లాడి అవసరమైతే మంత్రి పదవులిస్తామన్నారని చెప్పారు. 1996లో ప్రధాని పదవినే తృణప్రాయంగా వదిలేసిన వారమనీ, తమ ప్రాధాన్యత పదవులు కాదనీ, ప్రజలని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ వైఖరి వల్లే పొత్తులు విఫలమయ్యాయని విమర్శించారు. అనివార్య పరిస్థితుల్లోనే 19 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తున్నామని వివరించారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాల నీ, అసెంబ్లీలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ప్రజల గొంతును వినిపించాలంటే కమ్యూని స్టులకు చట్టసభల్లో ప్రాతినిధ్యముండాలని చెప్పారు. వామ పక్ష ఐక్యతలో భాగంగా కాంగ్రెస్‌తో పొత్తున్నా కొత్తగూడెంలో సీపీఐకి తాము మద్దతు ఇస్తున్నామని వివరించారు. ఇతర వామపక్షాలకు, బీఎస్పీ, పోరాడే శక్తులు, లౌకిక వాదులకు మద్దతిస్తామని అన్నారు. విలేకర్లు అడిగిన పలు ప్రశ్నలకు తమ్మినేని సమాధానమిచ్చారు.బీఆర్ఎస్‌కు మేలు చేయడం కోసమే తాము ఒంటరిగా పోటీ చేస్తున్నామన్న అభిప్రాయం తప్పు అని అన్నారు. బీఆర్ఎస్‌కు మేలు చేయడం కోసం పొత్తు కుదరకుండా కొందరు కాంగ్రెస్ నాయకులు చేసి ఉండొచ్చు కదా?అని ప్రశ్నించారు. 2004లో కాంగ్రెస్‌తో పొత్తున్నా ఖమ్మం స్థానంలో అది సాధ్యం కాలేదని అన్నారు. అయితే కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం) పోటీ చేస్తే తాను గెలిచానని చెప్పారు. రేపు పాలేరులోనూ ఇదే జరగబోతుందన్నారు.

ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్

(మొదటిపేజీ తరువాయి)

సభల్లో రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులకు కేసీఆర్ తీరని అన్యాయం చేశారు అని ఆరోపించారు. సింగరేణి సీఎండీగా ఒక్క వ్యక్తినే కొనసాగిస్తూ సింగరేణి నిధులను మొత్తం దోచుకుంటున్నారని విమర్శించారు. బొగ్గు ఉత్పత్తి చేసి దేశానికి కరెంటు వెలుగులు పంచుతున్న కార్మికులను దోచుకోవడం, వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం కేసీఆర్‌కే సాధ్యమైందని అన్నారు. కారుణ్య నియామకాల పేరిట వేల కోట్లు దోచుకున్నారని ఆయన విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, బొందలగడ్డలను చేసే ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లను బంద్ చేసేలా తాను కుర్చీ వేసుకొని కూర్చుంటా అని చెప్పిన సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని మండిపడ్డారు. కేసీఆర్ మందేసి ఫామ్ హౌస్‌లో పడుకుంటున్నారనీ, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశాడని అన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ఎమ్మెల్యే చందర్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి కప్పం కడుతున్నాడని, కాబట్టే మళ్లీ ఎమ్మెల్యే టికెట్టు కేటాయించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్న సీపీఐ నాయకులతో కలసి ఈ ప్రాంతంలో ముందుకు వెళ్తామని ఆయన వ్యాఖ్యానించారు.

ఓడిపోతామన్న భయంతో ఎన్నికల వాయిదా..

సింగరేణి కార్మికుల హక్కులను కాలరాసేలా సీఎం కేసీఆర్ కుట్ర చేస్తూ, ఓటమి భయంతో సింగరేణి ఎన్నికలను వాయిదా వేయించారని రేవంత్ అన్నారు. కోర్టు చెప్పినా ఎన్నికలను నిర్వహించలేమని అధికారులతో కోర్టుకు విన్నవింపజేశారని ఆరోపించారు. మొగోడివైతే సింగరేణి కార్మికుల ఎన్నికలను ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే బొందల గడ్డలుగా మారిన ఈ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ మైన్‌లను ఓపెన్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభలో రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మంథని అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి మాజీ ఎంపీ వివేక్, పెద్దపల్లి, రామగుండం,మంథని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటా : బెల్లంపల్లిలో రేవంత్

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినట్లే అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయిందని విమర్శించారు. బెల్లంపల్లిలో జరిగిన సభలో రేవంత్ మాట్లాడుతూ బెల్లంపల్లి, చెన్నూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి డా.వినోద్, దా వివేక్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో గాంధీ కుటుంబంలా తెలంగాణలో వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య దుర్మార్గాల గురించి రాష్ట్రమే కాదు దేశమంతా తెలుసని వ్యాఖ్యానించారు. అలాంటి వ్యక్తిని గెలిపించాలని కేసీఆర్ చెప్పడం సిగ్గుచేటన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని అన్నారు.

'మోడీ దేశ ద్రోహి..అసమర్థ నాయకుడు'

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'మోదీ దేశ ద్రోహి. అసమర్థ నాయకుడు' అంటూ ఓయూ విద్యార్థిని, వనపర్తి జిల్లాకు చెందిన కవిత ఎమ్ఆర్‌పీఎస్ సభలో తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. కరెంట్ పోల్ ఎక్కి పెద్దగా నినాదాలు చేయడంతో కాసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆమెను దిగాలని ప్రధాని మోడీ స్వయంగా సూచిస్తూనే మరోవైపు తన ప్రసంగాన్ని కొనసాగించారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఆమెను బలవంతంగా కిందకు దింపేశారు. అయినా, ఆమె తన నిరసనను ఆపలేదు. మీడియా అంతా ఆమె చుట్టూ పోగవ్వడంతో పోలీసులు కూడా ఆమెను ఏమీ అనలేకపోయారు. 'మోడీ పాలన వచ్చాక దేశంలో కులమతాల పేరిట విద్వేషాలు పెరిగిపోయాయి. దేశంలో రోజుకో చోట యువతులపైనా, చిన్నారులపైనా అత్యాచారాలు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా మర్డర్లు, మానభంగాలు జరుగుతున్నాయి. బాధితులకు న్యాయం కూడా జరగట్లేదు. ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు. ధర్మం కరెక్టుగా ఉండి ప్రభుత్వం సరిగా పనిచేస్తే ఇలా జరుగుతుందా? సహజీవన చట్టం చేయడమేంటి? మన దేశం ఎటుపోతున్నది? ముస్లింలు, క్రైస్తవులు చనిపోతున్నారు. మనుషులమంతా ఒక్కటే ఈ చీలికలేంటి? ఒకే మతాన్ని ఎందుకు ప్రోత్సహిస్తున్నారు? ఓ వైపు దేశంలో ధరలు పెరిగిపోతున్నాయి. మరో వైపు యువతకు ఉద్యోగాలు లేవు. ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. బతికేదెట్లా? దేశం ఇలా ఉంటే మోడీ సమర్థ నాయకుడు ఎలా అవుతాడు? ఆయన అసమర్థ నాయకుడు. దేశద్రోహి ప్రధాన మంత్రి' అంటూ తన నిరసన గళాన్ని వినిపించింది. దళితుల్ని రాజకీయంగా వాడుకోవడానికే ఈ సభ పెట్టారని ఆరోపించింది. ఆమెను మీడియాతో మాట్లాడనీయకుండా ఎమ్ఆర్‌పీఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ ఆందోళన జరుగుతుండగానే ఓ న్యాయవాది ముందుకొచ్చి 'మోడీ ప్రసంగం అంతా నిరుత్సాహంగా ఉంది. ఎస్సీ వర్గీకరణపై ప్రకటన చేస్తారంటే ఇక్కడికొచ్చాం. ఆయనేమో వర్గీకరణపై కమిటీ వేస్తామని దాటేశారు. గత ప్రభుత్వాలు ఎన్నో కమిషన్లు వేసి మోసం చేశాయి. ఇదీ అలాంటిదే. ఇది ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ వేసిన ఎత్తుగడ' అంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి

- దీపావళి తర్వాత అసెంబ్లీ భేటీ

డెహ్రాడూన్ : ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) బిల్లుపై చర్చించి ఆమోదించేందుకు దీపావళి తర్వాత శాసనసభ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. పూర్వీకుల ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులు కల్పించడం పైన, లింగ సమానత్వం పైన ఈ బిల్లు ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిసింది. అయితే యువతులకు వివాహం చేసుకునే కనీస వయసును 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచాలన్న ప్రతిపాదనను ఈ బిల్లులో చేర్చలేదు. యువతుల కనీస వివాహ వయసును 18 సంవత్సరాలుగానే కొనసాగించాలని ప్రభుత్వం నియమించిన కమిటీ సూచించింది. వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత వంటి అంశాల్లో అన్ని మతాల వారికీ ఒకే చట్టం వర్తించేలా చేయడమే ఈ బిల్లు ఉద్దేశమని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వివాహ రిజిస్ట్రేషన్, విడాకులు, ఆస్తి హక్కులు, అంతర్రాష్ట్ర ఆస్తి హక్కులు, భరణం, పిల్లల బాగోగులు వంటి వ్యక్తిగత చట్టాలు అందరికీ ఒకేలా ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు. అయితే ప్రతిపాదిత బిల్లు వివాహాలకు సంబంధించిన మత సంప్రదాయాల జోలికి పోలేదు. అలాగే ఇతర ఆచారాలను కూడా అందులో ప్రస్తావించలేదు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజన్ ప్రసాద్ దేశాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీ త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్ ఆమోదించే బిల్లును యూసీసీ రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం ఓ నమూనాగా ఉపయోగించుకో వచ్చునని అంటున్నారు. కమిటీ తన నివేదికను సమర్పించిన వెంటనే యూసీసీని అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ గతంలోనే చెప్పారు. దంపతులకు ఉండాల్సిన పిల్లల విషయంలో అన్ని మతాలకూ ఒకే నిబంధన ఉండాలని పలు సూచనలు వచ్చినప్పటికీ దీనిపై కమిటీ ఎలాంటి సిఫార్సు చేయలేదు. యూసీసీ అమలుపై బీజేపీ పాలిత రాష్ట్రాలైన మధ్య ప్రదేశ్, గుజరాత్ కూడా కమిటీలను ఏర్పాటు చేశాయి. జాతీయ స్థాయిలో లా కమిషన్ ఇప్పటికే దీనిపై సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించింది.

కరెంటా? కాంగ్రెస్సా ? తేల్చుకోండి..

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ చిత్తు కాగితంతో సమానమని కొట్టిపారేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రైతులు ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో చెరువులను బాగు చేసుకున్నాం.. రైతు బంధు అమలు చేసుకున్నాం.. 24 గంటలపాటు కరెంటును సరఫరా చేయగలుగుతున్నామని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదేండ్ల క్రితం నాటి సమస్యలు మళ్లీ వస్తాయని హెచ్చరించారు. పీసీసీ చీఫ్ రేవంత్ రైతులను బిచ్చగాళ్లతో పోల్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న సన్నకారు రైతులకు కేవలం మూడు గంటల కరెంటు చాలంటూ ఆయన మాట్లాడుతున్నారనీ, అసలు వ్యవసాయా నికి ఎన్ని హెచ్‌పీ సామర్థ్యంగల మోటార్లను వాడాలో తెలుసా..? అంటూ రేవంత్‌ను ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఏనాడైనా మూడు నాలుగంటలకు మించి విద్యుత్ సరఫరా అయిందా..? అని ప్రశ్నించారు. కరెంటు కోసం అర్ధరాత్రిలోనూ రైతులు జాగారాలు చేసిన రోజులున్నాయని తెలిపారు. అప్పట్లో రైతన్నలకు క్రాప్ హాలిడేలు, పరిశ్రమలకు పవర్ హాలిడేలు ఇచ్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితులన్నింటినీ అధిగమించి తమ ప్రభుత్వం రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిందని అన్నారు. ప్రతీ నీటి బొట్టునూ ఒడిసిపట్టి.. కాలంతో పోటీ పడి సాగునీటి ప్రాజెక్టులను నిర్మించామని చెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం తమ ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేల కోట్లను ఖర్చు చేస్తోందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.. కేంద్రంలోని బీజేపీ... మోటార్లకు మీటర్లు పెట్టాలంటూ మెడపై కత్తిపెట్టినా తమ ప్రభుత్వం తలొగ్గలేదని కేటీఆర్ తెలిపారు. ఆ రకంగా రూ.30 వేల కోట్లను వదులుకున్నాం తప్పితే రైతులకు అన్యాయం చేయలేదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు బంధు పథకాన్ని చివరికి ప్రధాని మోడీ సైతం కాపీ కొట్టారని చెప్పారు.

ఎవరికో... ఈ ప్రజల ఓట్లు?

ప్రజల ఆందోళనతో కార్పోరేషన్‌లో విలీన ప్రతిపాదన వెనక్కి

పూర్తిస్థాయి పాలకవర్గం ఉండి ఎప్పటికప్పుడూ ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి చేస్తేనే అభివృద్ధి పనులు జరగడం లేదు.. అలాంటిది నాలుగేండ్లుగా సర్పంచులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం లేకుంటే ఆ గ్రామాల అభివృద్ధి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. కార్యదర్శుల పాలనలోనే ఐదేండ్లుగా గ్రామాలు నడుస్తున్నాయి. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ప్రభుత్వం కూడా పాలకవర్గాల ఏర్పాటుకు కృషి చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ప్రజలు ఎవరికి ఓటేస్తారోనని అన్ని రాజకీయ పార్టీలు ఆందోళనగా ఉన్నాయి.



నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంకు

మొగల్‌పహాడ్ గ్రామంలో మురికి కాలువలో నుంచి వేసిన తాగునీటి పైపులైన్

ఐదేండ్లుగా సర్పంచులు లేని గ్రామాలు • కార్యదర్శుల పాలనలోనే కాలం వెల్లదీత

గెజిట్ రాలేదని ఎన్నికలు నిర్వహించని వైనం అభివృద్ధికి ఆమడదూరంలో అవస్థలు

నవతెలంగాణ - రామగుండం, కోల్‌సిటీ

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ పరిధిలోని కుందన పల్లి, లింగాపూర్ పంచాయతీలను ప్రభుత్వం 2019లో రామగుండం కార్పోరేషన్‌లో విలీనం చేసింది. దానిని వ్యతిరేకిస్తూ.. పంచాయతీ గానే కొనసాగుతామని ఆ గ్రామాల ప్రజలు ఆందోళన చేశారు. దాంతో కార్పోరేషన్ నుంచి ఆ గ్రామాలను తొలగించారు. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలను నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చెపట్టలేదు. పంచాయతీలుగా కొనసాగించడానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వ గెజిట్ రాలేదనే కారణాలతో అధికారులు పట్టించు కోలేదు. దీంతో ఐదేండ్లుగా ప్రత్యేక అధికారుల పర్య వేక్షణలోనే పాలన సాగుతోంది. ఆ అధికారులు అందు బాటులో లేకపోవడం, స్థానిక సమస్యలపై వారికి అవగాహన లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.



కుందనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

శిథిలమైన రోడ్లు..

కుందనపల్లి నుంచి రామగుండం వైపు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమైంది. కుందనపల్లి నుంచి మెయిన్ రోడ్డుకు వెళ్లే మరోదారి ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వైపు కూడా అధ్వానంగా మారింది. దీంతో ఎటు వైపు వెళ్లాలన్నా గ్రామస్తులకు కష్టాలు తప్పడం లేదు. లింగాపూర్‌లో సైతం మౌలిక వసతులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

భూగర్భ జలాల కలుషితం..

ఇండియన్ ఆయిల్ కర్పొ రేషన్‌ను ఆనుకొని ఉన్న మొగల్ పహాడ్ గ్రామంలోని 10, 11వ వార్డుల్లోని భూగర్భజలాలు కలుషి తమయ్యాయి. దీంతో తాగునీటితో పాటు ఇతర అవసరాలకూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుందనపల్లికి వచ్చి నీటిని తీసుకెళ్లాల్సి వస్తోంది. ప్రజల సౌకర్యార్థం ఐవోసీఎల్ నిర్వాహకులు వాటర్ ట్యాంకు నిర్మించినా దానికి మిషన్ భగీరథ నుంచి నీరు అందడం లేదు. దీంతో ఆ ట్యాంకు సైతం నిరుపయోగంగా మారింది.

చిమ్మ చీకట్లు, పారిశుధ్య లోపం

పాలకవర్గం లేని కారణంగా కుందనపల్లి, లింగాపూర్ గ్రామాల్లో వీధి లైట్ల నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో రాత్రుళ్లు గ్రామాల్లో అంధకారం అలుముకుంటోంది. పారిశుధ్య నిర్వహణనను కూడా పట్టించుకోక పోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. గ్రామానికి సర్పంచ్ ఇతర పాలకవర్గం ఉంటే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉండేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ సెక్రెటరీకి పలుమార్లు ఫోన్ చేసినా ఆయన అందుబాటులోకి రావడం లేదు.

సమస్యలు వినేవారు లేరు..



పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఐదేండ్లుగా ప్రత్యేక పాలన కొనసాగుతోంది. దీంతో గ్రామంలో సమస్యలు పరిష్కారం కావడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి తగిన పరిష్కారం చూపించాలి.

- గెల్లు నరేష్, కుందనపల్లి.

అధికారులు పట్టించుకోవడం లేదు



ప్రత్యేక అధికారులు అందుబాటులో లేకపోవడం.. వారి ఉద్యోగ రీత్యా బిజీగా ఉండటం కారణంగా సమస్యలు పరిష్కారం కావడం లేదు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలి.

- అడ్డిచెర్ల కిరణ్, లింగాపూర్ గ్రామం

లేబర్ కోడ్స్ రద్దే ప్రధాన ధ్యేయం

శాండ్విక్ పరిశ్రమ వద్ద సభలో సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లికార్జున్

రూ.రెండు లక్షల విరాళం అందజేసిన కార్మికులు



సీపీఐ(ఎం) అభ్యర్థి జె.మల్లికార్జున్‌కు విరాళం అందజేస్తున్న శాండ్విక్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు, కార్మికులు

నవ తెలంగాణ - పటాన్ చెరు

కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని పటాన్‌చెరు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమ వద్ద జరిగిన సభలో మల్లికార్జున్ కార్మికులనుద్దేశించి మాట్లాడారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలనే ప్రధాన సంకల్పంతో సీఐటీయూ పోరాటం చేస్తోందన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపే విధంగా ఏ ఒక్కరూ చొరవ చూపటం లేదని, అదే ఈ పారిశ్రామిక ప్రాంతం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిని చట్టసభకు పంపిస్తే కార్మికవర్గం ప్రధాన సమస్యలపై చట్టసభలో గొంతెత్తుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శాండ్విక్ ఎంప్లాయీస్ యూనియన్ తరపున సీపీఐ(ఎం) అభ్యర్థి జె.మల్లికార్జున్‌కు రూ.2 లక్షలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, రాజయ్య, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అవ్వా...బాగున్నవా...



తిప్పర్తిలో ఇంటింటికీ.. సీపీఐ(ఎం)

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతులు, వృద్ధులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకొని సాగు, తాగునీరు కోసం సీపీఐ(ఎం) అనేక ఉద్యమాలు చేసిందని చెప్పారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు.



రాష్ట్రంలో ఎం-3 ఈవీఎంల వినియోగం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు... ఓటు వేసేందుకు ఉపయోగించే మెషిన్లు. ఎన్నికలంటే బ్యాలెట్ పేపర్లు, వాటిని దాచిఉంచే బాక్స్‌లు, స్వస్తిక్ గుర్తు. ఇప్పుడీ పరిస్థితి మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ముందుకొచ్చిన నేపథ్యంలో ఈసీఐఎల్ సంస్థ ఈవీఎంలను తయారుచేసింది. గత ఎన్నికల్లో రూ.80 వేలతో తయారు చేసిన ఎం-2 ఈవీఎంలను వాడగా, తాజా ఎన్నికల్లో కేవలం రూ.20 వేలతో ఉత్పత్తి చేసిన ఎం-3 ఈవీఎంలను వినియోగిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరింత వృద్ధి చేశారు. ఒక్కో ఈవీఎం 15 ఏండ్లపాటు పనిచేస్తుంది. ఓట్లు వేశాక 45 రోజులపాటు చెక్‌చెదరకుంటా ఉంటాయి. ఒక్కసారి వినియోగించాక రీసెట్ నొక్కితే మళ్లీ వాడుకోవచ్చు. ఒక్కో ఈవీఎంలో 2000 ఓట్లు నమోదవుతాయి. ఈవీఎంలతోపాటు రాష్ట్రంలో వీవీప్యాట్లను సైతం ఉపయోస్తున్న సంగతి తెలిసిందే. బెంగళూరు నుంచి వీటిని తెప్పించారు. ఒక్కో ఈవీఎంలో 16 మంది నుంచి 64 మంది అభ్యర్థుల పేర్లు నమోదుచేసే అవకాశముంది. రాష్ట్రంలో 52,574 ఈవీఎంలు, 44 వేల వీవీప్యాట్లను వినియోగిస్తున్నారు. వీటికి తోడు 30 శాతం అదనంగా రిజర్వులో పెట్టారు.

పంచ్ తంత్రం!

ఏమిరా శీనుగా ఏంబీక్తి వనేటోడు
స్వీటుగా దరిచేరి సేమ మడుగు
ఎల్లిగాడనితిట్టు ఎమ్మెల్యే ఎదురొచ్చి
క్షేమమ్ము లరయును ప్రేమ మీర
పంచాయితీ చేసి పట్టుబట్టినవాడు
పావురం ఒలికించిపలుకుపలుకు
ఇకనుండి మనదంతఏకసూత్రంబంటు
చిలుక పల్కులు కొన్నిచిలుకరించు

పాత పగలన్ని ఇక నుండి పారవేతు
ననసుదువ్వుచు ఒడుపుగా నిన్నుజేరి
బుదుర కిత్తురు తీరైన కథలు చెప్పి
ఓటరా! ఇదే తెలివి నుండేటి రోజు

- ఏనుగు నరసింహారెడ్డి

పీడిత ప్రజల గొంతుక ధర్మభిక్షం

బహుముఖ ప్రజ్ఞాశాలి • భారత ప్రభుత్వం నుంచి తామ్రపత్రం ప్రదానం

విద్యార్థి నాయకుడు.. హాకీ టీం కెప్టెన్.. ఆర్య సమాజ్ సారథి..ఆంధ్ర మహాసభ ఆర్గనైజర్.. కార్మిక సంఘాల నాయకుడు.. తెలంగాణ సాయుధ పోరాట యోధులు.. కమ్యూనిస్టు, జర్నలిస్టు, ఎమ్మెల్యే, ఎంపీగా.. ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి బొమ్మగాని ధర్మభిక్షం. చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుకగా నిలిచారు. అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందిన మహానాయకుడు.

ప్రజా జీవితమే పరమావధిగా గడిపిన ఆదర్శ నేత

ఆణిముత్యాలు..



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ధర్మభిక్షం అసలు పేరు బొమ్మగాని భిక్షం. 1922 ఫిబ్రవరి 15న మునుగోడు మండలం ఊకోండి గ్రామంలో గీతకార్మిక కుటుంబంలో బొమ్మగాని ముత్తిలింగం-గోపమ్మ దంపతులకు జన్మించారు. తల్లిదండ్రులు సూర్యాపేటలో స్థిరపడటంతో అక్కడే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్, అలీగ్రా యూనివర్సిటీ కోర్స్ పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. పాఠశాల దశలోనే తోటి విద్యార్థులను చైతన్యపరచి నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనమైంది. భిక్షం నల్లగొండ జిల్లాలో తొలి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారు. సూర్యాపేటలో ఆర్యసమాజంతో పాటు 1940లోనే తొలి విద్యార్థి హాస్టల్‌ను నిర్వహించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. హాస్టల్లో పేద విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పించేవారు. ఈ హాస్టల్ ప్రథమ వార్షికోత్సవ సభకు హాజరైన హైదరాబాద్ కోత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఆయనను ధర్మభిక్షంగా సంబోధించారు. ఒక చేతితో దానమడుగుతూ రెండో చేత్తో ధర్మం చేస్తున్న వ్యక్తి కేవలం భిక్షం కాదు ధర్మభిక్షం అని పేర్కొనడంతో ఆనాటి నుంచి ఆయన పేరు ధర్మభిక్షంగా స్థిరపడిపోయింది.

రాజకీయ జీవితం

1942లో సీపీఐలో చేరారు. 1951 నుంచి 1973 వరకు నల్లగొండ జిల్లా కార్యదర్శిగా, 1972లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నెరవేర్చారు. పార్టీలో పని చేస్తూనే మీజాన్, రయ్యత్, గోల్కొండ పత్రికల్లో విలేఖరిగా పనిచేశారు. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసి బ్రహ్మచారిగా ఉన్నారు. నిజాం నవాబు ఆగడాలను ఎదుర్కొనేందుకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రాచకొండ గుట్టలను స్థావరాలుగా చేసుకొని సాయిధ దళాలు నడిపారు. ఐదేండ్లపాటు జైలు జీవితం గడిపారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా పనిచేసిన ధర్మభిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుక వినిపించారు. 1952లో సూర్యాపేట నుంచి, 1957లో నకిరేకల్ నుంచి పీడీఎఫ్ తరపున, 1962లో నల్లగొండ నుంచి కమ్యూనిస్టు పార్టీ తరపున శాసనసభలో ప్రాతినిథ్యం వహించారు. 1991లో సీపీఐ అభ్యర్థిగా నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1996లో లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ నుంచి 480 మంది ఫ్లోరైడ్ బాధితులు బరిలో ఉన్నప్పటికీ 76 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అప్పటి భారత ప్రభుత్వం నుంచి తామ్రపత్రం అందుకున్నారు.

గీత కార్మికుల హక్కుల కోసం పోరాటం

సూర్యాపేటతోపాటు నల్లగొండ జిల్లాను కేంద్ర బిందువుగా మార్చడంలో ధర్మభిక్షం సాగించిన కృషి స్ఫూర్తి దాయకం. దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసేవాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి గీతకార్మికుల హక్కుల కోసం పోరాడారు. ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోయిన కార్మికులకు ఆయన కృషి ఫలితంగానే ఎక్స్‌గ్రేషియా అమలులోకి వచ్చింది. ప్రజాఉద్యమ క్షేత్రంలో, చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి, వారి తరపున కలబడిన ధర్మభిక్షం 2011 మార్చి 26న తుదిశ్వాస విడిచారు.



కార్మికవర్గ పోరాటాల మార్గదర్శి సీపీఐ(ఎం)

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలి

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

ఇ.పట్నంలో ఎన్నికల ప్రచార రథాలు ప్రారంభం

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రతినిధి, యాచారం

కార్మికవర్గ పోరాటాల మార్గదర్శి సీపీఐ(ఎం).. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు బలహీనపడటం, చట్టసభల్లో లేకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదన్నారు. ఇ.పట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలో మతోన్మాద, నియంతృత్వ పాలన కొనసాగుతోందన్నారు. మతాలు, కులాల మధ్య అల్లర్లు సృష్టించే బీజేపీని చిత్తుగా ఓడించాలని ఓటర్లను కోరారు.

సీపీఐ(ఎం) ప్రజాసంఘాల్లోకి బీఆర్ఎస్ వార్డు సభ్యుడు

యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యులు కంబాలపల్లి కృష్ణతోపాటు పలువురు సీపీఐ(ఎం) ప్రజాసంఘాల్లోకి చేరారు. వీరికి పార్టీ మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో డబ్బు, మద్యానికి, ఇతర ప్రలోభాలకు గురికాకుండా ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు నాయకులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కావలి జగన్, కొత్తపల్లి పార్టీ బాధ్యులు విప్లవకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియపై దృష్టి

- ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ల పంపిణీకి చర్యలు
- బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ తయారీ
- వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దే

ఓటు హక్కుకు అవకాశం

నవతెలంగాణ- సిటీబ్యూరో

నామినేషన్ల పర్వం పూర్తి కావడంతో హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ అధికారులు పోలింగ్‌పై దృష్టి సారించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు అన్ని ఏర్పాట్లూ వేగవంతంగా చేస్తున్నారు. అధికారులతో శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

ఇప్పటికే హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు అయా రాష్ట్రాల సీనియర్ ఐఏఎస్‌లు 8 మందిని జనరల్ అబ్జర్వర్లుగా కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించింది. వారు హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇదిలావుడగా పోలింగ్ సిబ్బంది కోసం వాహనాలను సెక్టోరల్ వారీగా సమకూర్చనున్నారు. పోలింగ్‌లో విధులు నిర్వహించే వారు ఎక్కడి నుంచి వస్తున్నారో తెలుసుకొని ఇబ్బంది లేకుండా ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాటు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల ఆర్.ఓ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు రూట్ మ్యాప్, కమ్యూనికేషన్ ప్లాన్, పోస్టల్ బ్యాలెట్, వాహనాలు, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యానికి సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఆదేశాలిచ్చారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నారు.



అధికారులతో సమావేశంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు

ఓటరు స్లిప్ ఐడీ కాదు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 12 ఐడీ కార్డుల్లో ఏదో ఒకటి పోలింగ్ బూత్‌కు తీసుకుని వెళ్లాల్సి ఉంటుంది. (ఓటరు గుర్తింపు నిర్ధారణకు ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి). ఈ మేరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ల పంపిణీకి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ జిల్లాలో ఓట్ల నమోదు శాతం పెంచేందుకు సెలబ్రిటీల ద్వారా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఓటింగ్‌పై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. అంధులకు ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిలో బ్యాలెట్‌ను తయారు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. 80 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, వికలాంగులు ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. హోమ్ ఓటింగ్ సెక్టోరల్ వారీగా ఎంత మంది ఉన్నారో సమాచారాన్ని సిద్ధం చేస్తున్నారు.

భారీ బందోబస్తు

ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల పర్వం పూర్తి కావడంతో పోలింగ్ ప్రక్రియపై దృష్టి సారించారు. ఇప్పటికే నియోజకవర్గానికి మూడు బృందాలు 24 గంటలపాటు నిఘా ఉండేవిధంగా 105 బృందాలను ఏర్పాటు చేశారు. టీమ్‌లో సగం మంది కేంద్ర బలగాలు ఉండనున్నాయి. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించిన వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా మద్యం షాపులు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.